


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX


అంగన్ వాడీలతో మంత్రి గుమ్మడి సంధ్యారాణి భేటీ




ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 71 | బుధవారం 11 - 03 -2026 | పేజీలు : 12 | వెల-3




## అది ఫేక్ ప్రచారం... వాటిని నమ్మొద్దు

దేవాలయాల విధ్వంసంపై వైసీపీ ఫేక్ ప్రచారం చేస్తోందన్న మంత్రి లోకేశ్

కసాపురం ఆలయ పునర్నిర్మాణ వీడియోలతో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఫైర్


ఆగమ సలహాదారుల ప్రకారమే పాత ఆలయాన్ని తొలగించామని వెల్లడి

వైసీపీ పేటియం బ్యాచ్ మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరిక

2లో

## వంటగ్యాస్ ఆందోళన...

### ప్రధాని మోదీ కీలక సమీక్ష







10 శాతం మేర ఉత్పత్తి పెంచాలని ఇంధన ఉత్పత్తి కంపెనీలకు ఆదేశాలు

భారత రిఫైనరీలు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయన్న కేంద్రం

దేశానికి 70 శాతం ఉత్పత్తులు ఇతర మార్గాల్లో వస్తున్నాయన్న కేంద్రం

2లో

## ఎపిలో పెరుగుతున్న ఎండల తీవ్రత



ముందస్తు చర్యలపై ప్రభుత్వం అప్రమత్తం

అధికారులతో సమీక్షించిన హోంమంత్రి అనిత

2లో

## తెలుగు వైభవం ఉట్టిపడేలా అమరావతి



2లో

క్రీడలు, పర్యాటకానికి పెద్దపీట వేసేలా ప్రణాళికలు

వివిధ సంస్థలకు భూ కేటాయింపులు

సీఆర్‌డీఏ అథారిటీ 59వ సమావేశంలో చంద్రబాబు

## ప్రభుత్వానికి తలవంచని ఏకైక వ్యక్తి రాహుల్ గాంధీ



లోక్‌సభలో సోదరుడిని గట్టిగా సమర్థించిన ప్రియాంక గాంధీ

నెహ్రూను విమర్శించే బీజేపీ నేతలే ఇప్పుడు ఆయన్ను ఉటంకిస్తున్నారని చురక

స్పీకర్ ఓం బిర్లా తొలగింపు తీర్మానంపై చర్చ సందర్భంగా ఈ వ్యాఖ్యలు

2లో

లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా తన సోదరుడు, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని గట్టిగా సమర్థించారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి తలవంచకుండా నిలబడిన ఏకైక వ్యక్తి



## ఇరిగేషన్ రంగానికి ప్రభుత్వం పెద్దపీట

ప్రధాన సాగునీటి ప్రాజెక్టులు సత్వరం పూర్తి

ప్రణాళికా బద్ధంగా పనులు సాగుతున్నాయి

పోలవరం పనులు పరిశీలించిన మంత్రి నిమ్మల

2లో





2లో

## రంగానాయక్ సాగర్‌పై ఎందుకీ తాత్సారం

ఆందోళన చేస్తున్న రైతుల అరెస్ట్ దుర్మార్గం

మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్

రాజన్న సిరిసిల్ల జిల్లాలో రంగనాయక్ సాగర్ కెనాల్ పనులు పూర్తి చేయాలంటూ నిరసనకు దిగిన రైతులను అరెస్ట్ చేయడాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ ఖండించారు. సమస్యలపై ఆందోళన చేస్తే అరెస్ట్ చేస్తారా అని

## భూ ఆక్రమణలపై పిడి యాక్ట్ ఏమయ్యింది

దురాక్రమణదారులపై దమ్మంటే చర్య తీసుకోవాలి

గీతం వర్సిటీ భూ ఆక్రమణలపై చర్యలు తీసుకోవాల్సిందే

సిపిఎం కార్యదర్శి శ్రీనివాసరావు డిమాండ్

2లో

అతి పెద్ద భూ దురాక్రణదారు ప్రభుత్వమేనని సిపిఎం విమర్శించింది. ప్రభుత్వ, పేదల భూములాక్రమించిన పెత్తందారులపై చర్యలు తీసుకోవాలని సిపిఐ(యం) డిమాండ్ చేసింది. దీనికి సంబంధించి మంగళవారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఓ ప్రకటనను విడుదల చేశారు. భూ అక్రమాలకు పాల్పడితే పీడీ యాక్ట్ పెడతామని హెచ్చరించిన ముఖ్యమంత్రి భూ దురాక్రమణలకు పాల్పడిన పెత్తందార్లు, కార్పొరేట్లు, ప్రజా ప్రతినిధులపై చర్య తీసుకొని తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నదన్నారు. ' మీ భూమి మీ హక్కు అంటున్న చంద్రబాబు నాయుడు గారు ఆచరణలో 'మీ భూమి మా హక్కు ' అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. అవసరం వున్నా లేకున్నా అభివృద్ధి జపం చేస్తూ వేలాది ఎకరాలను రైతుల నుండి వారి ఇష్టా ఇష్టాలతో నిమిత్తం

## పిఠాపురంలో జనసేన ఆవిర్భావ వేడుకలు రద్దు



ఉమ్మడి జిల్లా, నగరం, మండల, పంచాయితీల్లోనే నిర్వహణ

మార్పులను ప్రకటించిన జనసేనాని పవన్ కళ్యాణ్

2లో

జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మార్పులు చేపట్టినట్లు పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రకటించారు. ఈ నెల 14వ తేదీన పిఠాపురంలో జరగప తలపెట్టిన రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఎండల తీవ్రత కారణంగా పిఠాపురం ఆవిర్భావ సభను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు పవన్ కళ్యాణ్ వివరించారు. ఈసారి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఉమ్మడి జిల్లా, నగరం, మండల కేంద్రం, పంచాయతీల్లో ఘనంగా నిర్వహించాలని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. మార్చి 14 జనసైనికులకు, వీర మహిళలకు, పార్టీ నాయకులకు పండగ లాంటి రోజని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం అన్నారు. పార్టీ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని జనసైనికులు, వీర మహిళలు, నాయకులు, ఉద్యమ సభ్యత్వం పొందినవారి సమక్షంలో ఎగురవేయాలని సూచించారు. పార్టీ సైద్ధాంతిక బలం, రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఏ విధంగా

## గురుగ్రామ్‌లో ఘోర ప్రమాదం

నిర్మాణంలో ఉన్న గోడ కూలి ఏడుగురు మృతి

2లో

# భూ ఆక్రమణలపై పిడి యాక్ట్ ఏమయ్యింది

లేకుండా సర్కార్ బలవంతంగా గుంజుకుంటున్నదని ధ్వజమెత్తారు. ప్రశ్నించిన వారిపై పీడీ యాక్ట్ పెడుతున్నారని అన్నారు. తప్పుడు కేసులు బనాయిస్తున్నారని చెప్పారు. రైతులను, కూలీలను, ఉత్పత్తిదారులను బెదిరిస్తున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వానికి ధైర్యం ఉంటే ? ఈ నిరంకుశ పద్ధతులకు స్వస్తి చెప్పి దురాక్రమణకు పాల్పడుతున్న బడా వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరారు. విశాఖ గీతం యూనివర్సిటీ యాజమాన్యం ప్రభుత్వ భూమిని కబ్జా చేసినా ఏమి చర్యలు తీసుకున్నారు ? అని ప్రశ్నించారు. కానీ రైతుల భూముల కోసం పోరాడుతున్న అప్పలరాజును పిడియాక్టు కింద జైలుకు పంపించిన ఘనత చంద్రబాబు ప్రభుత్వానిది అని మండిపడ్డారు. ఇలాంటివి చాలా ఉదారణలున్నాయని తెలిపారు. పరిశ్రమలు పెట్టి ఉపాధి కల్పిస్తామని నమ్మబలికి ఏళ్ళు గడుస్తున్నా పరిశ్రమలు పెట్టకుండా భూములను తాకట్టు పెట్టి బ్యాంకు రుణాలు తీసుకొని ఎగ్గొట్టినవారు, పరిశ్రమలు పెట్టకుండా రియల్ ఎస్టేటుకు మళ్లించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నదన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతర భూస్వాములు అధికారులతో కుమ్మక్కై అక్రమంగా భూములు తమ స్వాధీనంలో పెట్టుకున్నారని ఆరోపించారు. గిరిజన పేదలకు న్యాయం దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నలభై యాభై సంవత్సరాలుగా దళితులు తదితర నిరుపేదలు సాగు చేసుకుంటున్న అసైన్డ్ భూములను పెత్తందార్లు లాగేసుకున్నారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వం పేదల భూ హక్కులను గుర్తించడం లేదు అని చెప్పారు. రొయ్యలు, చేపల చెరువులకు బినామీగా అసైన్డ్ భూములు మారిపోయాయన్నారు.

దీర్ఘకాలంగా 22 ఏ కింద పేద, మధ్య తరగతి రైతుల భూములను వివాదంగా మార్చిన వాటిపై అధికారుల చుట్టూ కాళ్లరిగేటట్లు తిరుగుతున్నా పరిష్కారం కావడం లేదని వివరించారు. ఏడాదిలోగా పరిష్కరిస్తామని వాగ్దానం చేసిన చంద్రబాబు ప్రభుత్వం రెండేండ్లయినా పరిష్కరించడంలో విఫలమైందని, ఇప్పుడు మళ్లీ ఇంకో సంవత్సరం అంటున్నారు? దీనికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి జూన్‌లోగా పరిష్కరించాలని సిపిఐ(యం) కోరుతున్నదని వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు.

## రంగానాయక్ సాగర్‌పై ఎందుకీ తాత్సారం

ప్రశ్నించారు. ఇదేనా ప్రజాప్రభుత్వం తీరు అంటూ విమర్శలు గుప్పించారు. మంగళవారం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని రైతులు నిరసన చేస్తే వారిని అరెస్ట్ చేస్తారా అంటూ మండిపడ్డారు. రంగనాయక్ సాగర్ నుంచి పెద్దలింగాపూర్, తంగళ్లపల్లి మండలానికి నీళ్లిచ్చే కాలువ పనులను ఎందుకు పూర్తి చేయడం లేదని కేంద్రమంత్రి ప్రశ్నించారు. రూ.3 కోట్ల నిధులు విడుదలయ్యాయని స్థానిక ఎమ్మెల్యే ప్రకటించి ఏడాది దాటినా పనులు ఎందుకు ప్రారంభించలేదని అడిగారు. కాలువ పనులు పూర్తి చేసి ఉంటే 9,500 ఎకరాలకు సాగునీరు అందేదని ఆయన స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నన్నాళ్లు రంగనాయక్ సాగర్ ద్వారా సిరిసిల్ల జిల్లాకు నీరివ్వని కేటీఆర్ రైతు ద్రోహి అని బండి సంజయ్ ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకుల వైఫల్యాల వల్ల రైతులు వరుసగా పంటలు నష్టపోతున్నారని కేంద్రమంత్రి అన్నారు. తక్షణమే పనులు ప్రారంభించకపోతే ఆయా ప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. న్యాయం చేయాలని అడిగిన రైతులను అరెస్ట్ చేయడం అన్యాయమన్నారు. రైతులకు సంఘీభావం తెలిపిన బీజేపీ జిల్లా అధ్యక్షులు గోపీ సహా పార్టీ నాయకులను స్టేషన్‌కు తరలించడం అక్రమమని కేంద్రమంత్రి తీవ్రంగా మండిపడ్డారు. రైతులపై కేసులు నమోదు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. తక్షణమే రైతులను, బీజేపీ నేతలను బేషరతుగా విడుదల చేయాలన్నారు. రంగనాయక్ సాగర్ 11వ ప్యాకేజీ నుంచి ఎల్ఎం 4, ఎల్ఎం 6 ద్వారా కాలువ పనులను పూర్తి చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు.

## గురుగ్రామ్‌లో ఘోర ప్రమాదం

గురుగ్రామ్‌లో నిర్మాణంలో ఉన్న గోడ కూలడంతో ఏడుగురు మరణించారు. మరో నలుగురు గాయపడినట్లు అధికారులు తెలిపారు. హర్యానాలోని గురుగ్రామ్ సిధ్రావాలి ప్రాంతంలోని సిగేచర్ గ్లోబల్ సొసైటీలో సోమవారం రాత్రి ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు అందించిన వివరాల ప్రకారం.. సోమవారం రాత్రి పెద్ద శబ్దంతో గోడకూలిపోయింది. సుమారు 15మంది కార్మికులు శిథిలాల కింద చిక్కుకుపోయారు. సమాచారం అందిన వెంటనే స్థానిక పోలీసులు, ఎస్‌డిఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యలు చేపట్టాయి. యంత్రాల సాయంతో శిథిలాలను తొలగించారు. గంటపాటు కొనసాగిన సహాయక చర్యల తర్వాత, కార్మికులను బయటకు తీసి సమీపంలోని ఆస్పత్రికి తరలించామని అధికారులు తెలిపారు. ఏడుగురు కార్మికులు మరణించారని వైద్యులు నిర్ధారించాని అన్నారు. తీవ్రంగా గాయపడిన మరో నలుగురు కార్మికులు చికిత్స పొందుతున్నారని అన్నారు. నిర్మాణ సంస్థ అధికారులెవరూ స్పందించలేదని, ఫిర్యాదులు వినలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

## ఇరిగేషన్ రంగానికి ప్రభుత్వం పెద్దపీట

పోలవరం సహా రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాల్లోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టులను క్రమపద్ధతిలో పూర్తి చేసేలా ప్రభుత్వం యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసిందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. మంగళవారం పోలవరం ప్రాజెక్టు పనులను మంత్రి రామానాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇరిగేషన్ రంగానికి గతంలోనూ, ప్రస్తుతం కూడా కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసి ప్రాజెక్టులు పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ప్రాజెక్టుల నిర్మాణ నాణ్యత విషయంలో ఎక్కడా రాజీపడకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారని ఆయన వెల్లడించారు. గత ప్రభుత్వంలో కీలకమైన డయాఫ్రం వాల్ ధ్వంసం కావడంతో, నాణ్యత, ప్రజా భద్రత దఅష్టా కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణాన్ని చేపట్టామన్నారు. సెంట్రల్ వాటర్ కమిషన్ (సిడబ్ల్యుసి) డిజైన్స్ ప్రకారం పోలవరం పనులు జరుగుతున్నాయని, అంతర్జాతీయ నిపుణుల ప్యానల్ సూచనలు పాటిస్తూ నిర్మాణం కొనసాగుతోందన్నారు. పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ ప్రతిరోజూ డిజైన్ల ప్రకారం జరుగుతున్న పనులను పర్యవేక్షిస్తోందని, పనుల పురోగతిని కేంద్ర ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు తెలియజేస్తున్నామని చెప్పారు. కొత్త డయాఫ్రం వాల్ మొత్తం 1372 మీటర్లకు గానూ ఇప్పటికే 1300 మీటర్లు పూర్తయ్యాయని, ఈ నెలాఖరుకల్లా పూర్తి అవుతుందని పేర్కొన్నారు. అదే విధంగా ఈసిఆర్ఎఫ్ డ్యాం నిర్మాణ ప్రాంతంలో నేలను గట్టిపరచే వైబ్రో కాంప్యాక్షన్ పనులు పూర్తి చేశామని, ఈ ఏడాది జూన్ నాటికి కుడి, ఎడమ కాలువల అనుసంధాన పనులు కూడా పూర్తి చేస్తామని తెలిపారు. నిర్వాసితులకు పరిహారం చెల్లింపుల విషయమై 2016లో చంద్రబాబు ప్రభుత్వం రూ.700 కోట్లు పంపిణీ చేయగా, కూటమి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చిన తరువాత రెండు దఫాలుగా రూ.1900 కోట్లు అందించిందన్నారు. ప్రాజెక్టు నిర్మాణంపై వస్తున్న సూచనలు, సలహాలు, విమర్శలను ప్రభుత్వం స్వాగతిస్తుందని మంత్రి చెప్పారు. అయితే ప్రాజెక్టు నిర్మాణ నాణ్యత, భద్రతా ప్రమాణాల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడే ప్రసక్తే లేదని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.

## తిరుపతిలో భారీగా గంజాయి పట్టివేత

### 20 కిలో గంజాయితో ..నలుగురు వ్యక్తుల అరెస్ట్

తిరుపతిలో భారీగా గంజాయి పట్టుబడింది. కృష్ణా జిల్లా నుంచి నగరి నియోజకవర్గంలోని ఓజి కుప్పంకు అక్రమంగా తరలిస్తున్న గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గంజాయిని తరలిస్తున్నట్లు పక్కా సమాచారంతో వడమాలపేట పోలీసులు తనిఖీలు నిర్వహించి దాదాపు 20 కేజీల గంజాయిని పట్టుకున్నారు. ఈ కేసులో నలుగురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిలో కృష్ణా జిల్లాకు చెందిన కృష్ణారావు, భవాని.. నగరిలోని ఓజికుప్పం ప్రాంతానికి చెందిన శాంసన్, ఊర్విల్ ఉన్నారు. పోలీసులు వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇటీవలి కాలంలో తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో తరచుగా గంజాయి పట్టుబడటం కలకలం రేపుతోంది. మదనపల్లి ప్రాంతంలో 179 కేజీలు పట్టుబడగా.. మరికొన్ని ప్రాంతాల్లో చిన్న, పెద్ద మొత్తాల్లో గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గంజాయి రవాణా, విక్రయాలపై పోలీసులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

## పిఠాపురంలో జనసేన ఆవిర్భావ వేడుకలు రద్దు

ముందుకు వెళ్తుందో పార్టీ శ్రేణులకు, ప్రజలకు వివరించాలన్నారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమాలు చేపట్టాలని జనసేన అధినేత పిలుపునిచ్చారు. రక్తదాన శిబిరాలు, ఆహార వితరణ, పర్యావరణ సంబంధిత కార్యక్రమాలు నిర్వహించాలని పవన్ సూచించారు. ఎండల తీవ్రత నేపథ్యంలో రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని మార్చినట్లు జనసేన అధినేత తెలిపారు. ఈ దఫా జనసేన పార్టీ ఆవిర్భావ వేడుకలను రాష్ట్ర స్థాయిలో పిఠాపురంలో నిర్వహించాలని తొలుత నిర్ణయించామని.. వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా ఉంటాయనే రిపోర్టులను పరిగణనలోకి తీసుకుని.. అందుకు అనుగుణంగా వేడుకల నిర్వహణ స్వరూపాన్ని మార్చామని వివరించారు. ఆవిర్భావ వేడుకలను రాష్ట్ర స్థాయి కార్యక్రమంగా కాకుండా జిల్లా, సిటీ, మండల కేంద్రాల్లో నిర్వహిస్తున్నామన్నారు. కార్యకర్తల్లో ఉన్న ఉత్సాహాన్ని కొనసాగించేలా ఎక్కడికక్కడ స్థానికంగా వేడుకలను ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశించారు.

## ఎపిలో పర్యాటక అభివృద్ధికి అవకాశాలు

### విస్తారమైన సముద్రతీరం, సహజ వనరులు ఉన్నాయి

### పెట్టుబడులు పెట్టడానికి రండి

### ముంబైలో జరిగిన ఎక్స్‌పోలో మంత్రి కందుల దుర్గేశ్ పిలుపు

ఏపీ పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఉందని, 2024-29 నూతన పర్యాటక పాలసీ ద్వారా ఇన్వెస్టర్లకు రాయితీలు కల్పిస్తున్నామని మంత్రి వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయి థీమ్ పార్కులు, వాటర్ ఫ్రంట్ అట్రాక్షన్స్, అడ్వెంచర్ జోన్‌ల ఏర్పాటుకు రాష్ట్రంలో అపార అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. సుదీర్ఘ తీరప్రాంతం, గొప్ప సాంస్కృతిక వారసత్వం కలిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.. పర్యాటక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. ముంబైలో 24వ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ అమ్యూజ్ మెంట్ పార్క్స్ అండ్ ఇండస్ట్రీస్(ఐఏఏపీఐ) ఎక్స్ పోలో పర్యటకశాక మంత్రి కందుల దుర్గేశ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఏపీలో అమ్యూజ్‌మెంట్, థీమ్ పార్కులు, వాటర్ పార్కులు, అడ్వెంచర్ జోన్‌ల ఏర్పాటుకు ఇన్వెస్టర్లను ఆహ్వానించారు. ఏపీలో వినోద రంగాన్ని అభివృద్ధి చేయడానికి అనువైన వాతావరణం ఉందన్నారు. విమానాశ్రయాల విస్తరణ, మెరుగైన రవాణా సౌకర్యాలు, పెరుగుతున్న పట్టణీకరణ వంటివి రాష్ట్రాన్ని పెట్టుబడులకు అత్యంత అనువైన ప్రాంతంగా మార్చాయని ఆయన వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దార్శనికతతో 'స్వర్ణాంధ్ర పర్యాటక విజన్ 2047'ను రూపొందించామని మంత్రి దుర్గేశ్ చెప్పారు. హోటళ్లు, థీమ్ పార్కులు, రిసార్టుల కోసం భూమి కేటాయింపు ప్రక్రియను సరళతరం చేస్తూ.. దేశంలోనే మొదటిసారిగా ఈ విధానాన్ని తీసుకొచ్చామని ఆయన ప్రకటించారు. రూ.50 కోట్ల కంటే ఎక్కువ పెట్టుబడి పెట్టే వారికి ఎస్ఐపీబీ ద్వారా భూమి కేటాయింపులు జరుగుతాయని మంత్రి దుర్గేశ్ తెలిపారు. గత ఏడాది 102 ఒప్పందాల ద్వారా రూ.18,448 కోట్ల పర్యాటక పెట్టుబడులను ఆకర్షించామని వెల్లడించారు. అమరావతి, విశాఖపట్నం, తిరుపతి నగరాల్లో భారీ మెగా అమ్యూజ్‌మెంట్ పార్కుల పెట్టుబడులకు ఆహ్వానిస్తున్నామని ఆయన తెలిపారు. అమరావతి గ్రీన్‌ఫీల్డ్ రాజధానిగా అద్భుత అవకాశాలను కలిగి ఉందన్నారు. విశాఖపట్నం ప్రీమియర్ కోస్టల్ టూరిజం హబ్‌గా అభివృద్ధి చెందుతోందని చెప్పారు. తిరుపతిలో భక్తుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్‌కు అనువైన ప్రాంతమని మంత్రి వివరించారు. టైర్-2, టైర్-3 నగరాల్లో చిన్న తరహా అమ్యూజ్‌మెంట్ పార్కులు తక్కువ పెట్టుబడితో త్వరగా పూర్తయ్యే అవకాశం ఉందని, త్వరితగతిన రాబడిని అందిస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఏపీ పర్యాటక రంగం కొత్త శకంలోకి ప్రవేశిస్తోందని అన్నారు. కూటమి ప్రభుత్వ సంస్కరణలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడిదారుల అనుకూల విధానాలు విజయానికి బాటలు వేస్తాయని ఇన్వెస్టర్లకు మంత్రి దుర్గేశ్ పిలుపునిచ్చారు. వినోద రంగంలో నూతన ఆవిష్కరణలు, వేలాది ఉద్యోగాల సృష్టికి రాష్ట్రం అండగా ఉంటుందన్నారు. రేపటి ఉజ్వల పర్యాటక భవిష్యత్తును నిర్మించడంలో భాగస్వాములు కావాలని ఇన్వెస్టర్లను ఆహ్వానించారు. సృజనాత్మకతకు, ఇంజనీరింగ్ నైపుణ్యానికి నిదర్శనమైన ఈ ప్రతిష్టాత్మక సదస్సులో పాల్గొనడం తన అదృష్టమన్నారు మంత్రి. వినోద రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళు న్న దార్శనికులకు ఇది ఒక అద్భుతమైన వేదిక అని చెప్పుకొచ్చారు. ఏపీలో అంతర్జాతీయ స్థాయి థీమ్ పార్కుల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు. ఏపీలో పర్యాటక ప్రాంతాల్లో అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఏపీని పర్యాటకుల గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఆధునిక పర్యాటక రంగంలో అమ్యూజ్‌మెంట్, థీమ్ పార్కులు కీలక స్తంభాలుగా ఎదిగాయన్నారు. నేటి కాలంలో కుటుంబాలు వినూత్న అనుభూతుల కోసం, యువత సాహస క్రీడల కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. ఐఏఏపీఐ గత కొన్ని దశాబ్దాలుగా భద్రతా ప్రమాణాలు, వృత్తిపరమైన శిక్షణ, ఆవిష్కరణలలో అగ్రగామిగా ఉంటూ.. ఈ రంగాన్ని ముందుకు నడిపిస్తోందని మంత్రి పేర్కొన్నారు. రతదేశంలో అమ్యూజ్‌మెంట్ రంగం ఏటా 15శాతం వృద్ధి సాధిస్తోందని మంత్రి తెలిపారు. 2030 నాటికి రూ.25,000 కోట్లకు చేరుకుంటుందని అంచనా వేశారు. ప్రస్తుతం దేశంలో సుమారు 300 అమ్యూజ్‌మెంట్ పార్కులు, 2,500 ఇండోర్ సెంటర్లు ఉన్నాయని తెలిపారు. 'ఏపీ పర్యాటకంలో పెట్టుబడులు పెట్టండి, భరోసా కల్పించే బాధ్యత మాది' అని ముందై వేదికగా ఇన్వెస్టర్లను మంత్రి కందుల దుర్గేశ్ ఆహ్వానించారు.



## తెలుగు వైభవం ఉట్టిపడేలా అమరావతి

తెలుగు వైభవం చాటేలా అమరావతి అభివృద్ధి జరగాలని సీఎం చంద్రబాబు అన్నారు. సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టులపై దృష్టి సారించాలన్నారు. క్రీడలు, పర్యాటకానికి పెద్దపీట వేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో సీఆర్‌డీఏ అథారిటీ 59వ సమావేశం జరిగింది. భూ కేటాయింపులు సహా వివిధ ప్రతిపాదనలకు సీఆర్‌డీఏ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. పెట్టుబడులు పెట్టేందుకు వచ్చే సంస్థలతో నిరంతరం సంప్రదింపులు జరపాలన్నారు. మరోవైపు సీబీఎస్ఈ కార్యాలయ నిర్మాణానికి 80 సెంట్ల భూమి కేటాయింపునకు సీఆర్‌డీఏ ఆమోదం తెలిపింది. తుళ్లూరు ఎడ్యుకేషనల్ సొసైటీకి 3 ఎకరాలు, పంచాయతీరాజ్ విభాగంలోని ఏపీఎస్ఐఆర్‌డీకి 5 ఎకరాల భూ కేటాయింపునకు అనుమతిచ్చింది. సచివాలయం, హెచ్‌వోడీ టవర్ల పనులకు రూ.2,316 కోట్లకు పాలనా అనుమతులిచ్చింది. రూ.119 కోట్లతో తెలుగు కల్చరల్ సెంటర్ నిర్మాణానికి సీఆర్‌డీఏ ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులు, జీవోఎంల నిర్ణయాలు, సచివాలయం, హెచ్ఓడీ భవనాల్లో మౌలిక సదుపాయాల కల్పన వంటి ముఖ్య అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ఈ సమావేశంలో ఈపీసీ పద్ధతిలో తెలుగు కల్చరల్ సెంటర్ ఏర్పాటు చేయడంపై సమీక్ష జరిగింది. అలాగే రాజధాని పరిధిలో కన్వెన్షన్ సెంటర్ నిర్మాణంపై కూడా వివరంగా చర్చించారు. వివిధ సమావేశాలు, కార్యక్రమాలు నిర్వహించుకునేలా కన్వెన్షన్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఈ సమావేశంలో పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, సీఎస్ సాయి ప్రసాద్‌తో పాటు పట్టణాభివృద్ధి, సీఆర్డీఏ, ఏపీడీసీఎల్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ఎపిలో పెరుగుతున్న ఎండల తీవ్రత

రాష్ట్రంలో ఎండల తీవ్రత క్రమంగా పెరుగుతోంది. దీంతో ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. ముందస్తు చర్యలపై సమీక్షించింది. ఎండల తీవ్రత, వడగాల్పుల పరిస్థితులపై హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏపీఎస్‌డీఎంఏ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో కలెక్టర్లు, లైన్ డిపార్ట్‌మెంట్ల అధికారులు, విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'హీట్ వేవ్ యాక్షన్ ఎ÷-లాన్-2026'ను హోంమంత్రి ఆవిష్కరించారు. అధికారులందరూ ఈ ఎ÷-లాన్‌ను అనుసరించి ముందుకు సాగాలని ఆదేశించారు. సెంట్రల్ ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని ఏపీఎస్‌డీఎంఏ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగి వడగాల్పులు ఎక్కువగా వీచే అవకాశం ఉందని మంత్రి అనిత హెచ్చరించారు. అధికారులు నిరంతరం అప్రమత్తంగా పనిచేయాలని.. వడదెబ్బ కారణంగా ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా చూడాలని హోంమంత్రి ఆదేశాలు జారీ చేశారు. పశువుల రక్షణకు సంబంధించి సూచనలు జారీ చేయాలని సూచించారు. వడదెబ్బ బారిన పడిన వారి చికిత్స కోసం బెడ్లు, మందులు, అంబులెన్సులు సిద్ధం చేయాలని వైద్యశాఖను ఆదేశించారు. విద్యుత్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్లు.. ఎండ తీవ్రత జాగ్రత్తలపై విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. వృద్ధులు, పిల్లలు, బహిరంగ ప్రాంతాల్లో పనిచేసే కార్మికులపై ప్రత్యేక దృష్టి సారించాలని హోంమంత్రి తెలిపారు. నిరంతరాయంగా తాగునీటి సరఫరా ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులను హోంమంత్రి ఆదేశించారు. తాత్కాలిక చలువ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. మార్కెట్లు, బస్టాండ్లు, కూడళ్లు వంటి జనసమూహ ప్రాంతాల్లో తప్పనిసరిగా చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎన్జీవోలు, కమ్యూనిటీ గ్రూపుల ద్వారా మంచినీరు, మజ్జిగ వంటి పంపిణీ కార్యక్రమాలు చేపట్టాలని హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి అనిత సూచించారు.

## అది ఫేక్ ప్రచారం... వాటిని నమ్మొద్దు

వైసీపీ నాయకత్వంపై ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆలయాలపై దాడులు అంటూ అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు ఏపీ ప్రభుత్వ ఫ్యాక్ట్ చెక్ ను సోషల్ మీడియాలో పంచుకున్నారు. రాష్ట్రంలో హిందూ దేవాలయాల విధ్వంసం జరుగుతున్నట్లు వైసీపీ ఫేక్ ముఠా ప్రచారం చేస్తోంది... ఇందులో ఎలాంటి వాస్తవం లేదు... వీటిని నమ్మొద్దు... ప్రజల మధ్య కులం, మతం, ప్రాంతం పేరుతో అలజడి రేపేందుకు యత్నిస్తున్నారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. "అనంతపురం జిల్లా గుంతకల్లు మండలం కసాపురంలోని శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయ పునర్నిర్మాణం సందర్భంగా తీసిన వీడియోలతో ఫేక్ ప్రచారం చేస్తున్నారు. దేవాలయ గర్భాలయం, విమానగోపురం, అర్ధ మండపం రాతి నిర్మాణపు పనులు 60 శాతం పూర్తయ్యాయి. దేవస్థానం వైదిక కమిటీ సభ్యుల తీర్మానం ప్రకారం, ఆగమ సలహాదారుల సూచనల మేరకు ఫిబ్రవరి 28న శాస్త్రోక్తంగా పాత ఆలయాన్ని తొలగించారు. ఫేక్ ప్రచారం చేస్తున్న వైసీపీ పేటియం బ్యాచ్ తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది. ఈ విషయంలో రాష్ట్ర ప్రజలు నిజానిజాలు తెలుసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను" అంటూ నారా లోకేశ్ ట్వీట్ చేశారు.

## వంటగ్యాస్ ఆందోళన...

వంటగ్యాస్‌పై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వంటగ్యాస్‌ను బ్లాక్ మార్కెట్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో 10 శాతం మేర ఉత్పత్తిని పెంచాలని ఇంధన ఉత్పత్తి కంపెనీలకు ఆదేశాలు జారీ చేసింది. ఇంధన ఉత్పత్తిపై ఆందోళనలు రేకెత్తుతున్న నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ కీలక భేటీ నిర్వహించారు. విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరితో ఉన్నతస్థాయి చర్చలు జరిపారు. ఎల్పీజీ నిల్వలు, సరఫరాపై సమీక్ష జరిపారు. కాగా ఐవోసీ, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లతో కేంద్ర ప్రభుత్వం ముగ్గురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేసింది. కమర్షియల్ ఎల్పీజీ వాస్తవ అవసరాలను గ్యాస్ కంపెనీలు అందుకోవాల్సిందేనని ఇంధన కంపెనీలకు స్పష్టం చేసింది. ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో కొంత సంక్షోభం వాస్తవమే కానీ పెట్రోలియం ఉత్పత్తుల ప్రస్తుతానికి ఇబ్బంది లేదని కేంద్రం తెలిపింది. పశ్చిమాసియాలో యుద్ధానికి ముందు తరహాలోనే భారత రిఫైనరీలు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయని అన్నారు. దేశానికి వచ్చే 70 శాతం ఉత్పత్తులు హోర్ముజ్ జలసంధి నుంచి కాకుండా ఇతర మార్గాల్లో వస్తున్నట్లు కేంద్రం తెలిపింది.

## ప్రభుత్వానికి తలవంచని ఏకైక వ్యక్తి రాహుల్ గాంధీ:

రాహుల్ గాంధీ అని ఆమె కొనియాడారు. మంగళవారం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను తొలగించాలంటూ ప్రవేశపెట్టిన తీర్మానంపై జరిగిన చర్చలో ప్రియాంక ఈ వ్యాఖ్యలు చేశారు.సభకు అధ్యక్షత వహిస్తున్న ప్యానెల్ స్పీకర్ కృష్ణ ప్రసాద్ తెన్నేటి అనుమతితో ప్రియాంక మాట్లాడారు. ఈ సందర్భంగా అధికార పక్షంపై ఆమె చురకలు అంటించారు. "ప్రతిరోజూ నెహ్రూజీని విమర్శించే వారే, ఈ రోజు ఆయనను ఉటంకించడం చూసి నాకు నవ్వొచ్చింది. ఒక్కసారిగా వారికి నెహ్రూజీపై గౌరవం పుట్టుకొచ్చింది. ప్రజాస్వామ్యాన్ని అత్యంత బలోపేతం చేసింది నెహ్రూజీనే అని ఇప్పుడు చెబుతున్నారు" అని ప్రియాంక వ్యాఖ్యానించగా, ప్రతిపక్ష సభ్యులు బల్లలు చరుస్తూ మద్దతు తెలిపారు. అనంతరం రాహుల్ గాంధీని సమర్థిస్తూ, "గత 12 ఏళ్లుగా ఈ ప్రభుత్వం ముందు తలవంచని వ్యక్తి ఈ దేశంలో ఒక్కరే ఉన్నారు. ఆయనే ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ. ఎందుకంటే లోక్‌సభ నాయకుడు నిజం మాట్లాడటానికి వెనుకాడరు. కానీ, వారు (ప్రభుత్వం) నిజాన్ని జీర్ణించుకోలేరు" అని ప్రియాంక అన్నారు. అంతకుముందు, స్పీకర్‌కు వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన తీర్మానంపై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెణ్ రిజిజు స్పందించారు. రాజ్యాంగం ప్రకారం చట్టాలు, నిబంధనలకు అధికార, ప్రతిపక్ష సభ్యులందరూ కట్టుబడి ఉండాలని అన్నారు. "ఏ వ్యక్తి అయినా తనను తాను అన్నింటికీ అతీతుడిగా భావించినప్పుడు, అతడిని నిలదీయడం చాలా ముఖ్యం" అని రాహుల్ గాంధీని ఉద్దేశించి పరోక్షంగా వ్యాఖ్యానించారు.

# జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన జిల్లా పోలీస్ అధికారులు..





## రోడ్డు భద్రత నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జమాన విధింపు

**నంద్యాల శ్రీశైలం మార్చి 10(నంది పత్రిక)** నంద్యాల జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఐపిఎస్ గారి ఆదేశాలమేరకు "రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమాలు" నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంలో నంద్యాల జిల్లాలోని పోలీస్ స్టేషన్ ల పరిధిలో పట్టణ/గ్రామీణ ప్రాంతాలలో ముఖ్యమైన ప్రాంతాలలో, కూడళ్లలో ప్రజలతో పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ చాంద్ బాష గారు శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి దర్శనం నిమిత్తం మోటార్ సైకల్ పై వచ్చే భక్తులు రోడ్డు ప్రమాదలను నివారించేందుకు తప్పనిసరిగా హెల్మెట్ దరించాలని ,వేగం తగ్గించి వాహనాన్ని నడపాలని, ముఖ్యంగా ఘాట్ రోడ్డు నందు వున్నా మలుపులు వద్ద ముందు వెళ్లుచున్న వాహనాన్ని ఎట్టి పరిస్థులల్లో ఓవర్ టేక్ చెయ్యరాదని అవగాహన కల్పించడం జరిగింది. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుంది. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా లైసెన్సులు వాహనాలకు సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని మరియు పరిమితికి మించి ప్రయాణికులను సరుకులను రవాణా చేయరాదు. మోటార్ సైకిల్లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ ,

ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జరిమానాలు విధించడం జరిగింది. రోడ్డు ప్రమాదాల నివారణలో పోలీసు అధికారులు సూచించిన నియమ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలు చేరాలని పోలీస్ అధికారులు విజ్ఞప్తి చేశారు.





# ఇందిరమ్మ కాలనీలో 'కబ్జా' పర్వం.. రోడ్లు, పార్కులే లక్ష్యం!

**బరితెగించిన భూబకాసురులు.. పేదల కలల నిలయం విచ్ఛిన్నం!**

**తహశీల్దార్ ఆంజనేయులు, సీఐ విక్రమ్ సింహకు కాలనీ వాసుల ఫిర్యాదు.**

**ప్రశ్నిస్తే దౌర్జన్యం.. 'ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోమంటూ' బెదిరింపులు.**

**కర్నూలు నంది పత్రిక......** కల్లూరు మండలం పందిపాడు ఇందిరమ్మ కాలనీలో భూ కబ్జాదారులు బరితెగించారు. ప్రభుత్వ లేఅవుట్ ప్రకారం ప్రజల సౌకర్యార్థం కేటాయించిన రోడ్డు స్థలాలను, పార్కులను రాబందుల్లా పీక్కుతింటున్నారు. సుమారు 2500 మంది నిరుపేదల ఆశలపై నీళ్లు చల్లుతూ, ప్రభుత్వ భూమిని యథేచ్ఛగా ఆక్రమించి ప్లాట్లుగా మార్చి విక్రయిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. 2010వ సంవత్సరంలో ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ కాలనీలో ప్లాట్లు కేటాయించింది. లేఅవుట్ నిబంధనల ప్రకారం నాలుగు భారీ పార్కులు, విశాలమైన రోడ్లు, ఖాళీ స్థలాలను వదిలారు. కానీ, ప్రస్తుతం ఈ కాలనీలో భూముల ధరలకు రెక్కలు రావడంతో కబ్జాదారుల కన్ను ఈ ప్రజా ఆస్తులపై పడింది. నిబంధనలకు విరుద్ధంగా రోడ్డు స్థలాలు, పార్కు స్థలాల్లో ప్లాట్లు వేసి అమాయకులకు అంటగడుతూ కోట్లు గడిస్తున్నారు.



**దౌర్జన్యమే వారి ఆయుధం:** ఈ అక్రమాలపై కాలనీ వాసులు రాము, శేఖర్ రెడ్డి, అన్వర్ భాష, మంగళవారం కల్లూరు తహశీల్దార్ కె. ఆంజనేయులు, నాలుగో పట్టణ సీఐ విక్రమ్ సింహను కలిసి వినతిపత్రం అందజేశారు. కబ్జాదారులను ప్రశ్నిస్తే వారు ఎదురుదాడికి దిగుతూ దౌర్జన్యం చేస్తున్నారని, "ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి.. మాకు తిరుగులేదు" అంటూ బరితెగిస్తున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

**కఠిన చర్యలు తీసుకోవాలి:** తక్షణమే ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని కాలనీ లేఅవుట్‌ను పరిశీలించాలని, ఆక్రమణకు గురైన రోడ్డు, పార్కు స్థలాలను స్వాధీనం చేసుకోవాలని కాలనీ నివాసులు రాము, అన్వర్ భాషా, శేఖర్ రెడ్డి, మౌలాలి, శ్రీదేవి, ప్రసాద్, నాగరాజు తదితరులు డిమాండ్ చేశారు. భూ కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, పేదల ఆస్తులను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన అధికారులు విచారణ జరిపి దోషులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# పరిశుభ్రమైన సమాజం కోసం చేతులు కలిపితేనే అభివృద్ధి సాధ్యండ అదే మా పార్టీ నమ్మకం.



## స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొన్న కర్నూలు జిల్లా టిడిపి అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ

**కర్నూలు నంది పత్రిక.....** మంగళవారం గుడిసె కృష్ణమ్మ సేవ సైన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఆదోని మండల పరిధిలోని మంత్రికి గ్రామంలో మంగళవారం "స్వచ్ఛ భారత్ స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమాన్ని టిడిపి జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. కృష్ణమ్మ సేవా సైన్యం వాలంటీర్లతో కలిసి గ్రామంలో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయం ముందు, అలాగే ప్రభుత్వ పాఠశాల వద్ద ఉన్న డ్రైనేజీలలో పేరుకుపోయిన పూడికను తొలగించి శుభ్రపరిచారు. అనంతరం గ్రామ ప్రధాన వీధుల్లో స్వయంగా చీపురు పట్టి పరిశుభ్రం చేశారు.ఈ సందర్భంగా గుడిసె ఆది కృష్ణమ్మ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, రోగాలు దరిచేరవని తెలిపారు. గ్రామాల పరిశుభ్రతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, స్వచ్ఛతను అలవాటుగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించడం లక్ష్యమన్నారు. కార్యక్రమం సందర్భంగా గ్రామస్థులు తమ సమస్యలను జిల్లా అధ్యక్షురాలు దృష్టికి తీసుకువచ్చారు. ఇల్లు నిర్మించుకుంటున్నామని, బిల్లులు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కొంతమంది కోరారు. అలాగే ఇటీవల వలస వెళ్లి ప్రమాదానికి గురైన వ్యక్తికి పెన్షన్ మంజూరు చేయాలని ఆమె దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన గుడిసె ఆది కృష్ణమ్మ వెంటనే పంచాయతీ కార్యదర్శికి సదరం సర్టిఫికేషన్ స్లాట్ బుక్ చేసి సంబంధిత ధ్రువపత్రం పొందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గుడిసె శ్రీరాములు, కొత్తూరు సర్పంచ్ నాగరాజ్, అంబేద్కర్ సొసైటీ చైర్మన్ జాలమంచి రంగస్వామి, మాజీ ఎంపీపీ మురళి, మాజీ సర్పంచ్ మాదవ్, బైచిగేరి ఓంకార్, గోపాల్, మంత్రికి ముని, వెంకటేష్, రామాంజిని నాగేంద్ర మహదేవ సాదిక్ వలి, రాఘవరెడ్డి, బల్లెకల్ బసవరాజ్, సవారయ్య, బంగారు బాబు, కాసిం అశోక్, చిట్టి పెద్ద చిట్టి చంద్ర వీరేష్ విజయ్ భరత్ గంగాధర్ రంగస్వామి తిమ్మప్ప గిడ్డయ్య దొడ్డిన గిరి గజేంద్ర ఆర్ఎంపి భాష, విద్య కమిటీ చైర్మన్ శ్రీనివాసులు, ఈరన్న, సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.మాటలకే పరిమితం అయ్యే నాయకులు చాలా మంది ఉంటారుడ కానీ ప్రజల మధ్యకి వచ్చి సేవ చేసే నాయకత్వం తెలుగుదేశం పార్టీదే." "పరిశుభ్రమైన సమాజం కోసం చేతులు కలిపితేనే అభివృద్ధి సాధ్యండ అదే మా పార్టీ నమ్మకం.



# రోడ్డు ప్రమాదంలో ఎంపీ బస్తిపాటి నాగరాజు చిన్నమ్మ మృతి





**కర్నూలు నంది పత్రిక....** కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు చిన్నాన్న కుటుంబం ప్రయాణిస్తున్న కారు కు రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.. తెలంగాణ రాష్ట్రం ఉండవెల్లి మండలంలోని కంచిపాడు జమ్ములమ్మ ఆలయానికి కారులో వెళ్తుండగా, ఉండవెల్లి వద్ద అడ్డువచ్చిన బైకును తప్పించబోయి చెట్టును ఢీ కొట్టింది...ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఎంపీ చిన్నమ్మ మణెమ్మ ఆసువత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాగా , చిన్నాన్న మద్దిలేటి, చిన్నాన్న కుమారుడు నాగరాజు కు స్వల్ప గాయాలయ్యాయి...పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలలో భాగంగా ఢిల్లీలో ఉన్న ఎంపీ నాగరాజు, రోడ్డు ప్రమాదంలో చిన్నమ్మ మృతి చెందడం పై తీవ్ర దిగ్భ్రాంతి కి గురయ్యారు...హుటాహుటిన ఢిల్లీ నుంచి కర్నూలు కు బయలుదేరారు..

# ప్రజల సహకారంతో నగరానికి ప్రత్యేక గుర్తింపు

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**



**కర్నూలు నంది పత్రిక.....** నగర ప్రజల సహకారంతోనే స్వచ్ఛ సర్వేక్షన్‌లో మెరుగైన ర్యాంకు సాధించి జాతీయ స్థాయిలో నగరానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావచ్చని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అన్నారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో శానిటేషన్ ఇంస్పెక్టర్లతో స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో 100 శాతం చెత్త సేకరణ సక్రమంగా నిర్వహించాలని, వాణిజ్య దుకాణాల వద్ద తప్పనిసరిగా డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేసుకునేలా వ్యాపారస్తులకు సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి వార్డులో కనీసం 100 గృహాలు హోం కంపోస్టింగ్ చేపట్టేలా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. స్వచ్ఛ సర్వేక్షన్ బృందం, శానిటేషన్ సిబ్బంది సంయుక్తంగా 300 ప్రత్యేక చైతన్య కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. వాహనాల మరమ్మత్తులు తక్షణమే పూర్తి చేయాలని, ముఖ్యమైన బ్లాక్ స్పాట్స్‌ల వద్ద మరిన్ని సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్ బాబు, డిఈఈ పవన్ కుమార్ రెడ్డి, శానిటేషన్ ఇంస్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఢిల్లీ చేరుకున్న మంత్రి నారా లోకేశ్.. రేపు వాట్సాప్ ఫోరమ్ సమావేశానికి హాజరు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మంగళవారం ఢిల్లీ చేరుకున్నారు. రాజధానికి విచ్చేసిన ఆయనకు టీడీపీ ఎంపీలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన పార్టీ ఎంపీలతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. బుధవారం జరగనున్న కీలక కార్యక్రమంలో పాల్గొనేందుకు మంత్రి లోకేశ్ ఢిల్లీలో పర్యటిస్తున్నారు. ప్రముఖ సోషల్ మీడియా సంస్థ 'మెటా' ఆధ్వర్యంలో రేపు (మార్చి 11న) జరగనున్న 'వాట్సాప్ సిటిజన్ ఎంగేజ్‌మెంట్ అండ్ ఇన్నోవేషన్ ఫోరమ్' సమావేశంలో మంత్రి లోకేశ్ పాల్గొని ప్రసంగించనున్నారు. ఈ సదస్సులో డిజిటల్ గవర్నెన్స్, పౌర సేవల్లో టెక్నాలజీ వినియోగం, ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడం వంటి అంశాలపై ఆయన మాట్లాడనున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రిగా సాంకేతికతను ప్రభుత్వ సేవలకు అనుసంధానించడంలో ఆయన తన అనుభవాలను, భవిష్యత్ ప్రణాళికలను ఈ వేదికగా పంచుకోనున్నారు.

# నిబంధనలు పాటించని నర్సింగ్ కాలేజీ పై చర్యలు తీసుకోవాలి




కర్నూలు నంది పత్రిక..... జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న నర్సింగ్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శిలు షాబీర్ భాష, శ్రీనివాసులు డిమాండ్ చేశారు మంగళవారం నాడు స్థానిక సిఆర్ భవన్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో షాబీర్ భాష, శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రైవేట్ నర్సింగ్ కాలేజీలు ఒక కాలేజీకి అనుమతి తీసుకొని రెండు మూడు కాలేజీలు నిర్వహిస్తున్నారని దీనిపైన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పట్టనట్టు వ్యవహరిస్తూ ఉండడంతో ఇదే అదునుగా మేనేజ్మెంట్ పెట్టరేగిపోతుందని ఇలాంటి వాటిని వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు, అదేవిధంగా ప్రభుత్వం ఇచ్చే ఫీజు రియంబర్స్మెంట్ సకాలంలో చెల్లించకపోవడంతో అదే అదునుగా తీసుకొని మేనేజ్మెంట్, పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు అలాట్మెంట్ కార్డు తీసుకొని కళాశాలకు వెళ్తే ఫీజు మొత్తం చెల్లిస్తేనే సీటు కేటాయిస్తామని మేనేజ్మెంట్ చెప్తా ఉందని దీనివల్ల పేద పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు అప్పుల పాలయ్యే పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు అన్ని బాధలు ఓర్చుకొని కళాశాలలో జాయిన్ అయినా స్టూడెంట్స్ నుండి క్లినికల్ ఫీజులు , అప్రెంటిస్ ఫీజులు అంటూ, డ్రెస్ ఫీజు, వ్యాన్ ఫీజు, ల్యాబ్ ఫీజు ఇలా ముక్క పిండి వసూలు చేయడమే కాకుండా విద్యార్థులు ఏదైనా కారణం చేత ఒక్కరోజు కళాశాలకు రాకపోయినా 100, 150 ఫైన్ వేస్తూ డబ్బులు దండుకుంటున్నారని ఈ సమస్యల పైన ఎవరైనా విద్యార్థులు ప్రశ్నిస్తే ఇంటర్నల్ మార్క్స్ లో తగ్గిస్తామంటూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వారు మండిపడ్డారు మరి కొన్ని కళాశాలలో అనుమతులు తీసుకున్న బిల్డింగ్లలో కాకుండా ఎలాంటి మౌలిక వసతులు లేని, అర్హత కలిగిన సిబ్బందిని నియమించుకోకుండానే అర్హత లేని వ్యక్తులతో తరగతులు బోధిస్తూ విద్యార్థులకు న్యాయమైన విద్య అందించకుండా ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని విమర్శించారు కావున ఇప్పటికైనా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, నర్సింగ్ కాలేజీలకు సంబంధించిన అధికారులు వీటి పైన విచారణ జరిపించి ప్రభుత్వ నిబంధనలను పాటించని, అర్హత కలిగిన ఫ్యాకల్టీ లేని, కళాశాలలను సీజ్ చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో అధికారుల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా కళాశాల ముందు ఆందోళన నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు అనంతరం ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు బి నాగరాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వీరేశు, నగర అధ్యక్ష కార్యదర్శులు అభి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్లపై ప్రజలు పూర్తిస్థాయి సంతృప్తి చెందాలి

### నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



కర్నూలు నంది పత్రిక..... నగరంలోని 5 అన్న క్యాంటిన్ల నిర్వహణపై ప్రజలు పూర్తి స్థాయి సంతృప్తి చెందాలని, వాటి సేవలను మరింత మెరుగ్గా అందించేందుకు చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. మంగళవారం ఆయన పాత బస్టాండ్‌లోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించి, ప్రజలకు అందించే భోజనం నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలపై ఆరా తీశారు. అనంతరం నోడల్ అధికారులకు టెలికాన్ఫరెన్స్ ద్వారా దిశానిర్దేశం చేశారు. క్యాంటీన్లలో అందించే ఆహారం తాజాగా, శుభ్రంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. భోజన తయారీ నుంచి పంపిణీ వరకు అన్ని ప్రక్రియలను నోడల్ అధికారులు ప్రతిరోజు పరిశీలించి ఎలాంటి లోపాలు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా స్వచ్ఛత పనులు, తాగునీరు వంటి అవసరమైన సదుపాయాలు కల్పిస్తూ సేవలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.



# ప్రభుత్వ వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి





### ఆరోగ్యం పట్ల ముందు జాగ్రత్త చాలా అవసరం

### పరిశ్రమలు , వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్

కర్నూలు నంది పత్రిక......ప్రభుత్వం ఇస్తున్న అన్ని వైద్య సౌకర్యాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని , ఆరోగ్యం పట్ల ముందు జాగ్రత్త అవసరమని మంత్రి టి జి భరత్ హెచ్ పి వి టీకా ప్రారంభ కార్యక్రమంలో తెలియజేశారు. మంగళవారం ఉదయం ఏ- క్యాంప్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ నివారణ కు ఏర్పాటు చేసిన హెచ్ పి వి ( హుమెన్ పాపిలోమ వైరస్ ) టీకా ప్రారంభోత్సవ కార్యక్రమ సమావేశంలో పరిశ్రమలు , వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ పాల్గొని ప్రభుత్వం ఇస్తున్న అన్ని వైద్య సౌకర్యాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అలాగే ఆరోగ్యం పట్ల ముందు జాగ్రత్త చాలా అవసరమని తెలిపారు. 14 సంవత్సరాల వయస్సు మొదలు అయ్యి 15 సంవత్సరాల లోపల వయసు గల అమ్మాయిలకు మాత్రమే నాలుగు వేల రూపాయల ఖరీదు చేసే గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ను నివారించే ఈ టీకాను ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందని దీని గురించి అందరికీ తెలియజేయాలని సమావేశంలో పాల్గొన్న వారిని కోరారు. ఈ టీకాను అన్ని విధాల పరీక్షలు జరిపి 96% సక్సెస్ రేటు తో కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వచ్చిందని , దీనిని ఈ వయసు వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని గత నెల 28వ తారీఖున దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాజస్థాన్ రాష్ట్రం అజ్మీర్ లో మరియు మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయవాడలో ప్రారంభించారని తెలియజేశారు. జిల్లాలో దాదాపు 30 వేల మందికి టీకా వేయటానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ పాల్గొని మాట్లాడుతూ. మనలో రోగ నిరోధక శక్తిని పెంపొందించుకోవడానికి అవసరమైన టీకాలు , మందులు మనం అవసరం మేరకు వాడాలని తెలుపుతూ కోవిడ్-19 సమయంలో రోగ నిరోధకానికి గాను టీకాలు మనం తీసుకున్నామని గుర్తు చేశారు. అలాగే ఈ గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ ను నివారించడానికి అన్ని వైద్య పరీక్షలు జరిగిన తర్వాత తీసుకుని వచ్చిన ఈ టీకాను అమ్మాయిలు సరియైన వయసులో తీసుకోవలసిన అవసరం ఉన్నదని కావున తప్పక తీసుకొని తమ ఆరోగ్యాన్ని రక్షించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ భాస్కర్ మాట్లాడుతూ... ఈ టీకా ఒక డోస్ మాత్రమే వేయించుకోవాలని , ఈ టీకాను పాఠశాలలో వేయరని కేవలం ప్రభుత్వ ఆసుపత్రిలోనే కేవలం ఆ వయసు వారికి మాత్రమే ఉచితంగా వేయడం జరుగుతుందని , జిల్లాలో దాదాపు 30 వేల మందికి టీకా వేయడం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలియజేశారు. ఈ సమావేశానికి జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ ఉమ , ఆసుపత్రి సిబ్బంది మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# బ్యాంకర్లు విరివిగా రుణాలు మంజూరు చేయాలి

### జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్




కర్నూలు, నంది పత్రిక....బ్యాంకర్లు విరివిగా రుణాలు మంజూరు చేయాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ బ్యాంకర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో బ్యాంకర్లకు సంబంధించిన డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ సమావేశాన్ని జాయింట్ కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి క్రాప్ లోన్స్, అగ్రికల్చర్ టర్మ్ లోన్స్ ఇవ్వడంలో పురోగతి బాగానే సాధించారన్నారు. కానీ , అగ్రికల్చర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కు సంబంధించి 27 శాతం మాత్రమే రుణాలు మంజూరు చేశారని, గ్రామాల్లో వ్యవసాయ పరికరాలు అవసరమైన రైతులను గుర్తించి వారికి లోన్ లు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రెన్యూవబుల్ ఎనర్జీ కి సంబంధించి కూడా 22 శాతం మాత్రమే రుణాలు ఇచ్చారని, రుణాలు మంజూరు చేసి రెన్యూవబుల్ ఎనర్జీని ప్రోత్సహించాలని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఎంఎస్ఎంఈ లకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, ధనలక్ష్మి బ్యాంక్, ఫెడరల్ బ్యాంక్ నిర్దేశించిన లక్ష్యాల సాధనలో వెనుకబడి ఉన్నాయని, లక్ష్యం మేరకు రుణాలు మంజూరు చేయాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత బ్యాంక్ వారిని ఆదేశించారు..జిల్లా అభివృద్ధిలో పాడి పరిశ్రమ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. పశు సంవర్ధక శాఖ మరియు డీఆర్డీఏ అధికారులు సమన్వయంతో పని చేసి స్వయం సహాయక సంఘాల మహిళలను ప్రోత్సహిస్తూ పాడి, గొర్రెల పెంపకం, కోళ్ల పెంపకం వంటి జీవనోపాధి కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలన్నారు. సంబంధిత కార్యక్రమాలకు అవసరమైన రుణాలను బ్యాంకులు ప్రాధాన్యతతో మంజూరు చేయాలని జాయింట్ కలెక్టర్ బ్యాంకర్లను ఆదేశించారు. కౌలు రైతులకు రుణాలు మంజూరు చేయడం లో వెనుక బడి ఉన్నారని, ఈ అంశంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోని రుణాలు మంజూరు చేయించాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.. కింద పెండింగ్ లో ఉన్న పెండింగ్ లో ఉన్న దరఖాస్తులకు త్వరితగతిన రుణాలు మంజూరు చేయాలని జేసీ బ్యాంక్ అధికారులను ఆదేశించారు. పథకం కింద జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. చేనేతలకు ఇచ్చే ముద్ర రుణాలను మరింత పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యా రుణాల విషయంలో బ్యాంకుల పనితీరు మెరుగుపరచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పి.ఎమ్. సూర్యఘర్ కి సంబంధించి పెండింగ్ లో ఉన్న దరఖాస్తుదారులకు త్వరితగతిన రుణాలు మంజూరు చేయాలని జాయింట్ కలెక్టర్ బ్యాంక్ అధికారులను ఆదేశించారు. అదే విధంగా వివిధ శాఖల ద్వారా సబ్మిట్ చేసిన డెఫ్ అకౌంట్ లను యాక్టివేట్ చేయడంలో బ్యాంక్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, త్వరితగతిన యాక్టివేట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ తెలిపారు. సమావేశంలో ఎల్ డి ఎం రామచంద్ర రావు, ఆర్బిఐ లీడ్ బ్యాంక్ ఆఫీసర్ రామకృష్ణ , నాబార్డ్ డీడీఎం సుబ్బారెడ్డి, కెనరా బ్యాంక్ డివిజనల్ మేనేజర్ గౌతమ్, సిబిఆర్ ఎస్ ఈ టి ఐ డైరెక్టర్ పుష్ప కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, పశుసంవర్ధక శాఖ అధికారి హేమంత్ కుమార్, దళిత ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ కోఆర్డినేటర్ దిలీప్ ,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు..



# సావిత్రిబాయి పూలే ఆశయాలను విద్యార్థినులు ఆచరించాలి

### కేజీబీవీ ప్రిన్సిపల్ లక్ష్మీదేవి




మద్రిపాడు మార్చి 10నంది పత్రిక : సావిత్రిబాయి పూలే భారత మహిళా విద్యకు మార్గదర్శకురాలుభారతదేశంలో మహిళా విద్యకు తొలి దీపం వెలిగించిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే. సమాజంలో మహిళలకు విద్య అందని కాలంలో ఆమె ధైర్యంగా ముందడుగు వేసి బాలికల విద్యకు బాటలు వేసిన గొప్ప సంస్కర్తగా చరిత్రలో నిలిచారు.

**జీవిత చరిత్ర** సావిత్రిబాయి పూలే 1831 జనవరి 3న మహారాష్ట్ర రాష్ట్రంలోని నాయగావ్ గ్రామంలో జన్మించారు. చిన్న వయసులోనే ఆమెకు జ్యోతిరావు పూలేతో వివాహం జరిగింది. ఆ సమయంలో మహిళలకు చదువు చెప్పడం అనేది సమాజంలో అంగీకరించబడని విషయం. అయితే భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో ఆమె విద్యను అభ్యసించారు. విద్యపై ఆసక్తి పెంచుకున్న సావిత్రిబాయి పూలే, సమాజంలో వెనుకబడిన వర్గాలకు ముఖ్యంగా బాలికలకు చదువు అందించాలనే సంకల్పంతో ముందుకు వచ్చారు. 1848లో పూణేలో బాలికల కోసం తొలి పాఠశాలను ప్రారంభించారు. ఇది భారతదేశంలో బాలికల విద్యకు పునాది వేసిన చారిత్రక ఘట్టంగా గుర్తించబడింది.

**మహిళా విద్య కోసం పోరాటం** ఆ రోజుల్లో బాలికలకు చదువు చెప్పడం సమాజంలో తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంది. పాఠశాలకు వెళ్లే సమయంలో సావిత్రిబాయి పూలేపై కొంతమంది రాళ్లు, మట్టి విసిరేవారు. అయినప్పటికీ ఆమె వెనుకడుగు వేయకుండా తన సేవలను కొనసాగించారు. సమాజంలోని పేదలు, దళితులు, అనాధలు, విధవలు వంటి అణగారిన వర్గాల కోసం ఆమె అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. మహిళలకు స్వాభిమానంతో జీవించేందుకు విద్యే మార్గమని ఆమె విశ్వసించారు.

**సమాజ సేవ** సావిత్రిబాయి పూలే కేవలం ఉపాధ్యాయురాలు మాత్రమే కాకుండా గొప్ప సామాజిక సంస్కర్త కూడా. బాల్య వివాహాలు, కుల వివక్ష, మహిళలపై జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాటం చేశారు. విధవలకు ఆశ్రయం కల్పించేందుకు ఆశ్రమాలను కూడా స్థాపించారు. 1897లో మహమ్మారి వ్యాధి వ్యాప్తి సమయంలో బాధితులకు సేవలు చేస్తూ ఆమె స్వయంగా వ్యాధికి గురై మరణించారు. ప్రజాసేవలోనే ఆమె జీవితాన్ని అర్పించారు.

**ఆమె విశిష్టత** భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా గుర్తింపు బాలికల విద్యకు పునాది వేసిన మహనీయురాలు సమాజంలో సమానత్వం కోసం పోరాడిన సామాజిక సంస్కర్త అణగారిన వర్గాల అభివృద్ధికి కృషి చేసిన నాయకురాలు

**మహిళా సాధికారతకు మార్గదర్శకురాలు**

**ముగింపు** సావిత్రిబాయి పూలే జీవితమంతా మహిళా విద్య, సమానత్వం, సామాజిక న్యాయం కోసం అంకితం అయింది. ఆమె చేసిన సేవలు భారత సమాజానికి చిరస్మరణీయమైనవి. మహిళలు చదువుకుని స్వాభిమానంతో జీవించాలనే భావనను సమాజంలో నాటిన గొప్ప వ్యక్తిత్వం సావిత్రిబాయి పూలే. ఆమె జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం.

# బ్యాంక్ పేరుతో వచ్చే అనుమానాస్పద కాల్స్ లేదా మెసేజీలను నమ్మవద్దు



### జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్

కర్నూలు, నంది పత్రిక.....బ్యాంక్ పేరుతో వచ్చే అనుమానాస్పద కాల్స్ లేదా మెసేజీలను నమ్మవద్దని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రజల్లో డిజిటల్ లావాదేవీలపై అవగాహన పెంపొందించేందుకు గాను మార్చి 9 నుండి 13 వరకు నిర్వహించనున్న డిజిటల్ పేమెంట్స్ అవగాహనకు సంబంధించి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (=దీ×) తయారు చేసిన ప్రజా అవగాహన పోస్టర్లను జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ డిజిటల్ చెల్లింపులు వేగవంతంగా, సురక్షితంగా ఉండే విధానమని అయితే ప్రజలు ఞూ వివరాలు ఎవరితోనూ పంచుకోకూడదన్నారు. బ్యాంక్ పేరుతో వచ్చే అనుమానాస్పద కాల్స్ లేదా మెసేజీలను నమ్మవద్దన్నారు. సైబర్ మోసాల నుండి రక్షణ కోసం అధికారిక బ్యాంకింగ్ యాప్స్ మరియు నమ్మకమైన వెబ్సైట్ల ద్వారానే లావాదేవీలు చేయాలని జాయింట్ కలెక్టర్ ప్రజలకు సూచించారు. అనుమానాస్పద లావాదేవీలు గమనించిన వెంటనే బ్యాంక్ లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలన్నారు.

గ్రామీణ ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి సంబంధిత కార్యక్రమం ద్వారా ప్రజల్లో డిజిటల్ లావాదేవీలపై అవగాహన పెంపొందించాలని బ్యాంక్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎల్ డి ఎం రామచంద్ర రావు, ఆర్బిఐ లీడ్ బ్యాంక్ ఆఫీసర్ రామకృష్ణ , నాబార్డ్ డీడీఎం సుబ్బారెడ్డి, కెనరా బ్యాంక్ డివిజనల్ మేనేజర్ గౌతమ్, సిబిఆర్ ఎస్ ఈ టి ఐ డైరెక్టర్ పుష్ప కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు..

# జిల్లా అభివృద్ధికి అవసరమైన రంగాలకు బ్యాంకులు సమర్థవంతంగా రుణాలు అందించాలి

### జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్

**కర్నూలు, నంది పత్రిక.....**జిల్లా అభివృద్ధికి అవసరమైన రంగాలలో బ్యాంకులు సమర్థవంతంగా రుణాలు అందించి రైతులు, వ్యాపారులు, యువత మరియు ఇతర లబ్ధిదారులకు ప్రయోజనం చేకూర్చాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ తెలిపారు.మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో నాబార్డు వారు 202627 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూపొందించిన పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ పుస్తకాన్ని జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయం, పరిశ్రమలు మరియు ఇతర ప్రాధాన్య రంగాల అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ రూపొందించిన 2026-27 ఆర్థిక సంవత్సరపు పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ (గ్రూప్) పుస్తకాన్ని ఈరోజు ఆవిష్కరించడం జరిగిందన్నారు. జిల్లాలోని వివిధ రంగాలలో ఉన్న అభివృద్ధి అవకాశాలను విశ్లేషించి, వాటి ఆధారంగా బ్యాంకులు అందించగల రుణ సామర్థ్యాన్ని ఈ నివేదికలో అంచనా వేశారన్నారు.

**రంగాల వారీగా రుణ అంచనాల వివరాలు:-**

2026-27 ఆర్థిక సంవత్సరానికి జిల్లా మొత్తం ప్రాధాన్య రంగాల రుణ సామర్థ్యాన్ని రూ.14,740.65 కోట్లుగా (రూ. 14,74,065 లక్షలు) నాబార్డ్ అంచనా వేసిందన్నారు. దీనిలో ప్రధాన వాటా వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయన్నారు.వ్యవసాయం మరియు అనుబంధ రంగాలకు రూ. 9,283.49 కోట్లుగా (9,28,349.65 లక్షలు)సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు (మీఎస్ఎంఈ) లకు రూ.3,653.62 కోట్లుగా (రూ.3,65,362.50 లక్షలు)విద్యా రుణాలు రూ. 203.17 కోట్లుగా (రూ. 20,317.50 లక్షలు)గృహ నిర్మాణ రుణాలు రూ. 287.98 కోట్లుగా (రూ. 28,798.00 లక్షలు)పునరుత్పాదక ఇంధన రంగం రూ 96.20 కోట్లుగా (రూ. 9,620.94 లక్షలు)సామాజిక మౌలిక వసతులు రూ. 13.12 కోట్లుగా (రూ. 1,312.00 లక్షలు)ఎగుమతి రుణాలు రూ. 1.80 కోట్లుగా (రూ. 180.00 లక్షలు)ఇతర రంగాలు




రూ. 1201.25 కోట్లుగా (రూ.1,20,125.00 లక్షలు) ఈ నివేదిక ఆధారంగా,

జిల్లాలోని బ్యాంకులు మరియు ప్రభుత్వ శాఖల సమన్వయంతో 2026 ఏప్రిల్ నెలలో 202627 ఆర్థిక సంవత్సరానికి జిల్లా క్రెడిట్ ప్లాన్ ను నాబార్డు వారు రూపొందించారన్నారు..కార్యక్రమంలో ఎల్ డి ఎం రామచంద్ర రావు, ఆర్బిఐ లీడ్ బ్యాంక్ ఆఫీసర్ రామకృష్ణ , నాబార్డ్ డీడీఎం సుబ్బారెడ్డి, కెనరా బ్యాంక్ డివిజనల్ మేనేజర్ గౌతమ్, సిబిఆర్ ఎస్ ఈ టి ఐ డైరెక్టర్ పుష్ప కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు..

## సావిత్రి భాయ్ కి ఘననివాళి

### అర్పించిన మెడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ధినేష్ బాబు



**బేతంచెర్ల మార్చి 10 (నంది పత్రిక ).** స్థానిక పాణ్యం మండల పరిదిలోని ఎపి మెడల్ స్కూల్ లో జ్యోతి రావు పూలే కి సావిత్రి భాయ్ కి వర్ధంథి సందర్బంగా వారికీ పూల మాలాలు వేసి ఘన నివాలిలు అర్పించారు. అనంతరం ఎపి. మెడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ధినేష్ బాబు రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ జిల్లా నాయకులు బాలకృష్ణ నాయక్ లు మాట్లాడుతు సావిత్రి భాయ్ భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య. కుల మత భేదాలకు అతీతంగా,సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి అని అన్నారు. అలగే ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్య పడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్ట మొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించింది. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసింది. సమాజంలోని కులతత్వం, పురుషాధిక్య ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు. కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు. పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి. అని అన్నారు.అంతే కాకుండా ఇప్పుడు విద్యార్థిని, విద్యార్థులు వారిని స్ఫూర్తిగా తిసుకుని, వారి బంగారు భవిష్యత్ కు బాటలు వేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో స్కూల్ టిచర్స్ అలాగే విద్యార్థులు పాల్గొన్నారు.


## ఆర్ బుక్కాపురంలో శ్రీ పెద్దమ్మ అమ్మ వారి దేవర మహోత్సవం.



**బేతంచెర్ల మార్చి 10 ( నంది పత్రిక ).** శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ దేవర మహోత్సవము నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం లోని ఆర్. బుక్కాపురం గ్రామము నందు స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం పాల్గుణ బహుళ అష్టమి 11 వ తేది బుధవారం తెల్లవారు జామున 2 గంటల 15 నిమిషముల నుండి 3 గంటల 25 నిమిషముల వరకు శుభ లగ్నము నందు శ్రీ పెద్దమ్మ దేవర మహోత్సవము గ్రామ పెద్దలు, ప్రజలందరూ కలిసి నిర్వహించు చున్నామని ఆర్. బుక్కాపురం గ్రామ సర్పంచ్ తలారి నాగరాజు తెలిపారు. మంగళ వారం రాత్రి నుండే జరుగు పూజా కార్యక్రమాలు నిర్వహింతురు గనుక,బంధు మిత్రులు మంగళవారం బుక్కాపురం చేరుకోవాలని,11/3/2026 బుధవారం విందు కార్య క్రమాలు జరుగునని, ఆందరూ ఆహ్వానితులే,కనుక ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీ పెద్దమ్మ అమ్మ వారికి పాత్రులై మా ఆదిత్యమును స్వికరించ వలయునని గ్రామ సర్పంచ్ తలారి నాగరాజు కోరారు.

## ఆర్ బుక్కాపురం లో వైభవంగా గ్రామ దేవతల ఉత్సవాలు

### హాజరైన మాజీ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి.



**బేతంచెర్ల మార్చి 10 ( నంది పత్రిక).** నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం పరిధిలోని ఆర్ బుక్కాపురం గ్రామంలో మంగళవారం గ్రామ దేవతల దేవర మహోత్సవం ఘనంగా ప్రారంభమైంది.మంగళవారం ప్రారంభ మైన శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ అమ్మ వారి ఉత్సవానికి ఎపి.రాష్ట్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే నాగమల్ల కుంట గ్రామంలో వైసీపీ నాయకులు ఎద్దుల మధుమోహన్ రెడ్డి, ఎద్దుల మహేశ్వర రెడ్డి మొక్కుబడి కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ మంత్రి బుగ్గన తో పాటు బేతంచెర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బుగ్గన నాగభూషణం రెడ్డి, కొత్త పల్లె & ఆర్ బుక్కాపురం ఎంపీటీసి కె. మునేశ్వర రెడ్డి,వైసిపి సీనియర్ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల మాజీ డైరెక్టర్ బాబు రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ ముర్తు జావలి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఖాజా హుస్సేన్, జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారామ చంద్రుడు, జిల్లా అధికార ప్రతినిధి పుసులూరు మురళీకృష్ణ, వైస్ ఎంపీపి రంగస్వామి, మండల కన్వీనర్ కుంచా తిరుమలేశ్వర్ రెడ్డి,టౌన్ కన్వీనర్ షేక్ పిట్టల జాకీర్ హుస్సేన్, వైసీపీ నాయకులు బొల్లవరం శ్రీనాథ్ రెడ్డి, మనుమోహన్ రెడ్డి, టౌన్ ఉపాధ్యక్షులు అడపాల తిరుమలేష్, బుక్కాపురం గ్రామ నాయకులు అధిక సంఖ్యలోప్రజలు పాల్గొన్నారు.



## కౌమార దశలో పోషణ:

### డాక్టర్ ఆంజనేయులు నాయక్



**శిరివెళ్ల :- (నంది పత్రిక)** పదవ తేదీ మంగళవారం నాడు స్థానిక ఆసుపత్రి నందు జరిగిన ఆశా కార్యకర్తల సమావేశంలో కౌమార దశలో పోషణ గురించి డాక్టర్ ఆంజనేయులు నాయక్ మాట్లాడారు. కౌమారదశ అనేది శారీరక, మానసిక మరియు సామాజిక మార్పులు వేగంగా జరిగే కీలక సమయమని ఈ సమయంలో సరైన పోషకాహారం తీసుకోవడం భవిష్యత్తు ఆరోగ్యానికి పునాది వేస్తుందన్నారు. కౌమార దశలో అవసరమైన ముఖ్యమైన పోషకాలు మరియు వాటి ప్రాముఖ్యత గురించి మాట్లాడారు.

**కౌమార దశలో ముఖ్యమైన పోషకాలు**

**పిండి పదార్థాలు :** శరీరానికి అవసరమైన ప్రధాన శక్తి వనరు ఇవే. కిశోర ప్రాయంలో శారీరక శ్రమ ఎక్కువగా ఉంటుంది కాబట్టి తగినంత శక్తి అవసరం.

**వనరులు:** తృణధాన్యాలు (బియ్యం, గోధుమలు, జొన్నలు), చిరుధాన్యాలు, బంగాళదుంపలు.

మాంసకృత్తులు ఈ దశలో ఎముకలు, కండరాలు మరియు కణజాలాల పెరుగుదల వేగంగా జరుగుతుంది. శరీర నిర్మాణానికి ప్రోటీన్లు ఎంతో అవసరం.

**వనరులు:** పప్పుధాన్యాలు, గుడ్లు, మాంసం, చేపలు, సోయా మరియు పాలు.

కొవ్వు పదార్థాలు. మెదడు అభివృద్ధికి మరియు హార్మోన్ల సమతుల్యతకు ఆరోగ్యకరమైన కొవ్వులు అవసరం. అయితే, జంక్ ఫుడ్ ద్వారా వచ్చే కొవ్వులకు దూరంగా ఉండాలి.

**వనరులు:** బాదం, వాల్‌నట్స్, వేరుశనగలు మరియు నెయ్యి. విటమిన్లు మరియు ఖనిజ లవణాల పెరుగుతున్న వయస్సులో కొన్ని ప్రత్యేక ఖనిజ లవణాల అవసరం ఎక్కువగా ఉంటుంది:

**పోషకం ప్రాముఖ్యతలభించే వనరులు** కాల్షియం ఎముకలు మరియు పళ్ళ బలానికి పాలు, పెరుగు, ఆకుకూరలు, రాగులు ఇనుము (×తీశీఅ) రక్తహీనతను నివారించడానికి (ముఖ్యంగా బాలికల్లో) బెల్లం, వేరుశనగలు, కాలేయం, మునగాకువిటమిన్ ఎ. కంటి చూపు మరియు రోగనిరోధక శక్తికి క్యారెట్, బొప్పాయి, ఆకుకూరలువిటమిన్ సి చర్మ ఆరోగ్యం మరియు గాయాలు మానడానికి నిమ్మ, ఉసిరి, జామ, టమోటా అని తెలిపారు.

**నీరు:** రోజుకు కనీసం 8-10 గ్లాసుల నీరు త్రాగాలి. ఇది శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉంచుతుందన్నారు **జంక్ ఫుడ్ వద్దు:** చిప్స్, కూల్ డ్రింక్స్, పిజ్జా వంటి ఫాస్ట్ ఫుడ్స్ ఊబకాయానికి దారితీస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ అధికారి రామ్మోహన్ రెడ్డి పిహెచ్ఎన్ సరస్వతి సూపర్వైజర్ రవికిషోర్ ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## "ఇంటర్ స్టేట్ అథ్లెటిక్ పోటీల్లో" కేఎంసి అథ్లెటిక్స్ ప్రతిభ..



**కర్నూలు నంది పత్రిక....**ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఆద్వర్యం లో కాకినాడ మెడికల్ కాలేజీ యందు ఈనెల 5,6 తేదీల్లో నిర్వహించిన ఇంటర్ స్టేట్ అథ్లెటిక్ పోటీల్లో కర్నూల్ మెడికల్ కాలేజీ విద్యార్థులు జావలిన్ త్రో (ప్రేమ్ రాజ్),డిస్క్ త్రో(ప్రేమ్ రాజ్)లలో స్టేట్ సెకండ్ ప్రైజ్, షాట్ పుట్ లో(ప్రేమ్ రాజ్) థర్డ్ ప్రైజ్,5ఎఎ రన్నింగ్ లో ( లక్ష్మీ నరసింహ) 3 వ స్థానం సాధించడం జరిగింది. మెడికల్ కాలేజీ విద్యార్థులు చదువులతో పాటు ఆటల పోటీల్లో కూడా చక్కటి ప్రతిబ కనపరచడం పట్ల గెలుపొందిన విద్యార్థులకు మరియు స్పోర్ట్స్ కమిటీ సభ్యులకు, ఫిజికల్ డైరెక్టర్ లకు కాలేజీ ప్రిన్సిపల్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ కమిటీ వైస్ చైర్మన్ డా. విద్యాసాగర్, సబ్యులు డా. శంకర్,డా. ప్రవీణ, లెక్చరర్ సురేష్ పాల్గొన్నారు.

## "కర్నూలు మెడికల్ కాలేజీలో వాక్‌థాన్"




### మహిళలు మల్టీ టాలెంటెడ్.. ఏ డి.యం.ఈ & మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్. డా. కె. చిట్టి నరసమ్మ.

**కర్నూలు నంది పత్రిక....** అంతర్జాతీయ మహిళా దినోత్సవం 2026 సందర్భంగా కర్నూలు మెడికల్ కాలేజీలో మహిళల సాధికారత, సమానత్వం మరియు మహిళల గౌరవాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో మంగళవారం మెడికల్ కాలేజీ యందు వాక్‌థాన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ పిలుపు మేరకు అనే అంశంతో ఈ కార్యక్రమం చేపట్టారు. మహిళల సాధికారత, సమాజంలో వారి పాత్ర, సమాన హక్కులపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ మరియు అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ కె. చిట్టి నరసమ్మ మాట్లాడుతూ మహిళలు కుటుంబం నుండి దేశ నిర్మాణం వరకు ప్రతి రంగంలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. మహిళలకు సమాన అవకాశాలు, గౌరవం మరియు భద్రత కల్పించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. మహిళల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం మరియు వారి సామర్థ్యాన్ని వెలికితీయడం ద్వారా సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని ఆమె అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం వంటి సందర్భాలు మహిళల సమస్యలపై చర్చించడానికి, అవగాహన పెంపొందించడానికి మంచి వేదికగా నిలుస్తాయని ప్రిన్సిపాల్ అభిప్రాయపడ్డారు.ఈ వాక్‌థాన్‌లో వైద్య విద్యార్థులు, అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహిళల హక్కులు, సమానత్వం మరియు గౌరవం గురించి నినాదాలు చేస్తూ కాలేజీ ప్రాంగణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. రేణుకాదేవి, పాథాలజీ విభాగాధిపతి డాక్టర్ బాలేశ్వరి, డిప్యూటీ సూపరింటెంట్. డా. లక్ష్మీ, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ డాక్టర్ అరుణ, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా. పుష్పలత, డా వైష్ణవి, డా. ప్రసన్న రాణి, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, మెడికల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## పంట నమోదు వివరాలను సరిచేసుకునే అవకాశం



**వెలుగోడు, మార్చి 10 (నంది పత్రిక):**రబీ 202526 సంవత్సరానికి సంబంధించి వెలుగోడు మండలంలో సుమారు 23,400 ఎకరాల్లో పంట నమోదు చేసినట్లు మండల వ్యవసాయ అధికారి స్వాతి తెలిపారు. ఆమె మాట్లాడుతూ మార్చి 14వ తేదీ లోపు తప్పనిసరిగా పరిశీలించాలని సూచిస్తూ పంట వివరాలలో తప్పులు లేదా సవరణలు ఉంటే గ్రీవెన్స్ రూపంలో దరఖాస్తు చేసుకుని సరిచేసుకునే అవకాశం ఉంది. ఈ ప్రక్రియ ముగిసిన తర్వాత మార్చి 15వ తేదీ న ఈ-పంట తుది జాబితా విడుదల చేయనున్నట్లు చెబుతూ రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పంట వివరాలను సరిచేసుకోవాలని ఆమె తెలిపారు.

# భవిష్యత్తు ఆరోగ్యానికి భద్రత - గర్భాశయ క్యాన్సర్ నివారణ టీకాలు





## జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా

నంద్యాల బ్యూరో, మార్చి 10(నంది పత్రిక):- 9 నుండి 14 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలకు హెచ్ పి హెచ్ (హ్యూమన్ పంపిల్లోమా వైరస్ ) టీకా వేయించడం ద్వారా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను పూర్తిగా నివారించవచ్చని జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి గణియా తెలిపారు. మంగళవారం నంద్యాల పట్టణంలోని గాంధీనగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణ వ్యాక్సినేషన్ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలికలకు చిన్న వయస్సులోనే హెచ్ పి ఓ టీకా వేయించడం ద్వారా భవిష్యత్తులో వచ్చే గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ప్రమాదాన్ని పూర్తిగా నివారించవచ్చన్నారు. అందువల్ల 9 నుండి 14 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలందరికీ ఈ టీకా తప్పనిసరిగా అందేలా ఆరోగ్య శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ విషయంపై తల్లిదండ్రులకు విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మానవ శరీరానికి సహజసిద్ధంగా ఉండే వ్యాధి నిరోధక శక్తి గురించి వివరించిన కలెక్టర్, పుట్టినప్పటి నుంచి తల్లి పాల ద్వారా లభించే సహజ రోగనిరోధక శక్తితో పాటు, టీకాల ద్వారా ఏర్పడే సంపాదిత రోగనిరోధక శక్తి ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. చిన్నతనం నుంచే ఆశా కార్యకర్తలు, ఏ ఎన్ ఎం ల ద్వారా అందించే టీకాలను సకాలంలో వేయించుకోవడం వల్ల భవిష్యత్తులో అనేక వ్యాధులను నివారించవచ్చన్నారు. జలుబు, దగ్గు వంటి అంటువ్యాధులతో పాటు మధుమేహం, రక్తపోటు, క్యాన్సర్, కిడ్నీ సమస్యల వంటి దీర్ఘకాలిక వ్యాధుల పట్ల కూడా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎన్సీడీ 4.0 సర్వే ద్వారా ప్రతి ఇంటి ఆరోగ్య వివరాలను సేకరించి ప్రజల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకునే ప్రయత్నం జరుగుతోందని తెలిపారు. దీర్ఘకాలిక వ్యాధుల గుర్తింపుకు సంబంధించి నిర్వహిస్తున్న ఎన్సీడీ 4.0 సర్వేను పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. సచివాలయం పరిధిలోని ప్రతి కుటుంబానికి సంబంధించిన ఆరోగ్య సమాచారం ఏ ఎన్ ఎం ల వద్ద అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. గ్రామాల్లో ఎవరైనా అనారోగ్యంతో బాధపడుతున్నా లేదా బయట నగరాల్లో చికిత్స పొందుతున్నా వారి వివరాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

ఆశా కార్యకర్తలు, ఏ ఎన్ ఎం లు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలు, మందులు ప్రతి రోగికి అందుతున్నాయో లేదో నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. సేకరించిన ఆరోగ్య వివరాలను వెంటనే ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. వ్యాధులు సోకిన తర్వాత చికిత్స చేయడం కంటే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత ముఖ్యమని కలెక్టర్ తెలిపారు. చిన్నతనం నుంచే పిల్లలకు అవసరమైన అన్ని రకాల టీకాలను సకాలంలో వేయించడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చన్నారు. జిల్లాలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆ లక్ష్య సాధనలో క్షేత్రస్థాయి ఆరోగ్య సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా. వెంకటరమణ, డిసిహెచ్ఎస్ డా. శ్రీదేవి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. సుదర్శన్, ఇతర వైద్యాధికారులు, ఏ ఎన్ ఎం లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# జూపాడుబంగ్లా ఎంపీపీగా మిద్దె నీలమ్మ ప్రమాణ స్వీకారం





జూపాడు బంగ్లా మార్చి 10 (నంది పత్రిక ) జూపాడుబంగ్లా మండల ఎంపీపీగా పారుమంచాల ఎంపీటీసీ మిద్దె నీలమ్మను ఎంపీటీసీ లు మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారి మండల ప్రత్యేక అధికారి నాగరాజ రావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు గిత్త జయసూర్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వం అని నూతంగా ఎంపీపీగా ఎన్నికైన నీలమ్మ మండల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. గత వైసిపి కి చెందిన ఎంపీపీ మండల అభివృద్ధికి సహకరించి ఉంటే అవిశ్వాస తీర్మానం పెట్టాల్సిన అవసరం ఉండేది కాదని తెలిపారు.నూతన ఎంపీపీ రానున్న రోజుల్లో జూపాడు బంగ్లా మండల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం పై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా మండల అభివృద్ధికి తన వంతు కృషి చేయాలని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మండల కన్వీనర్ మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి, జూపాడు బంగ్లా మండల కన్వీనర్ గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్ల యాదవ్, కేసీ కెనాల్ చైర్మన్ కట్టా పరమేశ్వర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ పిక్కిలి శ్రీనివాసులు, తర్తూరు దేవాదాయ కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి, చల్లా శివరామిరెడ్డి, మాజీ సర్పంచ్ సుధాకర్, జంగాల పెద్దన్న, లింగాపురం వేణుగోపాల్ రెడ్డి, రవికుమార్ యాదవ్,తర్తూరు రమణారెడ్డి, తుడిచెర్ల సత్యం, జి నాగిరెడ్డి లింగాపురం,నల్లబోతుల రాముడు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు ప్రసన్నారెడ్డి, మరియు ఎంపీటీసీలు వెంకట రవణమ్మ, డి. నాగమణి, మోతే వెంకటమ్మ,సంటిగారి కృపాకర్, గుండ్రెడ్డి సుజాత, కురువ సుజాత, మరియు మండల నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్యానికి చేరువలో పన్ను వసూళ్లు



బండి ఆత్మకూరు నంది పత్రిక మార్చి 10: అనుకున్న లక్ష్యానికి ఇంటి పన్నులు వసూలు చేయడంలో అధికారులు సఫలీకృతమవుతున్నారు. ఈ నెల 15వ తేదీలోగా అన్ని గ్రామ పంచాయతీలలో వంద శాతం పన్నులు వసూలు చేయాలని అధికారులు లక్ష్యంగా నిర్ణయించారు. ఈ మేరకు పంచాయతీ కార్యదర్శులు పన్నువసూళ్లలో మునిగితేలుతున్నారు. మండల స్థాయి అధికారులు సైతం గ్రామాలలో పర్యటిస్తూ కార్యదర్శులను అప్రమత్తం చేస్తున్నారు. మంగళవారం ఎంపీడీవో గాయత్రి సంతజూటూరు గ్రామ సచివాలయం సందర్శించి పన్ను వసూళ్లను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. డిప్యూటీ ఎంపీడీవో అన్నం పురుషోత్తం ఈర్నపాడు గ్రామాన్ని సందర్శించారు. ఈర్నపాడు గ్రామం తో పాటు కడమల కాలువ గ్రామపంచాయతీలకు కార్యదర్శులు లేకపోవడంతో ఇంచార్జి కార్యదర్శులు పన్ను వసూళ్లను నెట్టుకొస్తున్నారు. ఈ రెండు గ్రామాలు సమస్యత్మకాలు అయినప్పటికీ పన్ను వసూళ్లలో మాత్రం అధికారులు తెలివిగా వ్యవహరిస్తూ రెండు గ్రామాలలో అనుకున్న లక్ష్యం మేరకు పన్ను వసూళ్ల ను చేయడంలో సఫలీకృతులయ్యారు. కడమ కాలువ గ్రామ పంచాయతీకి ఇన్చార్జిగా చక్రధర్ వ్యవహరిస్తుండటంతో పాటు, వసూళ్లలో ఆయనకు సహాయకుడిగా బి కోడూరు పంచాయతీ కార్యదర్శి రామగోపాల్ రెడ్డి సహకారం అందించారు



## ఘనంగా "మెన్ కుకింగ్ "సంబరాలు...



కర్నూలు నంది పత్రిక...... అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మార్చి ఒకటి నుంచి 20వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ఒక్కో రోజు ఒక్కో వినూత్న కార్యక్రమంతో మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా పదవ రోజైన మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మహిళా శిశుసంక్షేమ శాఖ ఆలయంలో మెన్ కుకింగ్ కార్యక్రమాన్ని ఐసిడిఎస్ పిడి విజయ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రాజెక్ట్ కార్యాలయంలో పురుషులందరూ వంట వండడం వినూత్నంగాను మరియు ఉత్సాహంగాను కొనసాగింది. రోజువారి మహిళల పనుల్లో పురుషుల భాగస్వామ్యాన్ని పెంచి తద్వారా మహిళా సాధికారతకు దోహదపడాలని ఈ సందర్భంగా తమ శ్రేణులకు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పిడి కార్యాలయ సీనియర్ సహాయకులు సురేష్ రెడ్డి, సతీష్ , ఈవో రాజేశ్వరి, డిసి బాలు ,వన్ స్టాప్ సెంటర్ మేరీ స్వర్ణలత, డి సి పి ఓ శారద,జూనియర్ సహాయకులు గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా స్థాయి సైన్స్ వారోత్సవాల్లో బేతంచెర్ల మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ.

### ప్రిన్సిపాల్ టి. మరియ దాసు



బేతంచెర్ల మార్చి 10 ( నందిపత్రిక ). బేతంచెర్ల మండలం గోరుమానుకొండ గ్రామ పరిధిలోగల ఎపి.మోడల్ స్కూల్ విద్యార్థులు, నంద్యాలలో జరిగిన జిల్లా స్థాయి సైన్స్ వారోత్సవాల్లోని నాలుగు విభాగాల్లో, అద్భుత ప్రతిభను ప్రదర్శించారు. నేటితరం సైన్స్ అండ్ టెక్నాలజీకి సంబంధించిన డిబేట్ కాంపిటీషన్ లో 8వ.తరగతికి చెందిన సాయి దత్త మొదటి బహుమతిని, ప్రపంచ మహిళా శాస్త్రవేత్తలు వారి ప్రత్యేకతలు అనే అంశంపై జరిగిన క్విజ్ కాంపిటీషన్ లో 8.వ.తరగతి చదివిన అబ్దుల్ రహీం ద్వితీయ బహుమతిని, నిత్య జీవితంలో సైన్స్ అండ్ టెక్నాలజీ ఆవశ్యకత, దాని పరిణామాలు అనే అంశంపై జరిగిన సెమినార్ విభాగంలో, 8.వ.తరగతి చెందిన అబ్దుల్ అజీమ్ ద్వితీయ బహుమతిని, శాస్త్ర సాంకేతిక రంగానికి సంబంధించిన పోస్టర్ మేకింగ్ విభాగంలో 8.వ. తరగతి చెందిన మధు బాబు ద్వితీయ బహుమతిని పొందారు. ఉపాధ్యాయులకు జరిగిన జిల్లా స్థాయి డిబేట్ కాంపిటీషన్ లో, బేతంచర్ల మోడల్ స్కూల్ కెమిస్ట్రీ ఉపాధ్యాయులు ఎ.విజయభాస్కర్ మొదటి బహుమతిని పొందారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, ఉపాధ్యాయులు జిల్లా విద్యాశాఖ అధికారి పి.జనార్దన్ రెడ్డి మరియు డోన్ డిప్యూటీ డి.ఈ.ఓ శివరామిరెడ్డి చేతుల మీదుగా బహుమతులు ఆదుకోవడం జరిగింది.విద్యార్థులను జిల్లా స్థాయి సైన్స్ వారోత్సవాలకు సిద్ధపరచిన సైన్స్ ఉపాధ్యాయులను ప్రిన్సిపల్ టి.మరియదాసు అభినందించారు.



## అనారోగ్యం తో ఉన్న పారిశుధ్య కార్మికుడికి ఆర్థిక సహాయం

కోయిలకుంట్ల మార్చి 10నందిపత్రిక కోవెలకుంట్ల గ్రామపంచాయతీలో పారిశుధ్య కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న బాల రంగయ్య గత కొద్ది రోజులుగా అనారోగ్యం బారిన పడి స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ నేపథ్యంలో మంగళవారం పట్టణ ఉప సర్పంచ్ జి సి ఆర్. సూర్యనారాయణ రెడ్డి, సర్పంచ్. మెట్ల సరళ . మరియు వార్డు సభ్యులు. ఆసుపత్రికి వెళ్ళి కార్మికున్ని పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. మెరుగైన వైద్యం చేయించుకొని త్వరగా కోలుకోవాలని వారు బాధితునితో అన్నారు



# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





**నంద్యాల ప్రతినిధి. మార్చి 10 . (నంది పత్రిక ):**భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ మరియు మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి నిషిద రాజ్ సూచనల మేరకు మరియు నంద్యాల జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు సూచనల మేరకు నంద్యాల జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు నూకల లక్ష్మీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శ్రీ శక్తి పంచకం అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి సురవరం గీతామాధురి పాల్గొనడం జరిగింది,అదేవిధంగా రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి బత్తిని స్వాతి , అభిరుచి మధు ,డాక్టర్ ఇంటి ఆదినారాయణ గారు , డాక్టర్ యశోద ,డాక్టర్ శ్రీదేవి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్లు పాల్గొని మహిళలకు వారి ఆరోగ్యం పట్ల అవగాహన కలిగించి వారికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది .అదేవిధంగా ఈ కార్యక్రమంలో మహిళలకు ఆరోగ్యం పైన అవగాహన కల్పిస్తూ ఎగ్జిబిషన్ మరియు ఆయుర్వేదిక్ స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగినది .ఈ కార్యక్రమంలో భారతీయ జనతా మహిళా మోర్చా నాయకులు కార్యకర్తలు నంద్యాలలోని మహిళా మణులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.



## జెసి గారి ఆదేశాల మేరకు స్పందించిన సిరివెళ్ల తహసిల్దార్ విజయశ్రీ

### గడువు ఇవ్వాలంటూ మొరపెట్టుకున్న ఫార్మర్స్



**శిరివెళ్ల :(నంది పత్రిక)** సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో గల ఎస్ ఎస్ పి రాజకుమార్ ఫార్మర్ వేర్ హౌస్ గోడౌన్ ను తహసిల్దార్ ఐ.విజయశ్రీ బ్యాంకు సిబ్బంది మంగళవారం సందర్శించారు. సుమారు నెల రోజుల క్రితం యాల్లూరు కెనరా బ్యాంక్ మేనేజర్ సీజ్ చేయగా గోదాములో ఉన్న దాన్యం గల రైతులు ధాన్యం ఎక్కడ దెబ్బతింటుందోనని ఆందోళన చెందుతూ నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ గారిని కలిసి తమ ఆవేదనను వ్యక్తం చేయడం పట్ల స్థానిక శిరివెళ్ల తహసిల్దార్ గారిని వేర్ హౌస్ గోదామును పరిశీలించి రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జెసి ఆదేశించడంతో తహసిల్దార్ ఐ.విజయశ్రీ మంగళవారం శిరివెళ్ల మండలం కోటపాడు గ్రామంలోని వేర్ హౌస్ గోదామును బ్యాంక్ అధికారులు సిబ్బంది సమక్షంలో గోదాము శెట్టర్లు ఓపెన్ చేయించారు. అందులో ఉన్న దాన్యం గల రైతుల అభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా ఇప్పటికిప్పుడు దాన్యం ఖాళీ చేయమని ఆదేశిస్తే రైతులు తీవ్రంగా నష్టపోతామని డిసెంబర్ వరకు గడువు ఇస్తే మద్దతు ధర లభిస్తుందని తహసిల్దార్ కు రైతులు లిఖితపూర్వకంగా తెలియజేశారు. క్రమం తప్పకుండా ధాన్యం పురుగు తుప్పు పట్టకుండా తగిన సస్యరక్షణ పద్ధతులు పాటిస్తూ ప్రతిరోజు వెంటిలేషన్ తగిలే విధంగా తెరిచి ఉంచాలని గడువు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా రైతుల అభిప్రాయాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ గారి దృష్టికి తీసుకు వెళతానని రైతులకు తహసిల్దార్ సూచించారు.



## ఘనంగా సావిత్రి భాయ్ పూలే 189 వర్ధంతి



**నంద్యాల ప్రతినిధి. మార్చి 10 . (నంది పత్రిక ):**నంద్యాల పట్టణంలోనంద్యాల టౌన్ జిల్లా బీసీ వెల్ఫేర్ కార్యాలయంలో భారత దేశ మొట్ట మొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి భాయ్ పూలే 189 వర్ధంతిని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జగ్గయ్య, డెమొక్రటిక్ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు న్యాయవాది షేక్.రియాజ్, రాయలసీమ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బందెల ఓబులేసు, సీనియర్ విద్యార్థి నాయకుడు పూల వెంకట్, ఎన్ టి ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగ సారి సుంకన్న మాట్లాడుతూసావిత్రి భాయ్ పూలే నిమ్న జాతి వర్గాల అభ్యున్నతికి కృషి చేసింది కుల మత బెదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమా స్వరూపిణి విద్య ద్వారనే స్త్రీ కి విముక్తి కి సాధ్యపడుతుందనిమహిళ హక్కుల కోసం పోరాడిన వీర వనిత అని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో నంద్యాల మండల మరియు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు మృతి



**చిత్తూరు జిల్లా బ్యూరో, (నంది పత్రిక ) మార్చి 10** కుప్పం నియోజకవర్గం, గుడిపల్లి మండలం కోడి గాని పల్లె కు చెందిన రాధాకృష్ణ(32) రోడ్డు ప్రమాదంలో మంగళవారం మృతి చెందాడు. వివరాల్లోకెళితే... రాధాకృష్ణ కర్ణాటక రాష్ట్రంలోని బంగారు పేటలో లారీ డ్రైవర్ గా పని చేస్తున్నాడు. ద్విచక్ర వాహనంపై తన సొంత గ్రామం కోడిగాని పల్లెకు వస్తుండగా కంప్రెసర్ ట్రాక్టర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రాధాకృష్ణ మృతి చెందాడు. గుడిపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వైసీపీ నాయకుడి మృతికి మాజీ ఎమ్మెల్యే నివాళి



**బనగానపల్లె మార్చి 10 నందిపత్రిక** బనగానపల్లె మండలం క్రైప గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు బాల తిమ్మారెడ్డి వయస్సు (73 సంవత్సరాలు) మృతిచెందడంతో విషయాన్ని తెలుసుకున్న మాజీ శాసన సభ్యులు కాటసాని రామిరెడ్డి మంగళవారం గ్రామానికి వెళ్ళి మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. క్రైప మురళీమోహన్ రెడ్డి,కర్నూలు సాదుల సత్యనారాయణ రెడ్డి, క్రైప సాధుల సత్యనారాయణ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి, లాయర్ భూపాల్ రెడ్డి, ఎస్ రమణారెడ్డి,సంకలాపురం శ్రీనివాసరెడ్డి సుబ్బులక్ష్మి రెడ్డి, వడిశెల శేషశయన రెడ్డి, క్రైప ప్రతాప్ యాదవ్ తదితర వైసీపీ నాయకులు మాజీ ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

## వెబ్‌వర్స్ హ్యాకథాన్‌లో శాంతిరాం ఇంజినీరింగ్ కాలేజ్ విద్యార్థినుల విజయం



**నంద్యాల ప్రతినిధి. మార్చి 10 . (నంది పత్రిక ):**నంద్యాలకు చెందిన శాంతిరాం ఇంజినీరింగ్ కళాశాల (స్వయం ప్రతిపత్తి) సి.ఎస్.ఈ విభాగం మూడవ సంవత్సరం విద్యార్థినులు బి. సుప్రజా మరియు బి. అంజని ప్రణీత ఇటీవల నిర్వహించిన వెబ్‌వర్స్ హ్యాకథాన్ పోటీలో ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతిని సాధించారు. హ్యాకథాన్ పోటీలలో సృజనాత్మక ఆలోచనలు, సాంకేతిక నైపుణ్యాలతో విశిష్ట ప్రదర్శన ఇచ్చి విజేతలుగా నిలిచి కళాశాలకి కీర్తి తీసుకువచ్చారు. తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కాలేజ్ ఆధ్వర్యంలో 07-09 తేదీలలో నిర్వహించిన జాతీయ స్థాయి సాంకేతిక సదస్సు స్పార్క్ -2కే26 లో పాల్గొన్న విద్యార్థులకు నిర్వాహకులు వెబ్వర్స్ హాకేథన్ లో భాగంగా రిసార్ట్స్‌కు సంబంధించిన ఒక ప్రాబ్లమ్ స్టేట్మెంట్ ఇవ్వడంతో పాటు మూడు టెస్ట్ కేసులను అందించారు. విద్యార్థులు ఆ సమస్యకు సమర్థవంతమైన సాంకేతిక పరిష్కారం రూపొందించి, జడ్జీలను ఆకట్టుకున్నారు.పోటీలో పాల్గొన్న అనేక జట్ల మధ్య కఠినమైన పోటీ జరిగినప్పటికీ, విద్యార్థుల బృందం తమ సృజనాత్మక ఆలోచనలు, సాంకేతిక నైపుణ్యం మరియు టీమ్‌వర్క్ ద్వారా అద్భుతమైన ప్రాజెక్టును రూపొందించి ప్రథమ బహుమతిని గెలుచుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం.వి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, విద్యార్థులు జాతీయ వేదికపై విజయం సాధించడం గర్వకారణమని తెలిపారు.విభాగాధిపతి డా. ఏం.డి. ఫరూఖ్ విజేతలను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని సాంకేతిక పోటీల్లో పాల్గొని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## బేతంచెర్ల పట్టణం నందలి మెయిన్ రోడ్ వెంట తరచూ పైపు లైన్ లీకేజి.





**బేతంచెర్ల మార్చి 10 ( నంది పత్రిక ).** బేతంచెర్ల పట్టణంలో శేషారెడ్డి హై స్కూల్ నుండి ఒక కిలో మీటరు దూరం వరకు పైపు లైను తరచుగా లీక్ అవుతుంటున్నది. ఈ పైపు లైన్ లీకేజి వల్ల నీరు వృథగా పోవుటయే గాక,ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలుగు చున్నాయి.మెయిన్ రోడ్ వెంట నిరంతరం నీరు వృధా అవుతుంది. నీరు కలుషితమై, రోగాలు వచ్చే అవకాశం ఉన్నది. ప్రస్తుతం బేతంచెర్ల శేషారెడ్డి హై స్కూల్ ఎదురుగా పైపు లైన్ లీకేజి పనులను మంగళవారం నగర పంచాయితి కమీషనర్ హరిప్రసాద్ ఆదేశాలతో, పంచాయితి కార్మికులు లీకేజి పనులను పొక్లైన్ సహాయంతో చేపట్టారు. వాటర్ మెన్ నాగన్న, బి.నాగరాజు మరియు పంచాయితి వర్కర్స్ మరమ్మత్తులు చేస్తున్నారు.వేసవిని దృష్టిలో ఉంచుకొని నీరు వృధా కాకుండా, తరచూ పైపు లైన్ లీకేజి గాకుండా తగు పరిష్కారం చేయాలని నగర పంచాయితీ అధికారులను ప్రజలు కోరుతున్నారు.

## ఉచిత ముస్లిం సాముహిక వివాహాలు

### ఏప్రిల్ 19 న అంజుమన్ ఆధ్వర్యంలో నిఖా ఖర్చులు భరించి, వధువుకు రు.50,000/- బహుకరణ. - నశ్యం అబ్దుల్ ఖుద్దూస్



**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 10 ( నంది పత్రిక )** నంద్యాల అంజుమన్ సంస్థ ముస్లిం సమాజం కోసం పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహించటం, పేద ముస్లీం యువతులకు ఉచిత సాముహిక వివాహాలు ప్రతి సంవత్సరం రెండు మూడు సార్లు చేయడం విదితమే. ఈ నేపథ్యంలో ఈ సంవత్సరం ఏప్రేల్ 19, ఆదివారం పేద ముస్లిం యువతులకు సామూహిక వివాహాలు నిర్వహించనున్నట్లు అంజుమన్ అధ్యక్షులు నశ్యం అబ్దుల్ ఖుద్దూస్ తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో నివసిస్తూ అంజుమన్ షాది ఖానా లో సామూహిక వివాహాలు చేయదలచిన పేద ముస్లిం వధువుకు 18, వరుడికి 21 సంవత్సరాలు ఉన్నవారు దరాఖాస్తు చేసుకోవచ్చున్నారు. అంజుమన్ షాది ఖానాలో ఉచిత దరాఖాస్తులు పొంది, వధువరుల ఆధార్, రెండేసి పాస్ పోర్ట్ ఫోటోలు, అమ్మాయి బ్యాంక్ పుస్తకం జిరాక్స్ కాపీలు జత చేసి 12,ఏప్రేల్ 2026 లోపు అంజుమన్ ఆఫీసులో దరాఖాస్తు చేసుకోవాలని, సామూహిక వివాహాలు 19 ఏప్రెల్ 2026, ఆదివారం ఉంటాయని ఖుద్దూస్ తెలిపారు. నిఖా ఖర్చులు భరించి వధువుకు రూ.50,000/- నగదు చెక్కు వివాహం రోజే బహూకరించునున్నట్లు అంజుమన్ అధ్యక్షులు ఖుద్దూస్ తెలిపారు. ఈ సమాచారం మస్జిద్ మాములు, ప్రజా సంఘాలు విస్తృతంగా ప్రచారం చేయాలని అంజుమన్ కమిటి కోరింది. పేద ముస్లీం తల్లితండ్రులు తమ పిల్లలకు సాముహికంగా వివాహాలు చేయుటకు ముందుకు రావాలని అంజుమన్ ఆహ్వానిస్తుంది. **ఎన్.ఏ.ఖుద్దూస్**

## పన్నులు కట్టీ గ్రామాభివృద్ధికి సహాకరించాలి.

### -యూనిఫైడ్ ప్యామిలీ సర్వేను త్వరగా పూర్తిచేయండి - ఎంపిడిఓ మేరీ



**కొత్తపల్లి - నంది పత్రిక:** గ్రామాలలో ప్రతి ఒక్కరు ప్రభుత్వం విధించే పన్నులు కట్టి గ్రామాభివృద్ధికి సహాకరించాలని ఎంపీడీఓ మేరి సూచించారు. మంగళవారం మండలంలోని గువ్వలకుంట్ల, కొత్తపల్లి గ్రామాలలో పన్నులు వసూలు కార్యక్రమం యూనిఫైడ్ ప్యామిలీ సర్వేను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలోని ప్రతి ఇళ్లు కలిగిన ప్రతి కుటుంబం ఇంటిపన్ను, కులాయి పన్ను, ఇతర పన్నులు చెల్లించి గ్రామాభివృద్ధికి తోడ్పాటునివ్వాలన్నారు. అదేవిధంగా సచివాలయ సిబ్బంది యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. మండలంలో 12 గ్రామపంచాయతీలలో మొత్తం 10707 కుటుంబాలు ఉండగా 300 కుటుంబాలు ఇంకా సర్వే చేయాల్సి ఉందన్నారు. వీటిని కూడా వెంటనే సర్వేచేసి పూర్తి చేయాలన్నారు. ఇంటివద్దకు వచ్చే సిబ్బందికి సర్వేలో ప్రజలు సహాకరించాలని తెలిపారు. ఆమె వెంట డిప్యూటీ ఎంపీడీఓ సుబ్బారావు తదితరులు ఉన్నారు.



## శ్రీరాముడు భారతీయుల గుండె చప్పుడు

### -డాక్టర్ మల్లు వేంకట రెడ్డి, తితిదే





**నందికొట్కూరు. మార్చి 10 . (నంది పత్రిక ):**ధర్మానికి ప్రతిరూపమైన శ్రీరాముడు భారతీయుల గుండె చప్పుడని, రాముని పాత్ర మానవ సమాజ మనుగడకు దిక్సూచి అని, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఆధ్వర్యంలో నందికొట్కూరు పట్టణంలోని శ్రీ రుక్మిణి పాండురంగస్వామి దేవస్థానం నందు ధార్మిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ సి. హెచ్.వి. రాజారెడ్డి శ్రీమద్రామాయణంపై ప్రవచించారు. మల్యాల భజన మండలి వెంకట రమణ ఆధ్వర్యంలో చేసిన భజన కార్యక్రమం జనరంజకంగా సాగినది. ఈ కార్యక్రమంలో ధర్మ ప్రచారమండలి సభ్యులు అంబటి శివశంకర రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ బి.వెంకోజి రావు, కోశాధికారి ఏం సత్యనారాయణ రావు, అర్చకులు శ్రీధర్, జి వెంకట రమణయ్య, జి సరోజ, యం. జయగౌరి, జి కృష్ణారావు, భవాని కుమార్, పి.సాయి దీప, జి నాగరాజు పాల్గొన్నారు.

# నైపుణ్యమును సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలి





## వక్ఫ్ ఆస్తులను సద్వినియోగం చేసుకోవాలి

## న్యాయశాఖ మరియు మైనారిటీ వెల్ఫేర్ శాఖ మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్

## అన్ని వర్గాల వారిని అభివృద్ధిలోకి తీసుకొని వస్తున్నాం...

## పరిశ్రమలు , వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్

కర్నూలు నంది పత్రిక......నైపుణ్యమును సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలి,వక్ఫ్ ఆస్తులను సద్వినియోగం చేసుకోవాలి అని మైనారిటీ కార్పొరేషన్ ద్వారా కుట్టు మిషన్ ల పంపిణీ కార్యక్రమంలో పేర్కొన్న మంత్రి ఎన్ ఎం డి ఫరూక్.మంగళవారం ఉదయం ఉస్మానియా కాలేజీ దగ్గర టీ జి వెంకటేష్ షాది ఖానా హాల్లో జరిగిన కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం సందర్భంగా న్యాయశాఖ మరియు మైనారిటీ వెల్ఫేర్ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ మాట్లాడుతూ... వక్ఫ్ బోర్డ్ దగ్గర ఖరీదైన భూములు ఉన్నాయని పట్టింపులకు తగాదాలకు పోకుండా వాటిని సద్వినియోగం చేసుకొని ముస్లిం మైనారిటీలు లబ్ధి పొందాలని కోరారు. గతంలో కర్నూలు జిల్లాకు నేను మంత్రి గా ఉన్నప్పుడు కేఈ కృష్ణమూర్తి కూడా మంత్రిగా ఉన్నారు అయ్యపు రెడ్డి పార్లమెంటు సభ్యులుగా ఉన్నారు. ఆ సమయంలో ఈద్ గా కు 10 ఎకరాల స్థలాన్ని కేటాయించాము , హాజీరా ఉమెన్స్ కాలేజ్ ను ఏర్పాటు చేశాం , ఆంధ్ర ప్రదేశ్ లో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేశాం , హైదరాబాద్ లో ఉర్దూ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం , మఖాన్ – దుకాణ్ స్కీమ్ తీసుకుని వచ్చాం, కర్నూలుకు ఉర్దూ అకాడమీ ని తీసుకుని వచ్చాం , ముత్తవల్లిలకు , మౌజర్లకు గౌరవ వేతనం ఇస్తున్నామని , గతం లో కార్పొరేషన్ ద్వారా లక్షల్లో లోన్లు ఇప్పించాం గత ఐదు సంవత్సరాలు మాత్రం ఏమీ జరగలేదు అని తెలిపారు. ఇప్పుడు మళ్లీ కార్పొరేషన్ ద్వారా లోన్లు ఇప్పించే చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్కిల్ కాంప్లెక్స్ కట్టాం కంప్యూటర్లు ఏర్పాటు చేశాం డెవలప్మెంట్ కు ప్రోత్సహిస్తున్నాము అని మీకున్న నైపుణ్యాన్ని ఇంకా మెరుగుపరుచుకొని అభివృద్ధిలోకి రావాలని తెలిపారు . ఇపుడు మీకు కార్పొరేషన్ అందిస్తున్న 141 ( ఒకటి రూ6,400/– లు) కుట్టు మిషన్లతో మీ కుటుంబాలను వృద్ధి లోకి తీసుకొని రావాలని , కొత్తగా ఆలోచించి నైపుణ్యం పెంచుకొని మంచి పనులు చేసి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని మహిళలను కోరారు. మీ నైపుణ్యాలను ఇంకా పెంచుకోవాలని మీ పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దాలని వారిని కోరారు.ఈ సందర్భంగా పరిశ్రమలు , వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి జి భరత్ మాట్లాడుతూ... జిల్లాలో గత ప్రభుత్వ హయాంలో వక్ఫ్ కమిటీ ఏర్పాటు చేయకుండా ఉండిపోయారని దానివల్ల ముస్లిం మైనారిటీలకు నష్టం జరిగిందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. మైనారిటీ కార్పొరేషన్ ద్వారా 141 ( ఒకటి రూ6,400/– లు ) ఉషా కంపెనీ బ్రాండెడ్ కుట్టు మిషన్ల పంపిణీ లాంటి అభివృద్ధి పనులు జరుగుతున్నవి అని మంత్రి తెలిపారు. ఈ మిషన్లను సద్వినియోగం చేసుకొని ముస్లిం సోదరీమణులు అభివృద్ధిలోకి రావాలని మంత్రి ఆకాంక్షించారు. కర్నూలులో ఉర్దూ యూనివర్సిటీ పనులు పూర్తి చేయటానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని మా సొంత నిధులు కేటాయించి కూడా పనులు చేస్తున్నామని , కర్నూలు ఎగ్జిబిషన్ సొసైటీ మరియు కిడ్స్ వరల్డ్ పార్క్ ద్వారా వచ్చే దాదాపు 50 లక్షల రూపాయల ఆదాయాన్ని ముస్లిం మైనారిటీల కొరకు ఖర్చు చేస్తున్నామని మంత్రి తెలిపారు. స్థానిక బుధవారిపేటలోని దాదాపు 5 ఎకరాల స్థలాన్ని ఎం ఎస్ ఎం ఈ కి కేటాయించినట్లయితే అక్కడ చిన్న చిన్న పరిశ్రమలు నెలకొల్పి మరింత మందికి ఉపాధి అవకాశాలు కల్పించగలమని దీనివల్ల వక్ఫ్ బోర్డు కూడా ఆదాయం వస్తుందని , ఈ సమస్యపై సరైన చర్యలు తీసుకోవలసిందిగా మంత్రి ఫరూక్ ను కోరారు. కర్నూలు అసెంబ్లీ పరిధిలో ఏవైనా మసీదు కమిటీలు , షాదీ ఖానా కమిటీలు , కాంప్లెక్స్ కమిటీలు సరిగా పని చేయకపోయినా నిస్తేజంగా ఉన్న వివరాలు తెలిపినట్లైతే వాటిని సరైన దారిలో పెట్టి ముస్లిం మైనారిటీలకు లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకుంటానని మంత్రి తెలిపారు. మా తండ్రిగారు కట్టించిన ఈ టీజీవి షాదీఖానా ను నాలుగు సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉంచారని మేము అన్ని మతాలను , అన్ని వర్గాలను సమదృష్టితో చూస్తామని , ఆదరిస్తామని , గౌరవిస్తామని అందుకే అందరికీ అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తున్నామని , కావున మమ్మల్ని ఆదరించాలని మాకు అండగా ఉండాలని ఈ సమావేశంలో కోరారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ మాట్లాడుతూ... కొత్తగా వస్తున్న విద్యా విధానాన్ని , విద్యను ముస్లింలు అభ్యసించాలని అప్పుడే వారి అభివృద్ధి సాధ్యమని , ముస్లింల అభివృద్దే దేశాభివృద్ధి అని తెలిపారు. గత 20 సంవత్సరాల నుండి చాలా అభివృద్ధి జరుగుతూ ఉన్నదని దాన్ని అందిపుచ్చుకోవాలని కోరారు. దాదాపు 3 లక్షల మంది కర్నూలు జిల్లాలో ముస్లింలు ఉన్నారని ప్రతి ఒక్కరూ మంచి విద్యను అభ్యసించి అభివృద్ధిలోకి రావాలని , నర్సింగ్ కోర్సులలో ఉద్యోగ అవకాశాలు చాలా ఉన్నాయని వాటిని అందిపుచ్చుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ సమావేశానికి క్రిస్టియన్ కార్పొరేషన్ ఎం.డి ఏ.శేఖర్ , జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ సబిహ పర్వీన్ , హజ్ కమిటీ మెంబర్ మన్సూర్ అలీ ఖాన్ , మైనారిటీ నాయకులు మహమ్మద్ ఖాన్ , మహబూబ్ ఖాన్ , జియావుల్ హక్ , జుబేర్ , సల్మాన్ , ఇమ్రాన్ , ఇన్చార్జులు వెంకటేష్ ,శుక్రన్ లు పాల్గొన్నారు.

# కర్నూలు వైపు నుండి శ్రీశైలం మల్లన్న దర్శనార్థం వెళ్లే భక్తులు ఓవర్‌లోడ్‌తో వాహనాలపై ప్రయాణించకండి .

**సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకూడదు.**

**వాహనాలలో వంట గ్యాస్ సిలిండర్లు రవాణా చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి.**

**భక్తుల క్షేమమే ప్రధాన లక్ష్యం... కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్**



కర్నూలు నంది పత్రిక...... మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుండి కర్నూలు జిల్లా మీదుగా శ్రీశైలం వెళ్లే భక్తులు వాహనాల్లో ఓవర్‌లోడ్‌తో ప్రయాణించకూడదని, సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకూడదని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మంగళవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని కోరారు.శ్రీశైలం దేవస్థానాన్ని దర్శించుకునేందుకు భారీ సంఖ్యలో భక్తులు వెళ్తున్న నేపథ్యంలో కొన్ని వాహనాల్లో సామర్థ్యానికి మించి ప్రయాణికులు ఎక్కించుకొని ప్రయాణించడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు.ముఖ్యంగా ఆటోలు, జీపులు, ట్రాక్టర్లు మరియు ఇతర చిన్న వాహనాల్లో ఓవర్‌లోడ్‌గా ప్రయాణించడం వల్ల ప్రాణాపాయం కలగవచ్చని హెచ్చరించారు.భక్తులు క్రింది సూచనలు పాటించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

**భక్తులకు సూచనలు :** వాహనాల్లో సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించకూడదు (ఓవర్‌లోడ్‌తో ప్రయాణించవద్దు). డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ జాగ్రత్తగా వాహనాలు నడపాలి.వాహనం నడిపేటప్పుడు వేగం నియంత్రణలో ఉంచి ప్రమాదాలకు దూరంగా ఉండాలి.అలసటగా ఉన్నప్పుడు వాహనం నడపకుండా కొంతసేపు విశ్రాంతి తీసుకుని ప్రయాణం కొనసాగించాలి. ప్రయాణ సమయంలో ఎక్కడైనా సమస్యలు తలెత్తినా లేదా రోడ్డు ప్రమాదాలు జరిగినా వెంటనే సమీప పోలీసులను సంప్రదించాలి.భక్తుల భద్రత కోసం పోలీసు అధికారులు ఇచ్చే సూచనలను తప్పనిసరిగా పాటించి పోలీసులకు సహకరించాలి.భక్తుల క్షేమమే పోలీసు శాఖకు ప్రధాన లక్ష్యమని , భక్తులు పోలీసులకు సహకరించి సురక్షితంగా ప్రయాణించాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ విజ్ఞప్తి చేశారు.ఓవర్ లోడింగ్ కేసులు2025 లో 401 కేసులు , 2026 లో ఫిబ్రవరి వరకు 43 కేసులు నమోదు చేయడం జరిగిందని కర్నూలు ఎస్పీ తెలిపారు.

# తెలుగు గంగ రిజర్వాయర్‌లో చేప పిల్లల విడుదల



వెలుగోడు, మార్చి 10 (నంది పత్రిక): వెలుగోడు పట్టణంలోని తెలుగు గంగ రిజర్వాయర్ లో మంగళవారం ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా 3 లక్షల 12 వేల 500 చేప పిల్లలను సీడ్ స్టాకింగ్ కమిటీ సభ్యుల సమక్షంలో ఈ కార్యక్రమం వెలుగోడు మండల టిడిపి అధ్యక్షులు అబ్దుల్ కలాం, ఉపాధ్యక్షులు రమణ, వెలుగోడు మండల జనసేన అధ్యక్షులు షాలు భాష, బీజేపీ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, నంద్యాల జైంట్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ హిరా నాయక్, కర్నూలు డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ అబ్జర్వర్ డా. రంగనాథ్ బాబు ఆధ్వర్యంలో రిజర్వాయర్‌లో చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి కర్నూలు జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు నవీన్ కుమార్ మాట్లాడుతూ మత్స్యకారుల అభివృద్ధి కోసం వలలు, పుట్టీలు మరియు ఐస్ బాక్స్‌తో రెండు చక్ర వాహనాలను ప్రభుత్వం అందించేలాగా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లవలసినదిగా మత్స్యశాఖ అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో ఫిషరీస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ భరత్ లాల్ నాయక్, తెలుగు సంఘం అధ్యక్షులు మద్దయ్య, వెంకట సుబ్బన్న, మత్స్య సహాయకులు చంద్ర, లోకేష్, ఆనంద్ గౌడ్, శిరోమణి, శివ, అనోక్, ఎం.పి.ఎఫ్.ఈలు నరేంద్ర, విజయ్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సురేష్ నాథ్ రెడ్డి. పాల్గొన్నారు.

# మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలి.



వెలుగోడు మార్చి10 నంది పత్రిక: హోక్దర్శక్ ఎంపోవెర్మెంట్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు డి ఆర్ డి ఏ వెలుగు వారి ఆధ్వర్యంలో సింగపూర్ అభివృద్ధి బ్యాంకు సహకారంతో వెలుగోడు వెలుగు కార్యాలయం నందు మంగళవారం పొదుపులక్ష్మి గ్రూపులో ఉండే మహిళలకు "వ్యాపారవృత్తి లో అభివృద్ధిచేందడం కోసం "ఉమేన్ ఎంటర్ప్రెనుర్ డెవోలోప్మెంట్ ప్రోగ్రాము" ను హోక్దర్శక్ ఎంపోవెర్మెంట్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సుగాలి ఈశ్వర్ నాయక్ వ్యాపార నైపుణ్యానికి కావలసిన మెలకువలను పొదుపు మహిళలకు వారియొక్క ఆలోచన అభిప్రాయాలకు అనుగుణంగా విపులంగా చెప్పడం జరిగినది. ఇందులో భాగంగా పొదుపు మహిళకు వ్యాపారానికి కావలసిన స్థలాసేకరణ, పెట్టుబడి, సమయం విలువ,డబ్బు ను పొదుపు చేసి, రోజువారీ, నెలలవారి నిర్వహణచేసి, వ్యాపారంలో డబ్బుయొక్క ప్రాముఖ్యతను తెలియచేయడం, సిబిల్ స్కోర్ ను నిర్వహించారు. నిజ జీవితానికి సిబిల్ స్కోర్ యొక్క ప్రాముఖ్యత ను తెలియచేసారు. వివిధ రకాల వ్యాపారాలోన్స్ ముద్ర , పి ఎం ఎఫ్ ఎం ఇ, పి ఎం ఇ జి పి , స్టాండపిండియా గురించి సంక్షిప్తంగా వివరిస్తూ, గవర్నమెంట్ కి సంబంధించిన సంక్షేమ పథకాలైన ఈ శరం, ఆయుష్మాన్ కార్డు, అగ్రిస్టాక్ కార్డు, పాన్ కార్డు,ఎన్ సి ఎస్ రిజిస్ట్రేషన్,ఉద్యమ రిజిస్ట్రేషన్, ఫాస్పై రిజిస్ట్రేషన్, విద్యలక్ష్మి లోన్స్ ప్రభుత్వ పథకాలగురించి విషయాపరిజ్ఞానం ఇవ్వడమే కాకుండా వీటిని అమలు అయ్యేవిధంగా హోక్దర్శక్ టీం ఉచితంగా సేవలు నందించడం జరుగుతుందన్నారు . ఈ కార్యక్రమము లో నంద్యాల జిల్లా వెలుగు ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి, డీపీమ్ బాబురావు, ఏపీఎం జాఈశ్వరమ్మా, వెలుగు సీసీ లకి,పొదుపు మహిళలకు హకదర్శక్ టీం మేనేజర్ దేవేంద్రనాయక్ , నాగరాజు,ఆహేమ్మద్,హోక్దర్శక్ వెంకటరమణ, ఉదయకిరణ్ పాల్గొన్నారు.

# వంట గ్యాస్ ధరలు పెరగడం ప్రభుత్వ నిర్లక్ష్యమే







## -సామాన్యుడి గురించి పట్టించుకోని ప్రభుత్వం

## -పెరుగుతున్న ధర లను అదుపు చేయలేకపోతే ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్తారు -సిపిఎం

నంద్యాల ప్రతినిధి. మార్చి 10 . (నంది పత్రిక ):పెరిగిన గ్యాస్ ధరలను తగ్గించాలని సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గాంధీచౌక్ సెంటర్లో గ్యాస్ సిలిండర్లను రోడ్డుపై వేసి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కే మహమ్మద్ గౌస్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ సిపిఎం సీనియర్ నాయకులు తోట మద్దులు పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పుల్లా నరసింహులు పి వెంకట లింగం పట్టణ కమిటీ సభ్యులు జైలాన్, వి వి సుబ్బారావు లతో పాటు హుస్సేన్, మునాఫ్, షఫీ, గోరెబాషా, పాములేటి,మహిళా కార్యకర్తలు భాను, మరియమ్మ,సుశీలమ్మ తో పాటు మరో 30 మందికి పైగా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.అనంతరం సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పుల్ల నరసింహులు, పి వెంకట లింగం, సీనియర్ నాయకులు తోట మద్దులు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 12 సంవత్సరాల కాలంలో ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని నేటి వరకు ప్రజల ఇబ్బందులను పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించడమే కాకుండా ప్రజల పైన అదనపు వారాలు వేయడమే పనిగా పెట్టుకుందని ముఖ్యంగా గ్యాస్ ధరలు ఇరాన్ పైన అమెరికా ఇజ్రాయిల్ దాడుల నేపథ్యంలో పెరుగుతున్నాయని చెప్పడం చాలా దుర్మార్గమని మోడీ గారు విశ్వగురువుని ప్రకటించుకుని ప్రపంచ శాంతిని కోరుకోకుండా యుద్ధాన్ని వ్యతిరేకించకుండా, సైలెంట్ గా నోరు మెదపక పోవడం చాలా దుర్మార్గమని ఇరాన్ పైన పెత్తనం చెలాయించడం కోసం జరుగుతున్న యుద్ధాన్ని వ్యతిరేకించాలని సామ్రాజ్యవాదం పెచ్చుమిరిపోతున్న తరుణంలో చిన్నచిన్న దేశాల పైన తమ అధిపత్యం కొనసాగించుకోవడం కోసం జరుగుతున్న యుద్ధాన్ని భారతదేశ గతంలో తీవ్రంగా వ్యతిరేకించిందని నేడు ఉన్న మోడీ ప్రభుత్వం నోరు మెదకపోవడం అమెరికా కు మోకాళ్ళ పైన సాగిలపడి దేశ ప్రతిష్టను ట్రంపు కాళ్ల కింద పెట్టడం దుర్మార్గమని ట్రంపు ఏది చెప్తే అది వింటూ దేశ ప్రజల పైన అదనపు బారాలు వేయడం సరైనది కాదని ఇప్పటికే 12 సంవత్సరాల క్రితం అధికారంలోకి రాకముందుకు గ్యాస్ ధర 4 పై చిలుకు ఉండేదని అధికారంలోకి వచ్చిన 12 సంవత్సరాల కాలంలో వెయ్యికి చేరుతుందని ఇప్పుడు మరో 60 రూపాయలు అదనపు భారం వేయడం చాలా దుర్మార్గమని రాబోయే కాలంలో పెట్రోల్ ,డీజిల్, వంట గ్యాస్ ధరలు పెరిగిపోతాయని ప్రజల్లో భయాందోళన నెలకొందని, ఈ ధరలు పెరగడం పెరగడం వలన అన్ని రకాల నెత్యవసర వస్తువుల ధరలు సరుకుల ధరలు రవాణా చార్జీలు భారీగా పెరిగే అవకాశం ఉందని మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారుల సేవలో కార్పొరేట్ సంస్థల సేవలో తరిస్తూ సామాన్య ప్రజల పైన భారాలు వేయడం పనిగా పెట్టుకుందని రాబోయే కాలంలో సామాన్యులంతా మోడీ ప్రభుత్వం పై తిరగబడతారని తగిన బుద్ధి చెప్తారని అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం మోడీ ప్రభుత్వానికి భజన చేస్తూ రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తుందని అధికారంలోకి రావడం కోసం ఎలాంటి ధరలు పెంచబోమని,ప్రజల సంక్షేమం కోసం పాటుపడతామని చెప్పిన చంద్రబాబు నాయుడు గారు, పవన్ కళ్యాణ్ గారు ధరలు పెరుగుదల ఉంటే నోరు మెదకపోవడం దుర్మార్గమని, అమెరికా కాళ్ళ కింద మోడీ ప్రభుత్వం సాగిలపడి పాలన సాగిస్తుంటే, మోడీ ప్రభుత్వం సాగిస్తున్న దుర్మార్గ విధానాల పైన మాట్లాడకుండా రాష్ట్రంలోని తెలుగుదేశం,జనసేన పార్టీలు బిజెపి ప్రభుత్వానికి భజన చేస్తుందని ,రాబోయే కాలంలో

కూటమి ప్రభుత్వాన్ని కూకటివేళ్ల తో ప్రజలే పెకిలించి వేసే సమయం కోసం వేచి చూస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా పెరిగిన ధరలను అదుపు చేయకుండా మాయ మాటలతో గారడీ చేస్తే ప్రజలు అంతా గమనిస్తున్నారని సరైన సమయం వస్తే కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్తారని అన్నారు.

# ఇంధన ధరలు దిగి వస్తాయి

ఇరాన్‌పై యుద్ధం కొనసాగుతుందని,వెనక్కి తగ్గేది లేదన్న ట్రంప్ కొంత మెత్త బడ్డారు. వెనక్కి తగ్గుతున్నట్లుగా కనిపిస్తున్నారు. ఇరాన్ కూడా గట్టి హెచ్చరికలు చేయడంతోనో

ఏమో యుద్దానికి త్వరలోనే ముగింపు దొరుకుతుందని అన్నారు. ఇరాన్ యుద్ధం త్వరలోనే ముగుస్తుందని, చమురు ధరలు కిందకు దిగి వస్తాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఇరాన్ విషయంలో తాము నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించడానికి చేరువలో ఉన్నామని, ఇరాన్‌పై దాడిని, మధ్యప్రాచ్యంలోని చెడును వదిలించడానికి అమెరికా చేసిన విహారయాత్రగా ట్రంప్ అభివర్ణించారు. ఆ విహారయాత్ర స్వల్పకాలికంగానే ఉంటుందని తెలిపారు. మియామి గోల్ఫ్ క్లబ్‌లో రిపబ్లికన్ చట్ట సభ్యులతో జరిగిన సమావేశంలో ట్రంప్ ప్రసంగించారు. 'ఇరాన్ యుద్ధం ఈ వారంలోనే ముగుస్తుందా' అనే ప్రశ్నకు ట్రంప్ స్పందిస్తూ.. 'లేదు. కానీ త్వరలోనే ముగుస్తుంది' అని జవాబిచ్చారు. 'మా సైనిక లక్ష్యాన్ని పూర్తి చేసే దిశగా పెద్ద అడుగులు వేస్తున్నాం. ఇరాన్‌లోని బలగాలను పూర్తిగా తుడిచిపెట్టేశాం. అంతర్జాతీయ చమురు సరఫరాకు అంతరాయం కలిగిస్తే ఉపేక్షించేది లేదు. అలా చేస్తే ఇరాన్‌ను పూర్తిగా ధ్వంసం చేస్తాం' అని ట్రంప్ హెచ్చరించారు. మెరికా, ఇజ్రాయెల్‌పై దాడిని పొడిగించేందుకు ఇరాన్‌కు తగినంత సామర్థ్యం లేదు కాబట్టి, యుద్ధం త్వరలోనే ముగిసిపోతుందని ట్రంప్ పేర్కొన్నారు. అమెరికా–ఇజ్రాయెల్ దాడిలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మరణించడంతో ఆయన వారసుడిగా మొజ్తాబా ఖమేనీ ఎంపికైనట్టు వార్తలు వస్తున్నాయి. ఇరాన్ నూతన సుప్రీం లీడర్‌గా మొజ్తాబాను ఎంపిక చేయడం పట్ల తాను చాలా నిరాశ చెందానని, అయితే కొత్త సుప్రీం లీడర్‌పై దాడి చేసే ఉద్దేశం తనకు లేదని ట్రంప్ తెలిపారు.

# హామీ మేరకు అంగన్‌వాడీలను ఆదుకోవాలి

ఇటీవల అంగన్‌వాడీ ఉద్యోగులు మరోమారు కదం తొక్కారు. వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. అయితే వారి సమస్యలు పరిష్కరిస్తామని మంత్రి గుమ్మడి సంధ్యారాణి ప్రకటించారు. నిజానికి వేతనాలు పెంచుతామని, వారి సమస్యలు పరిష్కరిస్తామని ప్రతిపక్షంలో ఉండగా టిడిపి హామీలు గుప్పించింది. కానీ కూటమి అధికారంలోకి వచ్చాక నిర్బంధం విధించడం దారుణం. శాంతియుతంగా మహా ధర్నా నిర్వహించి, శిబిరంలోనే నిద్రిస్తున్న వెయ్యిమందికిపైగా మహిళల పట్ల అమానుషంగా వ్యవహరించింది. పిన్నులతో గుచ్చడం, తాళ్లు వేసి, ముసుగుగుడ్డ కప్పి బలవంతంగా వ్యానుల్లో కుక్కడం, బ్యాగులు, సెల్‌ఫోన్లు సైతం తీసుకోనీయకపోవడం, అరెస్టు చేసి వంద కిలోమీటర్లకు పైగా దూరంలోని ప్రాంతాలకు తరలించడం చూశాం. దీనిపై సిఎం చంద్రబాబు ఎక్కడా కనీసం విచారం ప్రకటించలేదు. అంగన్‌వాడీ ఉద్యోగుల నియామకంలో కాంట్రాక్టర్లు, ఏజెంట్లు వంటి మధ్యవర్తులెవరూ ఉండరు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రెగ్యులర్ ఉద్యోగుల్లో చిట్టచివర ఉన్న వారికి చెల్లించే కనీస వేతనం, డిఎ, ఇతర అలవెన్సులు కలిపి రూ.26 వేలు ఇవ్వాలి. కార్మికులకు పిఎఫ్, ఇఎస్‌ఐ, పెన్షన్ అమలు చేయడం ప్రభుత్వ బాధ్యత. ఇవేవీ వారికి అమలు చేయడం లేదు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే వేతనం కంటే వెయ్యి రూపాయలు అదనంగా ఇస్తామని నాటి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం మాటమార్చి, అంగన్‌వాడీ ఉద్యమంపై ఎస్మా ప్రయోగించి అప్రతిష్ట పాలైంది. 42 రోజుల సమ్మె అనంతరం సమస్యలపై ఒప్పందం చేసుకుంది. నాటి ఉద్యమానికి మద్దతు ప్రకటించి, మెరుగైన వేతనాలిస్తామని ఊరూవాడా శిబిరాల్లో ప్రకటించిన టిడిపి కూటమి నేతలు ఇప్పటికైనా మాట నిలబెట్టుకోవాలి.

# బంజారాహిల్స్ ఐను లో ఆధునిక ఐపీ బ్లాక్ ప్రారంభించిన పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్



హైదరాబాద్ నంది పత్రిక.....నగరంలోని బంజారాహిల్స్‌లో ఉన్న ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ తన ఇన్‌పేషెంట్ బ్లాక్‌ను నూతనంగా పునర్నిర్మించి ప్రారంభించింది. రోగులకు మరింత సౌకర్యవంతమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఆధునిక సదుపాయాలతో ఈ బ్లాక్‌ను అభివృద్ధి చేశారు. ఈ సదుపాయాలను పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్, ఐపీఎస్ ప్రారంభించారు. పునర్నిర్మించిన ఈ విభాగంలో రోగులకు అత్యాధునిక చికిత్సా సదుపాయాలు ఏర్పాటు చేశారు. ముఖ్యంగా యూరోఆంకాలజీ కెమోథెరపీ యూనిట్ ఏర్పాటు చేసి మూత్ర సంబంధిత క్యాన్సర్ రోగులకు ప్రత్యేక చికిత్స అందించనున్నారు. అలాగే యూరోడైనమిక్ స్టడీ మరియు అడ్వాన్స్‌డ్ వీడియో సదుపాయాలు ఏర్పాటు చేసి మూత్రాశయ మరియు మూత్ర సంబంధిత సమస్యలను ఖచ్చితంగా గుర్తించేలా చర్యలు తీసుకున్నారు. అదనంగా 8 పడకలతో యూరాలజీ డే కేర్ యూనిట్ ప్రారంభించారు. దీని ద్వారా చిన్న శస్త్రచికిత్సలు, ఒకరోజు చికిత్సల కోసం వచ్చే రోగులకు మరింత సౌకర్యం కల్పించనున్నారు. ఇదే కాకుండా అక్యూట్ కిడ్నీ కేర్ సదుపాయాలు ఏర్పాటు చేసి అత్యవసర కిడ్నీ సమస్యలతో వచ్చే రోగులకు తక్షణ చికిత్స అందించేందుకు చర్యలు తీసుకున్నారు. అలాగే ఇంటర్వెన్షనల్ నెఫ్రాలజీ సేవలు ద్వారా కిడ్నీ వ్యాధుల నిర్ధారణ, చికిత్సలో కనీస మోతాదులో శస్త్రచికిత్సలతోనే ఫలితాలు అందించే విధంగా సేవలు అందించనున్నట్లు వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య సంరక్షణలో ఆధునిక వైద్య సదుపాయాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. బంజారాహిల్స్‌లోని ఆసుపత్రి ఐపీ బ్లాక్‌ను నూతనంగా అభివృద్ధి చేయడం ద్వారా రోగులకు మెరుగైన సేవలు అందించే దిశగా ముందడుగు వేసిందన్నారు. నగరంలో వైద్య సేవల ప్రమాణాలను పెంచే ఇటువంటి కార్యక్రమాలు అభినందనీయమని చెప్పారు. డా. మల్లికార్జున సి., మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ కన్సల్టెంట్ యూరాలజిస్టు & రోబోటిక్ సర్జన్ మాట్లాడుతూ, అత్యాధునిక పరికరాలతో రూపొందించిన అక్యూట్ కిడ్నీ కేర్ యూనిట్ ద్వారా తీవ్ర కిడ్నీ సమస్యలతో వచ్చే రోగులకు వేగంగా, సమర్థవంతంగా చికిత్స అందించగలమన్నారు. ఇంటర్వెన్షనల్ నెఫ్రాలజీ సదుపాయాల ద్వారా కనీస శస్త్రచికిత్సలతోనే చికిత్స అందించే



అవకాశముందని తెలిపారు. డా. పూర్ణచంద్ర రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, చీఫ్ కన్సల్టెంట్ యూరాలజిస్టు & యూరో ఆంకాలజిస్టు మాట్లాడుతూ, యూరోఆంకాలజీ కెమోథెరపీ యూనిట్, వీడియో యూరోడైనమిక్ స్టడీ సదుపాయం, ప్రత్యేక డే కేర్ యూనిట్‌లతో రోగులకు ఒకేచోట సమగ్ర చికిత్స అందించగలుగుతున్నామని చెప్పారు. అలాగే కిడ్నీ రాళ్లను శస్త్రచికిత్స లేకుండా తొలగించే డోర్నియర్ లిథోట్రిప్టర్ పరికరం కూడా ఆసుపత్రిలో అందుబాటులో ఉందన్నారు. ఈ పునర్నిర్మాణంతో రోగులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం, మెరుగైన స్థల వినియోగం, సులభమైన ప్రవేశం వంటి సదుపాయాలు కల్పించామని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. దీంతో హైదరాబాద్‌లో అత్యాధునిక యూరాలజీ, నెఫ్రాలజీ చికిత్స అందించే ప్రముఖ కేంద్రంగా మరింత బలోపేతం అయ్యిందని పేర్కొన్నారు.

## నేడే మాదిగ యువకుల అనుమానాస్పద మరణాలపై బాధిత కుటుంబాలను పరామర్శించనున్న పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ



పోరుమామిళ్ల మార్చి 10 (నంది పత్రిక):బ్రహ్మంగారి మఠం మండలంలో జరిగిన మాదిగ యువకుల జంట హత్యలు మరువకముందే కడప జిల్లాలో ఇటీవల మృత్యువాత పడ్డ ఇద్దరు మాదిగ యువకుల అనుమానాస్పద మరణాలు మాదిగ జాతి యావత్తును తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేశాయి. బద్వేలు నియోజకవర్గంలోని కలసపాడు మండలం ముద్దంవారిపల్లె గ్రామానికి చెందిన సగిలి ఇమ్మానుయేలు మరియు కాశినాయన మండలం గంగనపల్లె గ్రామానికి చెందిన కందుల దిలీప్ అనే మాదిగ యువకుల దుర్మరణాలు అత్యంత దురదృష్టకరమని ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. ఈ ఘటనల నేపథ్యంలో బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి ధైర్యం చెప్పి అండగా నిలబడేందుకు మహాజనుల ఆత్మబంధువు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారు రేపు బద్వేలు నియోజకవర్గంలోని పోరుమామిళ్ళ ప్రాంతంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఉదయం 8.30 గంటలకు పోరుమామిళ్ళ అంబేద్కర్ సర్కిల్ వద్ద నుండి ప్రారంభమయ్యే అన్నగారి కాన్వాయ్‌లో బద్వేలు నియోజకవర్గంలోని ఎమ్మార్పీఎస్ మరియు అన్ని అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఈఎఫ్ ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. మాదిగ యువకుల అనుమానాస్పద మరణాలపై సమగ్ర దర్యాప్తు జరిపి నిజాలు వెలుగులోకి తీసుకురావాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ కార్యవర్గ సభ్యులు ఓబులాపురం శోభన్ కుమార్ నియోజకవర్గం అధ్యక్షులు యరబల్లె ఓబయ్య ప్రధాన కార్యదర్శి గడికోట బాల ఓబయ్య జిల్లా ఉపాధ్యక్షులు కమలాపురం ప్రసాద్ రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు సగిలి జాకోబ్ పోరుమామిళ్ళ ఎంఈఎఫ్ అధ్యక్షుడు ఈరి ఆనంద్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వీరపోగు రాజేష్ ప్రధాన కార్యదర్శి ఈరి బాలుడు ఉపాధ్యక్షులు రాహుల్ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నారిపోగు మనోజ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంచాలి

### జిల్లా విద్యాశాఖ అధికారి పి.జనార్ధన్ రెడ్డి..

నంద్యాల బ్యూరో, మార్చి10(నంది పత్రిక):- విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంచాలని జిల్లా విద్యాశాఖ అధికారి పి.జనార్దన్ రెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ సమగ్ర శిక్ష అమరావతి ఆదేశాల మేరకు మార్చి 4 వ తేదీ నుండి 6తేదీ వరకు, పాఠశాల స్థాయి మండల స్థాయి వారోత్సవాలు జరిగాయి. మంగళవారం జిల్లా విద్యాశాఖాధికారి పి.జనార్ధన రెడ్డి ఆదేశాల మేరకు విజ్ఞాన వారోత్సవాలు 2026 కార్యక్రమంలో భాగంగా నంద్యాల జిల్లాలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయుల కోసం నిర్వహించిన వివిధ శాస్త్ర సంబంధిత పోటీలు మంగళవారం జిల్లా స్థాయిలో ఎస్ పి జి హై స్కూల్ లో ఘనంగా నిర్వహించబడ్డాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాశాఖాధికారి పి.జనార్దన్ రెడ్డి, డోన్ డిప్యూటీ ఈఓ వెంకటరామిరెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. విజ్ఞాన వారోత్సవాలలో భాగంగా ఇండియన్ స్పేస్ టెక్నాలజీపై పోస్టర్ ప్రెజెంటేషన్, విమెన్ ఇన్ సైన్స్ అంశంపై క్విజ్ పోటీ, సైన్స్ & టెక్నాలజీపై డిబేట్, సైన్స్ ఇన్ ఎవరీడే లైఫ్ అంశంపై సెమినార్, శాస్త్రవేత్తల వేషధారణ (ఫ్యాన్సీ డ్రెస్) వంటి విభిన్న పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల నుండి 4వ తరగతి నుండి 8వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయుల కోసం కూడా ప్రత్యేకంగా పోస్టర్ ప్రెజెంటేషన్, క్విజ్, డిబేట్, సెమినార్ ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు నిర్వహించడం విశేషం. పోటీలలో విజేతలైన విద్యార్థులు మరియు ఉపాధ్యాయులకు ముఖ్య అతిథులు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి పి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, పరిశోధనా ఆసక్తి పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. కార్యక్రమ నిర్వహణలో జిల్లా సైన్స్ అధికారులు కరణం సుందరరావు (డి ఎస్ ఓ ), కె.వి. సుబ్బారెడ్డి జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ , సి . చంద్రశేఖర్ రెడ్డి ఎన్జిసి కోఆర్డినేటర్ , జి. నాగేంద్ర కుమార్ దీక్ష కోఆర్డినేటర్, ఆర్గనైజర్లు శేషపాణి, అన్నెం శ్రీనివాసరెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, శివ నాగేంద్రుడు,వివిధ పాఠశాల హెడ్మాస్టర్లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి బుగ్గన



బేతంచెర్ల మార్చి 10 ( నంది పత్రిక). బేతంచెర్ల మండలం ఆర్. బుక్కాపురం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు,లోడింగ్ ఎర్రమల దుబ్బ వెంకటేశ్వర్లు (65) గత పది రోజుల క్రిందట అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి మంగళవారం బుక్కాపురం గ్రామానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అధైర్య పడవద్దని అండంగా ఉంటామని తెలిపారు. మాజీ మంత్రి బుగ్గన తో పాటు బేతంచెర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బుగ్గన నాగభూషణం రెడ్డి, కొత్త పల్లె & ఆర్. బుక్కాపురం ఎంపీటీసి కె. మునేశ్వర రెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల మాజీ డైరెక్టర్ బాబు రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ ముర్తు జావలి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఖాజా హుస్సేన్, జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారామ చంద్రుడు, జిల్లా అధికార ప్రతినిధి పుసులూరు మురళీకృష్ణ, వైస్ ఎంపీపి గూటు పల్లె రంగస్వామి, మండల కన్వీనర్ కుంచా తిరుమలేశ్వర్ రెడ్డి,టౌన్ కన్వీనర్ షేక్ పిట్టల జాకీర్ హుస్సేన్, వైసీపీ నాయకులు బొల్లవరం శ్రీనాథ్ రెడ్డి, మనుమోహన్ రెడ్డి, టౌన్ ఉపాధ్యక్షులు అడపాల తిరుమలేష్, బుక్కాపురం వైసిపి నాయకులు బలరాముడు, రమణ, సురేష్, చిన్న నాయుడు, లోడింగ్ నాయుడు, దశరథ్, మద్దిలేటి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఫేక్ డాక్యుమెంట్ తో భూమి కబ్జా యత్నం?

## పోరుమామిళ్ల లో చక్కర్లు కొడుతున్న ఫేక్ డాక్యుమెంట్స్ రైతులు తస్మాత్ జాగ్రత్త

పోరుమామిళ్ల, మార్చి 10 (నంది పత్రిక ):వైఎస్సార్ కడప జిల్లా పోరుమామిళ్ల మండలం లచ్చంపల్లె గ్రామంలో సర్వే నెం.42/1లో ఉన్న భూమిపై వివాదం చెలరేగింది. మాజీ సైనికుడు నాగిరెడ్డి రామచంద్రారెడ్డి తనకు ప్రభుత్వం కేటాయించిన భూమిని అక్రమంగా కబ్జా చేసేందుకు కుట్ర జరుగుతోందని మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేశారు.

1994లో పోరుమామిళ్ల మండలం లచ్చంపల్లె గ్రామం సర్వే నెం.42/1లో ఖాతా నెంబర్ 35లో ఉన్న 3.62 ఎకరాల భూమిని ప్రభుత్వం తనకు కేటాయించిందని ఆయన తెలిపారు. ఇదే విధంగా తన భూమి పక్కనే తన అన్నకు కూడా భూమి ఇచ్చినట్లు చెప్పారు. తాను ఉద్యోగరీత్యా హైదరాబాద్‌లో ఉండటం వల్ల, తన అన్న (నాగిరెడ్డి శంకర్ రెడ్డి) సాగు చేస్తానని చెప్పడంతో భూమిని అతని ఆధీనంలో ఉంచినట్లు తెలిపారు. అయితే తరువాత తన అన్నే భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నించాడని, పక్కనే ఉన్న వ్యక్తి అక్రమంగా 20 గదులు నిర్మించాడని ఆరోపించారు. ఆ వ్యక్తి మరియు తన అన్న కలిసి భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు. 2025 సెప్టెంబర్ 12న



కూలీలతో ఫెన్సింగ్ వేయిస్తున్న సమయంలో అవతల వ్యక్తి వచ్చి అడ్డుకున్నాడని చెప్పారు. భూమి తమ అన్న అమ్మేశాడని చెప్పడంతో, ఆధారాలు చూపించాలని అడిగితే చూపించాల్సిన అవసరం లేదని బెదిరించారని పేర్కొన్నారు. ఈ విషయంపై అప్పటి ఎస్సై ఆర్వీ కొండారెడ్డి ఇరువురిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించి తన వద్ద ఉన్న డాక్యుమెంట్లు పరిశీలించారని, భూమిపై సర్వహక్కులు తనకే ఉన్నాయని తెలిపారని అన్నారు. అయితే అవతల వ్యక్తి మాజీ ఎమ్మెల్యే భర్త జె. ప్రభాకర్ అగ్రిమెంట్ చూపించాడని తెలిపారు. ఆ అగ్రిమెంట్‌పై ఉన్న సంతకం తనది కాదని అనుమానం రావడంతో ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపగా, (లిఅడ్మిటెడ్ సిగ్నేచర్స్ (ఎ ఎస్ 1ఎ ఎస్ 11) మరియు స్పెసిమెన్ సిగ్నేచర్(ఎస్ ఎస్ 1, ఎస్ ఎస్ 2)లితో పోల్చి చూడగా, క్వశ్చన్డ్ సిగ్నేచర్ (క్యూ 1) తనది కాదని ఫోరెన్సిక్ పరీక్షలో నిర్ధారణ అయ్యిందని తెలిపారు)

అన్ని లీగల్ డాక్యుమెంట్లు తన దగ్గర ఉన్నప్పటికీ, నకిలీ అగ్రిమెంట్‌తో భూమిని కబ్జా చేసేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం తన పొలంలోకి వెళ్లకుండా కంచె వేసి అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ రక్షణ ఇవ్వలేమని చెప్పారని తెలిపారు. ఆర్డీఓ, ఎమ్మార్వోలకు కూడా ఫిర్యాదు చేయగా, ఎమ్మార్వో పోలీస్ ప్రొటెక్షన్ ఇవ్వాలని లేఖ ఇచ్చినా కూడా పోలీసులు రక్షణ కల్పించలేదని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో తాను మీడియా ముందుకు రావాల్సి వచ్చిందని, జిల్లా అధికారులు వెంటనే జోక్యం చేసుకుని తనకు న్యాయం చేయాలని మాజీ సైనికుడు నాగిరెడ్డి రామచంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు. కావున జిల్లా అధికారులు విచారణ జరిపి తన భూమికి రక్షణ కల్పించాలని ఆయన కోరుతున్నారు.

## ఆశా కార్యకర్తల సమావేశం సురక్షిత మాతృత్వంపై అవగాహన





బద్వేల్, మార్చి 10 (నంది పత్రిక ):బద్వేల్ మండలం తొట్టిగారి పల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంతో పాటు ఆశా కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ జి. రాజేష్ కుమార్ పాల్గొని ఆశా కార్యకర్తలకు వివిధ ఆరోగ్య అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెచ్ పి వి వ్యాక్సిన్ అవసరం, 14 సంవత్సరాల బాలికలకు వేయాల్సిన వ్యాక్సిన్ విధానం, అమ్మాయిల వివాహ వయస్సు ప్రాముఖ్యత, బ్యాలెన్స్ డైట్, బాడీ మాస్ ఇండెక్స్ (బి యం ఐ ), గర్భధారణ పరీక్ష కిట్లు, చైల్డ్ మ్యారేజెస్ నివారణ, క్షయ వ్యాధి (టి బి ) నివారణ, రొటీన్ వ్యాక్సినేషన్ వంటి అంశాలపై వివరంగా తెలియజేశారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య మాట్లాడుతూ ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం ప్రతి నెల 9వ తేదీ నుండి 12వ తేదీ లోపు నిర్వహించబడుతుందని తెలిపారు. గర్భిణీ స్త్రీలు తప్పకుండా ఆరోగ్య కేంద్రాలకు వచ్చి పరీక్షలు చేయించుకోవాలని, కష్టతరమైన గర్భిణీ స్త్రీలను గుర్తించడానికి ఇది ఎంతో అవసరమని చెప్పారు. అలాగే గర్భిణీలు పోషకాహారం తీసుకోవడం, రక్తహీనత రాకుండా జాగ్రత్తలు పాటించడం ముఖ్యమని తెలిపారు. ఆశా కార్యకర్తలు మరియు ఆరోగ్య కార్యకర్తలు ఇచ్చే ఐరన్ మాత్రలు తప్పనిసరిగా తీసుకోవాలని ఆరోగ్య విద్య ద్వారా గర్భిణీ స్త్రీలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె. చంద్రవతి, విలేజ్ హెల్త్ క్లినిక్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమరావతి సచివాలయంలో మార్చి 11, 12 తేదీల్లో జరుగునున్న జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్...

### హాజరుకానున్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం బ్యూరో చీఫ్: మార్చి 10, నంది పత్రిక మార్చి 11, 12 తేదీలలో అమరావతి సచివాలయం ఐదవ బ్లాక్ నందు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించనున్న కలెక్టర్ల సమావేశానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి హాజరుకానున్నారు.
రెండు రోజులు పాటు సుదీర్ఘంగా జరిగే కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో జిల్లాల వారీగా అభివృద్ధి, సంక్షేమం, ప్రజాభిప్రాయం, రెవిన్యూ, రెవిన్యూ ఎర్నింగ్ డిపార్ట్మెంట్స్, స్కిల్ అండ్ ఎంప్లాయిమెంట్, వెల్ఫేర్ ప్రోగ్రామ్స్ అండ్ ఎంపవర్మెంట్, పి జి ఆర్ ఎస్, సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్, భూ పరిపాలన, ఈ ఆఫీస్, పెట్టుబడుల ప్రతిపాదనలు, కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు, స్వర్ణాంధ్ర ఏ 2047 పది సూత్రాలు, లా అండ్ ఆర్డర్ తదితర అంశాలపై విపులంగా సమీక్షించనున్నారు.

## జిల్లాలో పెండింగ్ లో ఉన్న ఏకీకృత కుటుంబ నమోదును నూరు శాతం పూర్తి పూర్తిచేయాలి

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం బ్యూరో చీఫ్ మార్చి 10 నంది పత్రిక జిల్లాలో ఇంకను పెండింగ్ లో ఉన్న ఏకీకృత కుటుంబాల నమోదు కార్యక్రమమును వేగవంతం చేసి పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి మంగళవారం జిల్లాలోని అందరూ ఎంపీడీవోలు, ఎంఎస్ఈఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్ లో ఉన్న 27,865 ఏకీకృత కుటుంబాల నమోదును వేగవంతంగా పూర్తి చేయాలని స్వర్ణ గ్రామ సిబ్బంది మరియు సంబంధిత శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా ఏకీకృత కుటుంబాల నమోదు సమగ్రంగా నిర్వహించడం ఎంతో ముఖ్యమని అన్నారు. ప్రస్తుతం ఇంకా పెండింగ్లో ఉన్న ఏకీకృత కుటుంబాల వివరాలను త్వరితగతిన పరిశీలించి నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా స్వర్ణ గ్రామ మరియు స్వర్ణ వార్డు అధికారి వై.దోసిరెడ్డి తదితరులు ఉన్నారు..

## ఘనంగాసావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి నివాళులర్పించిన ప్రజాసంఘాల నాయకులు

పాములపాడు మార్చి 10 ( నంది పత్రిక)–: జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు. మాల మహానాడు రాయలసీమ అధ్యక్షులు కలబండి అంకన్న ఆధ్వర్యంలో సేవా భారతి వై ఆర్ డి ఎస్ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా సాంఘిక సంఘ సంస్కర్తగా మరియు సమానత్వం కోసం కృషి చేసిందని వారు కొనియాడారు అంతేకాకుండా భారతదేశం లో మహిళా విద్యకోసం బాలికల పాఠశాలలు స్థాపించి మరియు అనగారిన వర్గాల హక్కుల కోసం ఆమె తన జీవితాన్ని అంకితం చేశారని వారు అన్నారు. ఆమె నిరంతర పోరాటాన్ని సమాజానికి ఆమె చేసిన సేవలు ఈరోజు గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారన్నారు ప్లేగు వ్యాధి బాధితుల కోసం సేవ చేస్తూ వ్యాధి బారినపడి మరణించారు. ఈ కార్యక్రమంలో మందారం లక్ష్మీదేవి వైఎస్ఆర్సిపి మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు సయ్యద్ భాష బీసీ సంఘం నాయకులు జి సాయికృష్ణ మండల కో ఆప్షన్ నెంబర్ సయ్యద్ మూర్తుజా అలీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్షావలి సోషల్ వర్కర్ కలబండి నాగరాజు ప్రసాదు తదితరులు



# ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు రెవెన్యూ అధికారులు సమన్వయంతో పని చేయాలి.




**ప్రభుత్వానికి ప్రజల మధ్య రెవిన్యూ శాఖ వారధి, రెవెన్యూ అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి.**

**ప్రభుత్వ కార్యాలయాలలో ఉత్తర ప్రత్యుత్తరాలు ఈ-ఆఫీసులోనే జరగాలి.**

**జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి.**

భీమవరం: బ్యూరో చీఫ్ మార్చి 10, నంది పత్రిక జిల్లా కలెక్టరేట్ పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ అధికారుల సదస్సులో జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పి జి ఆర్ ఎస్, పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ, రెవెన్యూ క్లినిక్స్, రీ సర్వే, 22 ఎ, ఈ-ఆఫీస్, ఆర్ ఓ బి, ఆర్ యు బి నిర్మాణాలు, తదితర రెవెన్యూ అంశాలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, భూ పరిపాలనకు సంబంధించిన సేవలు ప్రజలకు పారదర్శకంగా అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ప్రజల నుంచి వచ్చే అర్జీలు, భూ వివాదాలు, పట్టాదారు పాస్ పుస్తకాల సమస్యలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాల్సిన బాధ్యత రెవిన్యూ అధికారులపై ఉందన్నారు. భూ వివాదాల పరిష్కారం, వెబ్ ల్యాండ్ సేవలు, రైతులకు సంబంధించిన పత్రాల జారీ, ప్రభుత్వ పథకాల అమలుపై అధికారులు ప్రత్యేక ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూ రీసర్వే కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని, రికార్డుల సక్రమ నిర్వహణపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. భూ సేకరణకు సంబంధించిన పనులను నిబంధనలకు అనుగుణంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, పారదర్శకంగా విధులు నిర్వహించాలన్నారు. పిజిఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలన్నారు. ఎటువంటి తప్పులు లేకుండా రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఏప్రిల్ మాసంలో పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ కి సంబంధించి తాజా నివేదికలపై తహసిల్దారులతో చర్చించారు. తక్కువ శాతం సాధించిన నరసాపురం, యలమంచిలి, పోడూరు మండలాలలో నరసాపురం రెవెన్యూ డివిజనల్ అధికారి స్వయంగా పర్యవేక్షించాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో ఉన్న ఇబ్బందులను తహసిల్దారులు జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. మే నెలలో పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ కొరకు ఇప్పటినుండి ప్రణాళిక తయారు చేసుకొని వచ్చే వారం నుండి పనులు ప్రారంభించాలన్నారు. పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ, ఈకేవైసీ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేసేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. జిల్లాలో ప్రతిపాదిత ఆర్ యు బి, ఆర్ ఓ బిల నిర్మాణాలకు సంబంధించి భూ సర్వే, భూమి విలువ, స్ట్రక్చర్ నిర్మాణ అంచనాలు కొరకు సంబంధిత శాఖలు అధికారులు రైల్వే శాఖ అధికారుల సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, రెవిన్యూ డివిజనల్ అధికారులు కె.రామచంద్రారెడ్డి, దోసి రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి వెంకటేశ్వరరావు, జిల్లాలోని మండల్ తహసిల్దార్లు మండల సర్వేయర్లు, ఆర్ అండ్ బి అధికారులు తదితర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



## జాతీయ లోక్ అదాలత్ జయప్రదం పై అధికారులతో సమీక్ష సమావేశం.

**సబ్ జైల్ ను ఆకస్మిత తనిఖీ చేసిన జడ్జ్ బి లీలా వెంకట శేషాద్రి.**



నందికొట్కూరు మార్చి 10 ( నంది పత్రిక ) పట్టణంలోని మంగళవారం స్థానిక కోర్టు ఆవరణలో జూనియర్ సివిల్ జడ్జి దివ్య అధ్యక్షతన మార్చి 14 నిర్వహించే జాతీయ లోక్ అదలత్ కార్యక్రమం జయప్రదం పై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థల సెక్రటరీ సీనియర్ సివిల్ జడ్జి బి లీల వెంకట శేషాద్రి హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ లోక్ అదలత్ కార్యక్రమ సద్వినియోగంపై కక్షిదారులకు అవగాహన కల్పించాలని, కార్యక్రమం జయప్రదం చేయాలని అధికారులకు సూచించారు. సబ్ జైలు ను తనిఖీ : మంగళవారం పట్టణంలోని సబ్ జైల్ ను జూనియర్ సివిల్ జడ్జి దివ్యతో కలిసి జిల్లా న్యాయ సేవాధికార సంస్థల సెక్రటరీ సీనియర్ సివిల్ జడ్జి లీలా శేషాద్రి ఆకస్మిక తనిఖీ చేశారు. కారగారంలో ఉన్న ముద్దాయిలతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం జడ్జి లీలా శేషాద్రి ముద్దాయిల యొక్క కేసు వివరాలను అడిగి తెలుసుకుని, ఉచిత న్యాయ సేవల వినియోగంపై వివరించారు. ఉచిత న్యాయవాది ద్వారా కానీ ఆన్లైన్ ఉచిత హెల్ప్ నెంబర్ 15100 ద్వారా గాని ఫిర్యాదు చేసుకొని తమ సమస్యలు పరిష్కరించుకోవచ్చునని ముద్దాయిలకు సూచించారు.అనంతరం ఆయన జైలు పరిసర ప్రాంతాలను మరియు భోజన వసతులు వైద్య సదుపాయాల గురించి జైల్ ఇంచార్జ్ సూపర్డెంట్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జైలు ఇంచార్జ్ అధికారి చంద్రశేఖర్, ప్యానల్ న్యాయవాది కే వెంకటేశ్వర్లు, వైద్యాధికారి ప్రవీణ్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం:

**రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**నంద్యాలలో ఘనంగా "ప్రజా దర్బార్"**

**అర్జీలను స్వయంగా స్వీకరించి, అధికారులకు ఆదేశాలు జారీ చేసిన మంత్రి ఫరూక్**



నంద్యాల సిటీ బ్యూరో మార్చి 10 ( నంది పత్రిక ) ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటిని త్వరితగతిన పరిష్కరించడమే ధ్యేయంగా రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం నంద్యాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు నిర్వహించిన "ప్రజా దర్బార్" కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలు తమ సమస్యలను మంత్రి ఫరూక్ దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి ఫరూక్ ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, వారి వద్ద నుండి స్వయంగా అర్జీలను స్వీకరించారు. సమస్యల తీవ్రతను బట్టి అక్కడికక్కడే సంబంధిత శాఖల అధికారులతో ఫోన్లో మాట్లాడి, జాప్యం లేకుండా పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ... "ప్రజల చెంతకే పాలనను తీసుకురావాలన్నది మన ప్రభుత్వ సంకల్పం అని. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ఎటువంటి నిర్లక్ష్యం వహించకూడదన్నారు. అర్జీదారులకు సత్వర న్యాయం జరిగేలా చూడటమే మా ప్రాధాన్యత అన్నారు. నంద్యాల నియోజకవర్గ ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ప్రభుత్వం మరియు తెలుగుదేశం పార్టీ పక్షాన నిరంతరం అందుబాటులో ఉంటాం" అని హామీ ఇచ్చారు.

## మత సంప్రదాయాలను గౌరవిస్తూ.. పండుగలను జరుపుకోవాలి..!!



**జిల్లా శాంతి కమిటీ సమావేశంలో జేసీ డా.నిధి మీనా**

వైయస్సార్ కడప బ్యూరో చీఫ్,మార్చి 10 : నంది పత్రిక భిన్నత్వంలో ఏకత్వం భారతదేశము యొక్క ప్రత్యేకత అని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ నిధి మీనా పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు... జిల్లాలో రంజాన్, ఉగాది, శ్రీరామనవమి పండుగల నిర్వహణపై జేసీ డా.నిధి మీనా అధ్యక్షతన మంగళవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్ లో శాంతి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాజంపేట సబ్ కలెక్టర్ భావన,జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు, అడిషనల్ ఎస్పీ ప్రకాష్ బాబు, బద్వేలు, పులివెందుల ఆర్ డి ఓ లు చంద్రమోహన్,చిన్నయ్య, కడప మున్సిపల్ కమీషనర్ రాకేష్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ... మత సంప్రదాయాలను గౌరవిస్తూ.. శాంతియుత, ఆహ్లాదకర వాతావరణంలో.. భక్తి భావంతో రంజాన్, ఉగాది, శ్రీరామనవమి పండుగలను నిర్వహించుకునేలా.. జిల్లా శాంతి కమిటీ సభ్యులు సమన్వయ సహకారాలు అందించాలని తెలిపారు. శాంతియుత,ఆనంద వాతావరణంలో, ఒకరి మతాచారాలను మరొకరు గౌరవించుకుంటూ భక్తి శ్రద్ధలతో రంజాన్, ఉగాది, శ్రీరామ నవమి వేడుకలను నిర్వహించుకుకోవాలని.. శాంతి కమిటీ సంఘం సభ్యులను ఆదేశించారు. అందు కోసం... అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పండుగ ఏర్పాట్లు, ఉత్సవాలు సజావుగా జరిగేలా ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు. మత సామరస్యానికి ప్రతీకగా.. అన్ని మతాల ప్రజల సహకారంతో.. మజీద్ లు, ఈద్గాలు,దేవాలయాల వద్ద ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా ప్రార్థనలు, పూజలు జరిగేలా చూడాలన్నారు.పండుగ వేడుకల సమయంలో ఆలయాలు,మజీద్ ల అన్ని రకాల భద్రతా ఏర్పాట్లను చేపట్టాలని సంబంధిత అధికారులను జేసీ ఆదేశించారు.ఎక్కడైనా ఏవైనా సమస్యలు ఎదురైతే.. వెంటనే అధికారులకు, పోలీసు సిబ్బందికి సమాచార మివ్వలన్నారు.అనవసరమైన విషయాలనుఅత్యుత్సాహంతో.. సోషల్ మీడియాలలో పోస్టు చేయడం వంటి చర్యలను అరికట్టేలా శాంతి కమిటీ సభ్యులు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ విషయంలో పోలీసు శాఖ అప్రమత్తంగా వుండాలన్నారు. పోలీస్ శాఖ ఇచ్చే సూచనలను తప్పక పాటించాలన్నారు. రంజాన్,ఉగాది, శ్రీరామ నవమి పండుగ వేడుకలను ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తి భావంతో జరుపుకునేందుకు అందరూ సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. అన్ని వర్గాల ప్రజలకు, శాంతిభద్రతలకు,మత సామరస్యానికి ఇబ్బంది కలగకుండాప్రార్థనలు,పూజలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన నియమ నిబంధనలను శాంతి కమిటీ సభ్యులు ఖచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పండుగ దినాల్లో నిరంతర నీటి సరఫరా,విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు చేపట్టాలని సంబందిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా శాంతి భద్రతల ఏర్పాట్లపై.. పలువురు శాంతి కమిటీ సభ్యుల అభిప్రాయాలను జేసీ స్వీకరించారు.అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ.... ఉగాది పండుగ తో పాటు రంజాన్ శ్రీరామనవమి పండుగలు వరుస క్రమంలో ఉన్నందున ప్రజలందరూ మత సామరస్యాన్ని పాటిస్తూ వేడుకలు జరుపుకోవాలని అన్నారు.జిల్లాలో మసీదులు దర్గాల వద్ద శాంతియుత వాతావరణంలో ప్రార్థనలు నిర్వహించేందుకు అందరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో మైనారిటీ శాఖ జిల్లా అధికారి హిదియతుల్లా,శాంతి కమిటీ సభ్యులు, పోలీసు శాఖ, వివిధ శాఖల అధికారులు, దేవాదాయ శాఖ,మైనారిటీ అధికారులు,పలువురు అలయ అర్చకులు,మౌజమ్ లు తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్ ప్రాజెక్టులు త్వరగా పూర్తి చేయండి.

**స్మార్ట్ సిటీ చైర్మన్, కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్.**



తిరుపతి చీఫ్ బ్యూరో 10 నంది పత్రిక నగరంలో స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ లో పెండింగ్ లో ఉన్న వాటిని త్వరగా పూర్తి చేయాలని స్మార్ట్ సిటీ చైర్మన్, కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం తిరుపతి స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ 42 బోర్డు సమావేశం స్మార్ట్ సిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. స్మార్ట్ సిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్పీ సుబ్బరాయుడు, జాయింట్ కలెక్టర్, తుడా వి. సి. గోవింద రావు, ఇండిపెండెంట్ డైరెక్టర్లు డాక్టర్ రమాశ్రీ లు ఆన్లైన్ ద్వారా పాల్గొనగా నగరపాలక సంస్థ కార్యాలయం నుండి స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్, కమిషనర్ ఎన్.మౌర్య పాల్గొని పలు అంశాలపై చర్చించి ఆమోదం తెలిపారు. తూకివాకం వద్ద స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ లో భాగంగా ఏర్పాటు చేస్తున్న 6మెగా వాట్ గ్రౌండ్ మౌంటెడ్ సోలార్ ప్రాజెక్ట్ పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇంటిగ్రెటెడ్ కమాండర్ కంట్రోల్ సెంటర్ లో బాగంగా నగరంలో సిసి కెమెరాల ఏర్పాటు పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. స్మార్ట్ సిటీ లో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టు లను త్వరగా పూర్తి చేసేలా నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో బోర్డు డైరెక్టర్ డాక్టర్ రామచంద్రా రెడ్డి, స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, ఈ.ఈ.రవి, తదితరులు పాల్గొన్నారు.



## మహానందిలో ప్రేమ కథ విషాదాంతం

**ఉరి వేసుకొని నవవధువు మృతి**

**ఇది ఆత్మహత్యా? లేక హత్యా?**

**అన్న అనుమానాల మధ్య మిస్టరీగా మారిన ప్రేమకథ**

**కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టిన పోలీసులు**







మహానంది మార్చి 10 ( నంది పత్రిక):- మహానందిలో ఒక ప్రేమకథ విషాదాంతానికి దారి తీసింది.ప్రేమకు కులం అడ్డుకాదని నమ్మి వివాహం చేసుకున్న యువజంట కథ మహానందిలో విషాదంగా ముగిసింది.ప్రియుడు ఆస్పత్రిలో ప్రాణాలతో పోరాడుతుండగాడప్రియురాలు ఉరివేసుకుని మృతిచెందడం కలకలం రేపుతోంది.ఇది ఆత్మహత్యా? లేక హత్యా? అన్న అనుమానాల మధ్య ఈ ప్రేమకథ ఇప్పుడు మిస్టరీగా మారింది." వివరాల్లోకి వెళితే మహానందికి చెందిన శివ మరియు స్వప్న ఒకరిని ఒకరు ప్రేమించు కున్నారు.ఇటీవల కులాంతర వివాహం చేసుకున్నారు.అయితే ఈ వివాహానికి యువకుడి తల్లి తీవ్రంగా వ్యతిరేకించినట్లు సమాచారం.కుటుంబంలో ఏర్పడిన వివాదంతో మనస్తాపానికి గురైన శివ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.స్థానికులు గమనించి వెంటనే ఆస్పత్రికి తరలించగా ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు.ఈ విషయం తెలుసుకున్న స్వప్న తీవ్ర మనస్తాపానికి గురైనట్లు తెలుస్తుంది.అనంతరం మహానంది సమీపంలోని గాంధీ విగ్రహం ఎదురుగా ఉన్న ఒక చెట్టుకు ఉరి వేసుకుని ఆమె మృతదేహం కనిపించింది.స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన వెలుగులోకి వచ్చింది.అయితే ఈ ఘటనపై రెండు కుటుంబాల మధ్య పరస్పర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.స్వప్నను ప్రియుడు కుటుంబ సభ్యులే హత్య చేసి ఉరివేసి ఉండవచ్చని అమ్మాయి బంధువులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు శివ కుటుంబ సభ్యులు మాత్రం స్వప్న బంధువులే ఆమెను చంపి ఉండవచ్చని ఆరోపిస్తున్నారు.ఈ సంఘటనతో ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. స్వప్న మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఆస్పత్రికి తరలించారు.ఎస్ ఐ రామ్మోహన్ రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని వివరాలు సేకరించారు.స్వప్న కుటుంబ సభ్యులు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామన్నారు.పూర్తి వివరాలు త్వరలో వెల్లదిస్తామన్నారు.

## ఇరాన్ యుద్ధ ప్రభావంతో ధరల మోత

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మనదేశ నిత్యావసరాలపై తీవ్ర ప్రభావం చూపించబోతున్నట్టు వార్తలు వస్తున్నాయి. ముఖ్యంగా పెట్రోల్, గ్యాస్, ఎరువుల దిగుమతులకు ఆటంకం ఏర్పడడంతో, అతి త్వరలోనే వీటి నిల్వలు నిండుకుంటాయని భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇదే సంర్భంలో గ్యాస్ ధరలు పెరిగాయి. అలాగే పెట్రో ధరలు పెరుగాయని అంటున్నారు. వీటి ప్రభావంతో నిత్యాసవరాలు కూడా పెరగక తప్పేలా లేదు. ఈ నేపథ్యంలో కేంద్రం స్పందించింది. ముఖ్యంగా పెట్రోల్ ధరలు పెరుగుతాయనే వార్తలను ఖండించింది. కొంతపాలం పాటు నష్టాలను చమురు కంపెనీలు భరిస్తాయని వెల్లడించింది. రాబోయే 6 నుంచి 8 వారాల వరకు ముడి చమురు, శుద్ధి చేసిన పెట్రోల్ నిల్వలు ఉన్నాయని కేంద్రం వెల్లడించింది. అలాగే ఎల్పీజీ సిలిండర్ల నిల్వలు కూడా ప్రస్తుతానికి సరిపోతాయని పేర్కొంది. అయితే గ్యాస్ సిలిండర్ల బుకింగ్ వ్యవధిని 25 రోజులకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది.

# ఏపీ హైకోర్టు న్యాయమూర్తులను మర్యాదపూర్వక కలిసిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి





**తాడేపల్లిగూడెం బ్యూరో: చీప్ మార్చి 10 నంది పత్రిక.** తాడేపల్లిగూడెంలో పలు కార్యక్రమాలలో పాల్గొనేందుకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ దోనాడి రమేష్, జస్టిస్ నైనాల జయసూర్య, జస్టిస్ సత్తి సుబ్బారెడ్డి లను స్థానిక నిట్ కళాశాల నందు మంగళవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలను అందజేశారు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులతో కొద్ది సమయం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన కార్యక్రమాలపై వివరించడం జరిగింది.

రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులను కలుసుకున్న సందర్భంలో ఏలూరు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి జస్టిస్ ఎస్.శ్రీదేవి, తాడేపల్లిగూడెం అడిషనల్ డిస్టిక్ అండ్ సెషన్స్ జడ్జి జస్టిస్ షేక్ సికిందర్ భాష, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీశీ అస్మి, తదితరులు ఉన్నారు. .





# రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**- రైతులకు ఎటువంటి కొరత లేకుండా ముందస్తు ప్రణాళికతో ప్రభుత్వం చర్యలు**
**- గత ప్రభుత్వ కాలంలో పెండింగ్‌లో ఉన్న పరిహారాలను కూటమి ప్రభుత్వం విడుదల చేసింది**
**- యూరియా సరఫరా, ఆర్థిక సహాయంలో ప్రభుత్వం ముందంజ**
**- ఇన్‌పుట్ సబ్సిడీ పెంపు, పంటల బీమా సంస్కరణలు**
**- రైతులకు మద్దతు ధర అమలు...ధరల స్థిరీకరణకు ప్రభుత్వం కట్టుబాటు**
**- వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోంది... రైతు సంక్షేమంలో రాజీ లేదు : మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**అమరావతి, బ్యూరో చీప్ మార్చి 10 నంది పత్రిక:** రాష్ట్రంలో రైతులు పండించిన పంటలకు మద్దతు ధర దక్కడం లేదంటూ వైసీపీ నేతలు ముసలికన్నీరు కారుస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రంగా మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంపై కావాలనే తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తూ మంగళవారం విజయవాడ క్యాంప్ కార్యాలయం నుండి ఓ ప్రకటన విడుదల చేశారు. రైతుల సమస్యల విషయంలో కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ముందుండి పనిచేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలోనే రైతులు అప్పులపాలై తీవ్ర నష్టాల్లో కూరుకుపోయారని ఆయన విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం రైతులకు అన్ని విధాలా అండగా నిలుస్తోందని చెప్పారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని రైతులకు సకాలంలో అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఎరువుల సరఫరా పూర్తిగా పారదర్శకంగా జరుగుతోందని పేర్కొన్నారు. అయినప్పటికీ వైసీపీ నేతలు కావాలనే ప్రభుత్వంపై బురద చల్లడమే తమ ప్రధాన పనిగా పెట్టుకున్నారని మంత్రి అచ్చెన్నాయుడు విమర్శించారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కీలక నిర్ణయాలు తీసుకుందని ఆయన వివరించారు. రైతులకు ఉచిత పంటల భీమా అందిస్తున్నామని, ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ కూడా అందించామని చెప్పారు. రైతు సంక్షేమం విషయంలో కూటమి ప్రభుత్వం ఎప్పటికీ రాజీపడదని, అన్నదాతల అభ్యున్నతే తమ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. అలాగే తప్పుడు కథనాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలని సాక్షి పత్రికను ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో యూరియా సరఫరా సమర్థవంతంగా రాష్ట్రంలో రైతులకు అవసరమైన యూరియా ఎరువుల సరఫరాను ప్రభుత్వం సమర్థవంతంగా నిర్వహిస్తోందని మంత్రి తెలిపారు. ఖరీఫ్ 2025 సీజన్‌కు అవసరమైన 6.22 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాకు ముందుగానే ప్రణాళిక రూపొందించి 8.70 లక్షల మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ఇందులో 7.50 లక్షల మెట్రిక్ టన్నుల అమ్మకాలు జరిగాయని, సుమారు లక్ష మెట్రిక్ టన్నుల నిల్వతో ఖరీఫ్ సీజన్‌ను విజయవంతంగా పూర్తి చేశామని తెలిపారు. రబీ 202526 సీజన్‌కు కేంద్ర ప్రభుత్వం 9.38 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించిందని చెప్పారు. ఫలితంగా ఇప్పటివరకు 10.20 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను రాష్ట్రంలో అందుబాటులో ఉంచి ఫిబ్రవరి నెలాఖరుకే రైతుల అవసరాలను పూర్తిగా తీర్చామని తెలిపారు. గత రబీతో పోల్చితే వరి, మొక్కజొన్న సాగు సుమారు 5 లక్షల హెక్టార్లలో పెరిగినా ఎక్కడా యూరియా కొరత తలెత్తలేదని తెలిపారు. అదేవిధంగా ఎరువుల బఫర్ స్టాక్ నిర్వహణకు ప్రతి సంవత్సరం కేటాయించే రూ.40 కోట్లకు అదనంగా 202526 సంవత్సరానికి మరో రూ.45 కోట్లు కేటాయించామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 8,489 రైతు సేవా కేంద్రాల నిర్వహణకు 202627 సంవత్సరానికి రూ.15.67 కోట్లు కేటాయించామని చెప్పారు. ప్రస్తుతం సుమారు 70 శాతం యూరియాను రైతు సేవా కేంద్రాల ద్వారానే రైతులకు సరఫరా చేస్తున్నామని మంత్రి వివరించారు.

**అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ ద్వారా రైతులకు అధిక ఆర్థిక సహాయం** రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని సూపర్ సిక్స్ లో భాగంగా అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకాన్ని అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ పథకం ద్వారా ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరానికి రూ.20,000 ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వ కాలంలో రైతు భరోసా పేరుతో రాష్ట్రం రూ.13,500 ఇస్తామని ప్రకటించినప్పటికీ రాష్ట్రం నుంచి కేవలం రూ.7,500 మాత్రమే ఇచ్చి, కేంద్రం ఇచ్చిన రూ.6,000ను కలిపి మొత్తం రాష్ట్రం ఇచ్చినట్లుగా ప్రకటించారని ఆయన విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తున్న పథకం కింద అర్హత కలిగిన వెబ్‌ల్యాండ్ భూ యజమానులు, అటవీ భూమి సాగుదారులకు సంవత్సరానికి రూ.20,000 మూడు విడతలుగా అందిస్తున్నామని తెలిపారు. ఇందులో రాష్ట్రం నుంచి రూ.14,000, కేంద్రం నుంచి పీఎం కిసాన్ ద్వారా రూ.6,000 అందుతున్నాయని చెప్పారు. 202526 ఆర్థిక సంవత్సరంలో ఈ పథకం అమలుకు రూ.6,300 కోట్లు కేటాయించామని, ఇప్పటికే రెండు విడతలుగా మొత్తం రూ.6,309.44 కోట్లు రైతు కుటుంబాలకు పంపిణీ చేశామని మంత్రి వివరించారు.

**పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ** పంట నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. వరి పంటకు ఇన్‌పుట్ సబ్సిడీని రూ.17,000 నుంచి రూ.25,000కు పెంచామని చెప్పారు. జూన్ 2024 నుంచి ఇప్పటివరకు సుమారు 2 లక్షల మంది రైతులకు రూ.310 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీగా అందించామని వెల్లడించారు. గత ప్రభుత్వ కాలంలో ఆత్మహత్యలు చేసుకున్న 81 మంది రైతుల కుటుంబాలకు చెల్లించకుండా మిగిలిపోయిన రూ.5.67 కోట్ల నష్టపరిహారాన్ని కూడా ప్రస్తుత ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. అదేవిధంగా మరో 214 మంది రైతుల కుటుంబాలకు రూ.14.98 కోట్ల నష్టపరిహారం చెల్లించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఉద్యానవన పంటలు ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతులకు కూడా రూ.50 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీగా అందించామని చెప్పారు. అదేవిధంగా గతంలో సాంకేతిక కారణాలతో మిగిలిపోయిన 1.21 లక్షల మంది రైతులకు రూ.147.34 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ విడుదలకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని మంత్రి వెల్లడించారు. అరకు ప్రాంతంలోని కాఫీ తోటల్లో కాఫీ బెర్రీ బోరర్ వ్యాధి వలన నష్టపోయిన 81 మంది రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీగా రూ.7,23,825 ప్రభుత్వం మంజూరు చేసిందని చెప్పారు.

**పంటల బీమా పథకంలో సంస్కరణలు** రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పంటల బీమా పథకాన్ని ప్రభుత్వం సమగ్రంగా పునఃసమీక్షించిందని మంత్రి తెలిపారు. వ్యవసాయ, రెవెన్యూ, పౌర సరఫరాల మంత్రులతో క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసి పథకం అమలుపై విశ్లేషణ చేసి కీలక నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. ఖరీఫ్ 2024 సీజన్‌కు ఈ–క్రాప్ నమోదు ఆధారంగా ఉచిత పంటల బీమా అమలు చేశామని తెలిపారు. అనంతరం రైతు కూడా బాధ్యతాయుత భాగస్వామిగా ఉండేలా రబీ 202425 నుంచి స్వచ్ఛంద నమోదు విధానాన్ని ప్రవేశపెట్టామని చెప్పారు. గత ప్రభుత్వ కాలంలో బీమా ప్రీమియంలు చెల్లించకపోవడంతో మూడు సీజన్లకు సంబంధించిన రూ.1,990.06 కోట్ల ఆర్థికభారం ప్రస్తుత ప్రభుత్వంపై పడిందని ఆయన వెల్లడించారు. అయినప్పటికీ రైతులకు నష్టం కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ప్రస్తుతం అమలు చేస్తున్న ఖరీఫ్ 2024, రబీ 202425, ఖరీఫ్ 2025 సీజన్లకు సంబంధించిన బీమా క్లెయిమ్‌ల పరిష్కారం కొనసాగుతోందని చెప్పారు. రైతుల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. 202627 ఆర్థిక సంవత్సరానికి పంటల బీమా పథకం అమలుకు రూ.250 కోట్లు ప్రతిపాదించినట్లు మంత్రి తెలిపారు.

**ధరల స్థిరీకరణకు ప్రభుత్వ కట్టుబాటు** వ్యవసాయ పంటలకు కనీస మద్దతు ధర (మీస్రా) అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. ధరల స్థిరీకరణ నిధి (ఫ్రాఫీ) కింద రైతులకు మార్కెట్‌లో ధరలు తగ్గినప్పుడు వెంటనే ఆదుకునేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. 202526 సంవత్సరానికి ప్రభుత్వం రూ.300 కోట్లు బడ్జెట్‌లో కేటాయించినప్పటికీ రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటికే సుమారు రూ.588 కోట్ల వరకు ఖర్చు చేసినట్లు మంత్రి వెల్లడించారు. పొగాకు పంటకు రూ.240 కోట్లు, మామిడి పంటకు రూ.190 కోట్లు, ఉల్లి కొనుగోలుకు రూ.17.20 కోట్లు, ఉల్లి నష్టపరిహారంగా రూ.128.33 కోట్లు, కోకో పంటకు రూ.12 కోట్లు వెచ్చించి రైతులకు మద్దతు అందించామని తెలిపారు. మిర్చి ధరలు పతనమైన సందర్భంలో రైతులను ఆదుకోవడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన ప్రయత్నాల ఫలితంగా కేంద్ర ప్రభుత్వం మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ (వీఎూ) కింద ఒక క్వింటాకు రూ.11,781.25 వీఖ్రా ధర నిర్ణయించిందన్నారు. గతంలో 2017లో మిర్చి ధరలు తగ్గినప్పుడు ప్రభుత్వం సుమారు రూ.130 కోట్లు వెచ్చించి 55 వేల మంది రైతులకు క్వింటాకు రూ.1500 చొప్పున చెల్లించిందని మంత్రి తెలిపారు. అయితే వైసీపీ ప్రభుత్వ హయాంలో 2020లో మార్కెట్ ధర రూ.12,000 ఉన్నప్పటికీ కేవలం రూ.7,000 మద్దతు ధర ప్రకటించి అమలు చేయడానికి నిధులు కూడా మంజూరు చేయలేదని విమర్శించారు. 201924 మధ్య రూ.2,140 కోట్ల బడ్జెట్ కేటాయించి కేవలం రూ.1,475 కోట్లు మాత్రమే ఖర్చు చేసి రూ.7,700 కోట్లు ఖర్చు చేసినట్లు ప్రచారం చేశారని మంత్రి విమర్శించారు. కడప, కర్నూలు జిల్లాల్లో ఉల్లి రైతుల నుంచి ఉల్లి కొనుగోలుకు రూ.17.56 కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. అలాగే ఉల్లి పంట నష్టపరిహారాన్ని హెక్టారుకు రూ.25 వేల నుంచి రూ.50 వేలకు పెంచి రైతులకు రూ.128.33 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. గతంలో వైసీపీ ప్రభుత్వం క్వింటాకు రూ.770 మీస్రా ప్రకటించి కేవలం 129 మంది రైతుల నుంచి 972 మెట్రిక్ టన్నుల ఉల్లి మాత్రమే కొనుగోలు చేసి బాధ్యత తప్పించుకుందని మంత్రి విమర్శించారు. 202425లో కొబ్బరికి గత పది సంవత్సరాల్లో అల్‌టైం రికార్డు ధర లభించడంతో రైతులు లాభపడ్డారని తెలిపారు. 201924 మధ్య వైసీపీ ప్రభుత్వ కాలంలో రైతులు ధాన్యం అమ్మిన తర్వాత డబ్బుల కోసం 54 రోజుల వరకు వేచి చూడాల్సి వచ్చేదన్నారు. 202324 రబీ సీజన్‌కు సంబంధించిన రూ.1,674 కోట్లు రైతులకు చెల్లించకుండా మిగిలిపోయాయని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ బకాయిలన్నీ చెల్లించిందన్నారు. 202425 ఖరీఫ్, రబీ సీజన్లలో మొత్తం రూ.13,858 కోట్లు ధాన్యం కొనుగోలు సొమ్మును రైతులకు చెల్లించామని చెప్పారు. 202526 సీజన్‌లో 51 లక్షల టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. 11-02-2026 నాటికి 7,31,957 మంది రైతుల ఖాతాల్లో రూ.10,571 కోట్లు జమ చేశామని చెప్పారు. ఇందులో 55 శాతం చెల్లింపులు 8 గంటల్లోపు, 38 శాతం 8 నుంచి 24 గంటల్లో జమ చేశామని తెలిపారు. గత 20 నెలల్లో ఏ పంట ధర తగ్గినా రైతులు నష్టపోకూడదనే లక్ష్యంతో ధరల స్థిరీకరణ నిధి ద్వారా రూ.588 కోట్లు ఖర్చు చేసి సుమారు లక్ష మంది రైతులను ఆదుకున్నామని మంత్రి తెలిపారు. 202627 సంవత్సరానికి ధరల స్థిరీకరణ నిధి కింద రూ.500 కోట్లు కేటాయించామని, అవసరమైతే ఇంకా నిధులు వెచ్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. అదేవిధంగా 202627 సంవత్సరానికి మార్కెటింగ్ శాఖకు రూ.515.39 కోట్ల బడ్జెట్ ప్రతిపాదించినట్లు మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.



## భీమనపల్లె వెంకటసుబ్బయ్య కు ఘన సన్మానం



**నంద్యాల ప్రతినిధి. మార్చి 10 . (నంది పత్రిక ):** నంద్యాల శ్రీ బద్రావతి భావనారాయణ స్వామి వారి దేవాలయ కళ్యాణమండపం నందు సమావేశం ఏర్పాటు చేశారు.విజయవాడ శ్రీ మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రం నందు అఖిలభారత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం నంద్యాల వాస్తవ్యులైన భీమనపల్లెవెంకటసుబ్బయ్య ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నుకోవడం జరిగినద.ఈ కార్యక్రమంలో భీమనపల్లె వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ నాకు ఇంతటి బాధ్యతను ఇచ్చిన అధ్యక్షులు జీవీ నాగేశ్వరరావు కి అఖిలభారత సంఘం పెద్దలు కందగడ్ల స్వామి కి గడ్డం జగన్నాథం కి ఉపాధ్యక్షులు. వద్ది నరసింహులు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కులభారతవులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు అలాగే ఈ రాష్ట్ర కమిటీలో ఉన్న సభ్యులను ఘనంగా సన్మానించడం జరిగినది.ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు చెన్న వెంకటేశ్వర్లు గాజుల శంకర్ పుత్తరామకృష్ణ సతీష్ మద్దాల మోహన్ కార్యదర్శి గుద్దేటి వెంకటరామయ్య చింతలపల్లి వాసు సింగరి సురేష్ కోట బాల వెంకటసుబ్బయ్య చేపూరి మురళీకృష్ణ దోమల చక్రపాణి పల్లె ఈశ్వరయ్య మహిళా సంఘ సభ్యురాలు జింక రాజేశ్వరి కోట వెంకటరత్నమ్మ తదితరులు పాల్గొనడం జరిగినది.

## పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

### ఎంఈఓ శోభా వివేకావతి



**ఆళ్లగడ్డ, ప్రతినిధి మార్చి 10 నంది పత్రిక** పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహించేందుకు మండలంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ శోభా వివేకావతి తెలిపారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం ఎంఈఓ మాట్లాడుతూ ఈనెల 16న పదవ తరగతి పరీక్షలు ప్రారంభమవుతాయన్నారు. పట్టణంలో ఆరు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. సెయింట్ ఆన్స్ పాఠశాల, ప్రభుత్వ బాలుర, ప్రభుత్వ బాలికల పాఠశాల, కే.పి.జి, ఏ వి ఆర్ పాఠశాల, ప్రజ్ఞా డిగ్రీ కళాశాలలో మొత్తం 1315 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారన్నారు. ప్రశ్నాపత్రాలు పోలీస్ స్టేషన్ కి చేరుకున్నాయన్నారు. ఆరు పరీక్ష కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. విద్యార్థులు ఎటువంటి ఆందోళనకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసి మంచి మార్కులు సాధించాలని ఎంఈఓ ఆకాంక్షించారు.

## శ్రీశైలం కాలినడకన వెళ్లే భక్తులకు ఉచిత వైద్య సేవలు.

### వైద్య సేవలను పర్యవేక్షించిన మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి.





**నందికొట్కూరు మార్చి 10( నంది పత్రిక)** శ్రీశైలం శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయం దర్శనానికి కాలినడకన వెళ్లే భక్తులకు పట్టణ సమీపంలోని జమ్మి చెట్టు వద్ద మన ఊరు మన గుడి మన బాధ్యత ఆధ్వర్యంలో ఆయుర్వేదం అల్లోపతి ఉచిత వైద్య సేవలు కార్యక్రమాన్ని ఈ టార్చ్ నంద్యాల చాప్టర్ వ్యవస్థాపకులు శివకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం భక్తులకు చైర్మన్ సుధాకర్ రెడ్డి ఆయుర్వేద వైద్య సేవలో భాగంగా కర్పూర తైలంతో కూడిన ఆయిల్ ను కాలినడకన వెళ్తు నొప్పులతో ఇబ్బంది పడుతున్న పలువురు భక్తులకు చైర్మన్ మర్దన చేస్తూ తన సేవా దృక్పథాన్ని చాటుకున్నారు . అదేవిధంగా పట్టణంలోని చక్రపాణి (మాజీ విద్యా కమిటీ చైర్మన్ ) శ్రీశైలం కాలినడకన వెళ్లే భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. దీంతో భక్తులు అన్నదాన వితరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్నారు.ఈ సందర్భంగా చైర్మన్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ భక్తి పరవశంతో ఎన్నో కిలోమీటర్లు కాలినడకన నడుచుకుంటూ ఆ పరమశివుడి సన్నిధాన దర్శనానికి వెళ్లే భక్తులకు ఎంతోమంది పట్టణానికి చెందిన వ్యక్తులు సేవా దృక్పథంతో ఉచిత అన్నదానం, ఫలహారాలు , వాటర్ బాటిల్స్ లో పంపిణీ చేయడం అభినందించదగిన విషయం అన్నారు. జమ్మి చెట్టు వద్ద పట్టణ ప్రజలకు మరియు శ్రీశైలం కాలినడకన వెళ్లే భక్తులకు ముందు చూపుతో ప్రభుత్వం ద్వారా బోరు వేయించి వారికి త్రాగునీటి సౌకర్యం కల్పించే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీంతో భక్తాది ప్రజలకు ఎంతో దోహదపడుతుందని చాలా సంతోషకరంగా ఉందన్నారు. శ్రీశైలం కాలి నడకన వెళ్లే భక్తులకు సేవా కార్యక్రమాల్లో పాల్గొని అవకాశం మహాభాగ్యం అని , ఆ పరమశివుడు ఆశీస్సులు పట్టణ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నంది కళాశాల ప్రిన్సిపల్ బద్దుల శ్రీకాంత్, కౌన్సిలర్ లాలు ప్రసాద్, సగినేలా అచ్చన్న, తదితరులు పాల్గొన్నారు.


## యువతకు మార్గదర్శకంగా నిలుస్తున్న హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్.

**కేసముద్రం, మార్చి 10(నంది పత్రిక):** ఇంటికన్నె హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ 3 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం కేక్ కటింగ్ చేసి సంబరాలు చేసుకున్నారు. ప్రజలకు మరెన్నో సేవలు చేస్తామని ఫౌండేషన్ బాధ్యులు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నలమాస సందీప్ మాట్లాడుతూ ఇప్పటివరకు ఫౌండేషన్ తరుపున 43 మృతుల కుటుంబాలకు ప్రతి ఒక్క కుటుంబానికి 100 కేజీల బియ్యాన్ని అందజేసినట్లు తెలిపారు. సొంత డబ్బులతో 50 మంది సభ్యులు ప్రతినెల 100 రూపాయలు వేసుకొని ఇప్పటివరకు రూ.2 లక్షల 24 వేల 532 లను స్వయంగా ఖర్చు పెట్టినట్లు తెలిపారు. ఈ ఫౌండేషన్ ఇలాగే ముందుకు సాగేలా ప్రజలు ఆశీర్వదించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎండీ షరీఫ్, ప్రధాన కార్యదర్శి కోతి సాయిరాం, సహాయ కార్యదర్శి గంధసిరి మల్లేష్, కోశాధికారి గంధసిరి నరేష్, డైరెక్టర్లు మధురకోలా నరేష్, చిర్ర సాయి, గంధసిరి వెంకటేష్, సోమారపు శశివర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలు సులభంగా ప్రజల వద్దకు చేరాలి.





**ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై మార్చి 12న తేదీన ప్రజా ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం.**

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు.**

**ములుగు జిల్లా బ్యూరో మార్చి 10 ( నంది పత్రిక)** ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు మరింత సులభంగా చేరాలని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై మార్చి 12వ తేదీన ప్రజా ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు హైదరాబాద్ నుంచి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా జరుగుతున్న పారిశుధ్య పనులు, ఫైల్ క్లియరెన్స్, మార్చి12న సర్పంచ్, కౌన్సిలర్ లకు ఏర్పాటు చేయనున్న శిక్షణ కార్యక్రమంపై సుదీర్ఘంగా చర్చించి జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు.నూతనంగా ఎన్నికైన స్థానిక ప్రజాప్రతినిధుల పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రభుత్వం నిర్వహిస్తున్న మొదటి కార్యక్రమం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో వారి భాగస్వామ్యం కీలకంగా ఉంటుందని శిక్షణ కార్యక్రమంలో కార్యచరణ ఉద్దేశం ప్రతి ఒక్కరికి అర్థమయ్యే విధంగా తెలియజేయాలన్నారు. ప్రభుత్వం ప్రాధాన్యత పది థీమ్స్ ప్రధాన అంశాలపై ప్రజా ప్రతినిధులు వారి పాత్రను స్పష్టంగా వివరిస్తూ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్లు సి.హెచ్.మహేందర్ జి, సంపత్ రావు లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ గది నుంచి ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణ, ఫైల్స్ క్లియరెన్స్ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా విజయవంతంగా జరుగుతున్నదని కలెక్టర్ తెలిపారు. క్షేత్ర స్థాయి సందర్శనలో సర్పంచ్, మున్సిపల్ చైర్ పర్సన్, వార్డు కౌన్సిలర్ల భాగస్వామ్యం, పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమంలో ఉండటం గమనించినట్లు కలెక్టర్ తెలిపారు. మార్చి 12వ తేదీన స్థానిక ప్రజా ప్రతినిధులకు నిర్వహించే శిక్షణ కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ప్రతి ప్రజా ప్రతినిధికి ఆహ్వానం అందేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. ప్రోటోకాల్ ప్రకారం వివిఐపి, వి.ఐ.పి. లకు ఆహ్వానం అందేలా జాగ్రత్తలు పాటించినట్లు అన్నారు. శిక్షణ కార్యక్రమానికి వచ్చే ప్రజా ప్రతినిధులకు అవసరమైన ఆహారం, ఇతర ఏర్పాట్లు కూడా కల్పించామని, ఆడియో, వీడియో వ్యవస్థ సరిగ్గా ఉండేలా చర్యలు చేపట్టామని అన్నారు.శిక్షణ కార్యక్రమంలో ఉదయం సెషన్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణ, 10 థీమ్స్ లో వివిధ శాఖల ద్వారా చేపట్టే పనులు, ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంపై అవగాహన కల్పిస్తామని, లంచ్ అనంతరం పిఆర్ చట్టం, మున్సిపల్ చట్టంపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.ఈ వీడియో సమావేశంలో డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, డి డబ్ల్యు ఓ ప్రేమలత, డిఇఓ సిద్ధార్థ రెడ్డి, మున్సిపాలిటీ కమిషనర్ రమేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరిత గతిన పూర్తి చేయాలి






**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**ములుగు జిల్లా బ్యూరో మార్చి 10 ( నంది పత్రిక)** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందిస్తుందని మొదటి విడతలో మంజూరు అయిన లబ్ధిదారులు తమ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరిత గతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం 99 రోజులు నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. వెంకటాపూర్ మండల కేంద్రంలో, నల్ల గుంట, ఎల్లారెడ్డి పల్లె గ్రామాలలోని నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను, గ్రామాల్లో జరుగుతున్న పరిశుభ్రత కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వెంకటాపూర్, నల్ల గుంట, ఎల్లారెడ్డి పల్లె, గ్రామాల్లో మొత్తం ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని , వాటిలో ఎన్ని ఇండ్లు నిర్మాణాలు పూర్తి అయ్యాయని, మిగిలినవి ఏ.ఏ దశలో ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఇంటి నిర్మాణానికి అవసరమైన మెటీరియల్ ను లబ్ధిదారులకు తక్కువ ధరకు ఇప్పించి ఇండ్ల నిర్మాణపు పనులు త్వరగా పూర్తి అయ్యేలా కృషి చేయాలన్నారు. ఇప్పటి వరకు నిర్మాణం అయినంత వరకు లబ్ధిదారుల అకౌంట్ లలో డబ్బులు జమ అవుతున్నాయా అని ఆరా తీశారు. ఏ కారణాల చేత ఇండ్ల నిర్మాణాలు పెండింగ్ లో ఉన్నాయి అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. వివిధ దశలో మిగిలి ఉన్న నిర్మాణ పనులను కూడా పూర్తి చేస్తే చివరి బిల్లు కూడా వస్తుందని త్వరగా పూర్తి చేసుకొని ఉగాది పండుగ వరకు గృహ ప్రవేశాలు చేపట్టాలన్నారు. మంజూరు చేసిన ఇళ్లను లబ్ధిదారులు ఏప్రిల్ నెలలో పనులు ప్రారంభించక పోతే రద్దు చేసే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలో పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ప్రజలు తమ ఇల్లు మరియు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిశుభ్రత ద్వారా అనేక రకాల సీజనల్ వ్యాధులను నివారించవచ్చని అన్నారు.పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజలు కూడా ఈ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని స్వచ్ఛమైన పరిసరాల నిర్మాణానికి సహకరించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి సూర్యనారాయణ, వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ మామిడి శెట్టి సుగుణ, రామప్ప ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మెన్ మిల్కురి ఐలయ్య, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.




# యువ క్రికెటర్లకు ప్రేరణ

తొలిసారిగా కపిల్ దేవ్ సార్థ్యంలోని క్రికెట్ టీమ్ ప్రపంచ కప్ గెలిచిన 1983 నుంచి ఇప్పటి వరకు అనేక మార్పులు వచ్చాయి. క్రికెట్‌లో రూల్స్ మారాయి. అనేక నిబంధనలు వచ్చి పడ్డాయి. ట్వంటీ ట్వంటీ వచ్చింది. కొత్తగా ఐపిఎల్ మ్యాచ్‌లు వచ్చాయి. ఇవన్నీ కూడా యువ క్రెటర్లను ఆకర్షిస్తున్నాయి. ఇలా ఎన్ని మార్పులు వస్తున్నా..భారత్ క్రికెట్ వన్నె తగ్గకుండా పోరాడుతున్న స్ఫూర్తి అభినందనీయం. అంతేకాదు.. భారత్ క్రికెట్‌లో కొత్త నీరు నిరంతరంగా ప్రవహిస్తూనే ఉంది. సచిన్ టెండూల్కర్, గంగూలీ, యువరాజ్ సింగ్, జడేజా, వీరేంద్ర సెహ్వాగ్ ఇలా ఎందరో క్రికెటర్లు మన టీమ్ పనితనాన్ని మెరుగు పర్చారు. ధోనీ, విరట్ కోహ్లీ, రోహిత్ శర్మ లాంటి వారు క్రికెట్ స్వరూపాన్నే మార్చేశారు. ఇక మొన్న జరిగిన టీ ట్వంటీ వరల్డ్ కప్ పోటీల్లో భారత్ మరోమారు సత్తా చాటింది. ఇందులో గమనించాల్సిన విషయం ఏమంటే సంజూ శంసన్ విశ్వరూపం. అతడి ఆటతీరు చూడగానే సమయాను కూలంగా ధోనీలా, విరాట్‌లా, రోహిత్ శర్మలా విజృంభించగల నైపుణ్యం కనిపించింది. అన్నింటికి మించి అతను చేసిన ఓ చిన్న పని భారత ఔన్నత్యాన్ని, క్రికెట్ గొప్పతనాన్ని చాటింది. ఇంగ్లడ్తో జరిగిన సెమిస్‌లో సెంచరీ మిస్ అయిన సంజూ శాంసన్ మ్యాన్ ఆఫ్‌ది మ్యా,÷-÷-గా ఎన్నికయ్యాడు. కానీ భారత్ విసిరిన 250 పైన పరుగుల ఛాలెంజ్‌లో ఇంగ్లడ్ యువ కిశోరం బెథెల్ అద్భుతంగా రాణించాడు. ఒంటరి పోరుతో సెంచరీతో భారత్‌కు వణుకు పుట్టించాడు. అతను ఔట్ కాకుండా ఉంటే...భారత్ వెనుదిరుగేదే. సంజూ శాంసన్ తనకు దక్కిన మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును బెథెల్‌కు అందించారు. అతనే నిజమైన హీరో అని పొగిడారు. సంజూ చేసిన ఈ ఒక్క పనితో భారత్ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటింది. అయితే అదే సంజూను మనం గుర్తించి, జట్టులోకి తీసుకోవడం లో రాజకీయాలు ఆడామని ఒప్పుకోవాల్సిందే. ప్రతిభకు ఏదీ అడ్డం కాదని, క్రీడల్లో రాజకీయాలు ఉండరాదని మనం గుర్తించాలి. అందులే ఇలాంటి వారందరినీ స్ఫూర్తిగా యువతలో కొత్త ఆశలు చిగురింప చేశారు. క్రికెట్‌లోచోటు దక్కేది 11 మందికే అని తెలిసినా భారత యువరక్తం ఇప్పుడు లక్షల్లో శిక్షణ తీసుకుంటున్నారు. తాము క్రికెటర్లుగా ఎదగాలనుకుంటున్నారు. ఇలాంటి వారు జాతీయ జట్టులో చోటు దక్కించుకోకున్నా, క్రికెట్‌ను నిలబడెతున్నారని తెలుసుకోవాలి. అందుకే ఇప్పుడు ఎక్కడ చూసినా క్రికెట్ కోచింగ్ సెటర్లు వెలిశాయి. ప్రతి ఇంట్లో ఒకరు క్రికెట్ బ్యాట్ పట్టుకుని మైదానంలోకి పరుగెడుతున్నాడు. ఇది ఓ రకంగా ప్రేరణ. యువతకు స్ఫూర్తి. అటు విమెన్ క్రికెట్ అయినా, ఇటు మెన్ క్రికెట్ అయినా ప్రతి ఒక్కరూ శిక్షణకు దిగుతున్నారు. మొత్తంగా టీమిండియా వరుసగా రెండోసారి, మొత్తంగా మూడో పర్యాయం టీ20 ప్రపంచకప్‌లో చాంపియన్‌గా నిలిచింది. అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, ఇషాన్ కిషన్, తిలక్ వర్మ వంటి యోధులు ఇప్పుడున్న జట్టుకు వెన్నముక గా నిలిచారు. జస్‌ప్రీత్ బుమ్రా బౌలింగ్‌ను ముందుండి నడిపించాడు. అవసరమనుకున్న ప్రతిసారీ వికెట్ పడగొట్టి ప్రస్తుత తరంలో ప్రపంచ అత్యుత్తమ బౌలర్‌గా తనపేరును సార్థకం చేసుకున్నాడు. హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్ ఆల్‌రౌండ్ మెరుపులతో టీమిండియా ఆధిపత్యానికి ఎదురులేక పోయింది. జట్టులోని ఆటగాళ్లంతా కలిసికట్టుగా కదంతొక్కి ప్రపంచకప్ సంగ్రామంలో భారత్ మరోమారు విశ్వవిజేతగా ఆవిర్భవించడంలో విశేషంగా దోహదపడ్డారు. సమర్థ నాయకుడిగా ముందుండి నడిపించిన సూర్యకుమార్ జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. ఈ విజయంతో భారత్‌కు ఐసీసీ ట్రోఫీలు అందించిన దిగ్గజాలు కపిల్ దేవ్, ఎంఎస్ ధోనీ, రోహిత్ శర్మ సరసన నిలిచాడు.

## పదవ తరగతి చదువుతున్న పట్టణ ఆర్యవైశ్య విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ




**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 10 నంది పత్రిక** ఆవోపా చీఫ్ ఎడిటర్ రాంప్రసాద్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆవోపా శాశ్వత సేవానిధి కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు పట్టణంలోని ఆవోపా సేవాసదన్ లో పట్టణంలో చదువుతున్న 25 మంది ఆర్యవైశ్య పదవ తరగతి విద్యార్థులకు సరస్వతీ పూజా కార్యక్రమం ఏర్పాటు చేసి 10 వేల రూపాయల విలువ గల పరీక్షకు సంబంధించిన మెటీరియల్ అందజేశారు ఈ కార్యక్రమానికి అవోపా కమిటీ మెంబర్స్ విద్యార్థులు వారి తల్లిదండ్రులు, విద్యార్థులు హాజరయ్యారు అనంతరం సరస్వతి మాత పూజా కార్యక్రమం అనంతరం, విద్యార్థులకు వేద పండితులు వేద ఆశీర్వచనము చేశారు పట్టణ అవోపా సేవా కార్యక్రమాల గురించి కొనియాడారు జన్మదినోత్సవాన్ని జరుపుకుంటున్న ఆంగ్ల ఉపాధ్యాయులు రాంప్రసాద్ విద్యార్థులకు పరీక్షకు సంబంధించిన మెలుకువలు సూచనలు తెలిపారు.




## బొల్లవరం గ్రామంలో వైభవంగా పెద్దమ్మ జాతర ఉత్సవం

**ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**



**మహానంది మార్చి 10 (నంది పత్రిక):-** మహానంది మండలం బొల్లవరం గ్రామంలో పెద్దమ్మ జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు గ్రామస్థులతో పాటు భక్తులను అలరిస్తున్నాయి.కేరళ రాష్ట్రానికి చెందిన కళాకారులు డప్పులతో ప్రదర్శించిన నృత్యాలు,చెక్కభజనలు ఆకట్టుకున్నాయి.పెద్దమ్మ జాతర మహోత్సవం సందర్భంగా గ్రామంలో కొలువైన అన్ని ఆలయాల్లో కమిటీ ప్రతినిధులు, గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. గ్రామానికి వచ్చిన బంధుమిత్రులతో గ్రామం కళకళలాడింది. రాత్రి పెద్దమ్మ తల్లికి ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మహానంది ఎస్ ఐ రామ్మోహన్ రెడ్డి, బండి ఆత్మకూరు ఎస్సై జగన్మోహన్ లు పోలీసులతో పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

# న్యాయవ్యవస్థ అవినీతి పాఠ్యాంశం తొలగించాం

**పుస్తకాన్ని అందుబాటులో లేకుండా చేశాం**

**సుప్రీం కోర్టుకు ఎన్‌సిఇఆర్‌టి బహిరంగ క్షమాపణలు**

8వ తరగతి సోషల్ పాఠ్యపుస్తకంలో వివాదాస్పద అధ్యాయంపై 'నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ ఎన్‌సిఇఆర్‌టి మంగళవారం సుప్రీంకోర్టుకి బహిరంగ క్షమాపణలు తెలిపింది. న్యాయవ్యవస్థలో 'అవినీతి'గురించి పాఠ్యపుస్తకంలో ప్రస్తావించడంపై సుప్రీంకోర్టు రెండు వారాల క్రితం ఎన్‌సిఇఆర్‌టిని మందలించిన సంగతి తెలిసిందే. ఈ అధ్యాయంపై సుమోటోగా కేసు నమోదు చేసిన సుప్రీంకోర్టు.. పాఠ్యపుస్తకాన్ని ఉపసంహరించుకోవాలని ఆదేశించింది. దీంతో ఎన్‌సిఇఆర్‌టి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఎన్‌సిఇఆర్‌టి డైరెక్టర్ , సభ్యులు పుస్తకంలో ప్రకటించిన అద్యాయానికి బేషరతుగా, తగిన అర్హతతో కూడిన క్షమాపణలు చెబుతున్నాం. మొత్తం పుస్తకం ఉపసంహరించబడింది. అందుబాటులో లేదని పేర్కొంది. ఈ కారణంగా కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నాం. సభ్యుల అవగాహనకు అభినందిస్తున్నాం అని పేర్కొంది. విద్యా సమాచారంలో ఖచ్చితత్వం, సున్నితత్వం మరియు బాధ్యతతో కూడిన అత్యున్నత ప్రమాణాలను నిర్వహించడానికి ఎన్‌సిఇఆర్‌టి కట్టుబడి ఉందని పేర్కొంది. వివరాల్లోకి వెళితే.. జాతీయ విద్యా పరిశోధన శిక్షణ మండలి ఎన్‌సీఈఆర్‌టీ 8వ తరగతి సాంఘిక శాస్త్రం పాఠ్యపుస్తకంలో 'న్యాయవ్యవస్థలో అవినీతి'ని పాఠ్యాంశంగా చేర్చటం దేశ వ్యాప్తంగా తీవ్ర చర్చకు దారి తీసిన సంగతి తెలిసిందే. ఆ పుస్తకంపై దేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు బ్లాంకెట్ బ్యాన్ విధించిన రెండు వారాల తర్వాత ఈ వివాదంపై ఎన్‌సీఈఆర్‌టీ స్పందించింది. సోమవారం బహిరంగ క్షమాపణలు చెప్పింది. పుస్తకం మొత్తాన్ని ఉపసంహరించుకున్నామని వెల్లడించింది. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. ప్రస్తుతం ఆ పుస్తకాన్ని పూర్తిగా ఉపసంహరించుకోవడం జరిగింది. అది ఇప్పుడు అందుబాటులో లేదు' అని స్పష్టం చేసింది. పాఠ్యాంశంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఆ పాఠ్యాంశాన్ని న్యాయ వ్యవస్థపై ప్రణాళికాబద్ధమైన, లోతైన దాడిగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అభివర్ణించారు. న్యాయవ్యవస్థ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు ఈ భూమ్మీద ఎవరినీ అనుమతించ నని తేల్చి చెప్పారు. బుక్‌పై నిషేధం విధించారు. అన్ని కాపీలను సీజ్ చేయాలని అధికారులను ఆదేశించారు. అంతేకాదు.. ఆన్‌లైన్ ద్వారా పుస్తకం మొత్తం లేదా దాని భాగాలను షేర్ చేయటంపై కూడా చీఫ్ జస్టిస్ నిషేధం విధించారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వానికి, ఎన్‌సీఈఆర్‌టీ ఛైర్మన్‌కు నోటీసులు జారీ చేశారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com